www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

సోమవారం 14- 7 - 2025 | సంపుటి : 21 | సంచిక : 299 | పేజీలు : 12 + 8 | వెల : రూ. 7/-

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

ప్రజల గుండెల్లో కోటా

## చిరస్థాయిగా..



2వ పేజిలో..



కోట శ్రీనివాసరావు మృతి పట్ల సీఎం రేవంత్ రెడ్డి సంతాపం..

TV3 CHANNEL

ప్రముఖ సినీ నటుడు కోట శ్రీనివాసరావు మృతి పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం ప్రకటించారు. విలక్షణ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్న కోట శ్రీనివాసరావు మృతి సినీ రంగానికి తీరని లోటని తెలిపారు.

వచ్చే ఐదేళ్లలో

## కోటి ఉద్యోగాలు



### సీఎం నీతీశ్ కుమార్

పట్నా: బిహార్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో మరోసారి అధికారంలోకి వచ్చేందుకు ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ ప్రయత్నాలు మొదలు పెట్టారు. నిరుద్యోగులను ఆకట్టుకునేందుకు ఎక్స్ వేదికగా కీలక ప్రకటన చేశారు. 2025-2030 మధ్య కాలంలో కోటి ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.

2

భారత్‌తో బంధంలో

## ఓ సమస్య..

దలైలామా వారసుడి ఎంపిక: చైనా



న్యూఢిల్లీ, (నినాదం): టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా వారసుడి ఎంపిక విషయం చైనా భారత్ సంబంధాలలో ఓ సమస్యగా మారిందని భారత్‌లోని చైనా రాయబార కార్యాలయం పేర్కొంది. భారత్‌లోని కొందరు వ్యక్తులు దలైలామా వారసత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేశారని చైనా రాయబార కార్యాలయ ప్రతినిధి యు జింగ్ ఆదివారం సోషల్ మీడియా వేదికగా ఆరోపించారు.

నీటి కోసం ఎదురుచూస్తున్న

## వారిపై కాల్పులు..

గాజాలో 19 మంది మృతి



2

డెయిర్ అల్ బలా: గాజాలోని సామాన్య పౌరులపై ఇజ్రాయెల్ దాడులు పాశవికంగా కొనసాగుతున్నాయి. తాగునీటి కోసం ఓ ప్రాంతంలో గుమిగూడిన జనంపై ఆదివారం జరిపిన దాడిలో 19 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఆరుగురు చిన్నారులు కూడా ఉన్నారు. ఈ మేరకు అక్కడి ఆరోగ్యశాఖ వర్గాలు వెల్లడించాయి. తాజా మరణాలతో ఇప్పటి వరకు మృతి చెందిన వారి సంఖ్య 58 వేలు దాటిందని తెలిపాయి.

కోట శ్రీనివాసరావుకు


## కన్నీటి వీడ్కోలు

మహాప్రస్థానంలో కోటా అంత్యక్రియలు

హైదరాబాద్, (నినాదం): నటుడు కోట శ్రీనివాసరావుకు జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో అంత్యక్రియలు జరిగాయి. తన నివాసంలో శనివారం రాత్రి ఆయన మృతి చెందారు. దీంతో ఆయనకు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు నివాళులర్పించారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మెగాస్టార్ చిరంజీవితో పాటు పలువురు నటుడు కోట శ్రీనివాసరావు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.



2



02


## డీజిల్ లోడ్‌తో వెళ్తున్న గూడ్స్ రైలులో మంటలు..

తమిళనాడులోని తిరువళ్లూరు సమీపంలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. డీజిల్ లోడ్‌తో వెళ్తున్న గూడ్స్ రైలుకి మంటలు అంటుకున్నాయి. దీంతో భారీగా మంటలు ఎగసిపడుతున్నాయి.

ఐదేళ్లలో రూ. లక్ష కోట్ల

# వడ్డీ లేని రుణాలు

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



### వడ్డీ లేని రుణాలను గాలికి వదిలేసిన బీఆర్ఎస్

మహిళా సాధికారతలో తెలంగాణ నెంబర్ 1

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ప్రారంభించిన మంత్రులు

రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రి

సమూల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: మంత్రి జూపల్లి

రెబ్బనపల్లిలో ఇందిర మహిళా శక్తి సోలార్ ప్రాజెక్ట్ (పైలెట్ ప్రాజెక్ట్)కు శంకుస్థాపన

మంచిర్యాల ప్రతినిధి, (నినాదం): మహిళ సాధికారతలో తెలంగాణ అగ్రగామిగా ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఆదివారం జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రులు దామోదర రాజనరసింహ, శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, కలెక్టర్ కుమార్ దీపక్ లతో కలిసి జిల్లాలో పర్యటించారు. లక్షెట్టిపేట మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారితో కలిసి భోజనం చేశారు. దండేపల్లి మండలం రెబ్బెనపల్లి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి సోలార్ ప్రాజెక్టును శంఖుస్థాపన చేశారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కులు అందజేశారు. సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా శక్తి పథకం కింద మహిళా స్వయం సహాయక సంఘాలకు సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. సోలార్ ప్లాంట్ మహిళలకు ఇవ్వడం విప్లవత్మక నిర్ణయమని పేర్కొన్నారు. దీని ద్వారా గ్రామీణ మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత పదేళ్ల పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను గాలికి వదిలేసిందని పేర్కొన్నారు. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ

> కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంతో ప్రభుత్వం కార్యచరణ అమలు చేస్తుందన్నారు. అందులో భాగంగానే మొదటి సంవత్సరం రూ. 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలను అందించామని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు.



వడ్డీ లేని రుణాలను అందిస్తూ మహిళా సంఘాలను ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంతో ప్రభుత్వం కార్యచరణ అమలు చేస్తుందన్నారు. అందులో

02

చాలా దారుణమైన వ్యాఖ్యలు..

## తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేయాలి: కవిత

ఆడబిడ్డలు రాజకీ యాల్లోకి రావద్దా?



హైదరాబాద్, (నినాదం): తనపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చాలా దారుణమైన వ్యాఖ్యలు చేశారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. మల్లన్నపై శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి ఆమె ఫిర్యాదు చేశారు. విచక్షణాధికా రాలు ఉపయోగించి ఆయన్ను ఎమ్మెల్సీ పదవి నుంచి సస్పెండ్ చేయాలని కోరారు. అనంతరం కవిత మీడియాతో మాట్లాడారు. "తెలంగాణలో మహిళలకు ప్రత్యేకమైన గౌరవం ఉంటుంది. బోనం ఎత్తుకున్న ఆడబిడ్డను అమ్మవారిలా చూసే సంస్కృతి మనది. ఇప్పుడిప్పుడే రాష్ట్రంలో మహిళలు రాజకియాల్లోకి వస్తూ ప్రజా సమస్యలపై మాట్లాడుతున్నారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తులు పరుషపదజాలంతో విమర్శలు చేస్తే వచ్చేవాళ్లు కూడా వెనక్కి తగ్గే పరిస్థితి ఉంటుంది. ఉచ్చరించలేని దారుణమైన వ్యాఖ్యలను మల్లన్న చేశారు. ఆడబిడ్డలు రాజకీ యాల్లోకి రావద్దా? ఏదైనా ఉంటే అంశం ప్రాతిపదికన మాట్లా_డాలి

02

అయ్య,అన్నపై ఫ్రస్ట్రేషన్

## మాపై చూపిస్తామంటే కుదరదు: తీన్మార్ మల్లన్న

తనపై హత్యాయత్నానికి తెగబడిందని ఆరోపణ



హైదరాబాద్, (నినాదం): తన కార్యాలయంపై జాగృతి కార్యకర్తల దాడిపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ కవిత, ఆమె కుటుంబం తనపై హత్యాయత్నానికి తెగబడిందని ఆరోపించారు. ఇలాంటి చర్యలతో బీసీ ఉద్యమం ఆగిపోతుందనుకుంటే అది భ్రమేనని మల్లన్న చెప్పారు. హైదరాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. "ఉదయం 11.30 గంటల ప్రాంతంలో 30 మంది దాడికి పాల్పడ్డారు. మా గన్‌మెన్లు ఎంత నిలవరించినా వినకుండా లోపలికి వచ్చారు. కవిత అనుచరుల దాడిలో నా చేతికి గాయమైంది. నా గన్‌మెన్ నుంచి తుపాకీ లాక్కుని కాల్పులు జరిపేందుకు యత్నించారు. ఈ తరహా దాడులు చేసినంత మాత్రాన బీసీలు, అణగారిన వర్గాలను అధికారంలోకి తీసుకొచ్చేందుకు మేం చేసే ప్రయత్నం ఇసుమంత కూడా తగ్గదు. మరింత రెట్టించిన

02

అమ్మవారికి సీఎం

# పట్టు వస్త్రాలు

### బోనాల్లో ఉత్సవాల్లో సీఎం రేవంత్

మంత్రి సురేఖతో కలిసి అమ్మవారికి బోనం

భక్తుల కోసం 6 క్యూలైన్లు

ప్రభుత్వం తరపున మంత్రి పొన్నం అమ్మవారికి తొలిపూజ



02

హైదరాబాద్, (నినాదం): హైదరాబాద్ బోనాల ఉత్సవాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఆదివారం సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం మంత్రి కొండా సురేఖతో కలిసి అమ్మవారికి బోనం సమర్పించారు. కాగా, ఆదివారం ఉదయం 4 గంటల నుంచే ఆలయంలో పూజలు ప్రారంభమయ్యాయి.

అమెరికా నుంచి

## 'గోల్డెన్ చాసిస్'..

విమాన ప్రమాద దర్యాప్తులో కీలకపాత్ర..!




అహ్మదాబాద్: అహ్మదాబాద్‌లో జూన్ 12న జరిగిన ఎయిర్ ఇండియా ఏఐ 171 విమాన ప్రమాద దర్యాప్తులో ఓ పరికరం కీలక పాత్ర పోషించింది. దీనిని అమెరికా నుంచి ప్రత్యేకంగా తీసుకొచ్చారు. దాని పేరు గోల్డెన్ చాసిస్..! డేటా సేకరణలో ఇది అత్యంత కీలక పాత్ర పోషిస్తోంది.

02

సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్

## కేసీఆర్ విజన్‌కు సాక్ష్యం

మాజీ మంత్రి తారక రామారావు ఎక్స్ వేదికగా ట్వీట్



హైదరాబాద్, (నినాదం): పరిపాలన అంటే కేవలం శంకుస్థాపనలు చేయడం మాత్రమే కాదని.. అభివృద్ధి, ప్రగతి అంటే రాజకీయ హంగులు ఆర్భాటాలు ఏమాత్రం కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వ్యాఖ్యానించారు. నిజమైన నాయకుడు ఒక తరం లేదా ఒక ఎన్నిక గురించి మాత్రమే ఆలోచించరని చెప్పుకొచ్చారు.

02

దేశానికి గాంధీ సిద్ధాంతమే

## శ్రీరామరక్ష..

### మంత్రి సీతక్క



హైదరాబాద్, (నినాదం): ఎప్పటికైనా భారతదేశానికి గాంధీ సిద్ధాంతమే శ్రీరామరక్ష అని మంత్రి సీతక్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆదివారం గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ స్వర్ణోత్సవాల సందర్భంగా గాంధీ భవన్‌లో మహాత్మా గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు - స్వదేశీ మేళలో భాగంగా ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాలకు మంత్రి సీతక్క పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

02

## ఏపీలో స్పేస్ పాలసీ ప్రకటన..

అమల్లో ఐదేళ్లు ఉండేలా మార్గదర్శకాలు

అమరావతి, (నినాదం): ఏపీ ప్రభుత్వం మరో పాలసీని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఐదేళ్ల పాటు అమల్లో ఉండేలా మార్గదర్శకాలు రూపొందించింది. ఇప్పటికే ఎన్నో పాలసీని తీసుకొచ్చిన ప్రభుత్వం స్పేస్ పాలసీని తాజాగా ప్రకటించింది. ఈ పాలసీ అమలు కోసం రాష్ట్ర స్పేస్ సిటీ కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది.

05

జగన్ అన్ని వ్యవస్థలను

## నాశనం చేశారు

హోంమంత్రి అనిత ఫైర్

అనకాపల్లి జిల్లా, (నినాదం): వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదు సంవత్సరాలు వైసీపీ హయాంలో అన్ని వ్యవస్థలను నాశనం చేశారని మండిపడ్డారు. జగన్ హయాంలో ఏపీ ఎంతో నష్టపోయిందని విమర్శించారు.



05

ఇవాళ(ఆదివారం) యస్ రాయవరం మండలం రామయ్యపట్నం గ్రామంలో హోం మంత్రి అనిత పర్యటించారు.

కోటకు సీఎం చంద్రబాబు

## నివాళులు

మంచి నటుడిని కోల్పోవడం బాధాకరం" -సీఎం చంద్రబాబు



ప్రముఖ నటుడు కోట శ్రీనివాసరావు మరణ వార్త తెలియగానే ఏపీ సీఎం చంద్రబాబు ట్విట్టర్ వేదికగా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ తరుణంలో తాజాగా సీఎం చంద్రబాబు ఆదివారం కోటా శ్రీనివాసరావు నివాసానికి చేరుకుని కోటా పార్థివదేహానికి సీఎం చంద్రబాబు నివాళులు అర్పించారు . ఆయన లాంటి మంచి నటుడిని కోల్పోవడం బాధాకరం" అని విచారం వ్యక్తం చేశారు.

05

హైదరాబాద్, (నినాదం):

## ఇది పోలీసు రాజ్యం..

వందల్లో కేసులు నమోదు చేస్తున్నారు: సజ్జల

అమరావతి, (నినాదం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం పోలీస్ రాజ్యం నడుస్తుందని వైసీపీ నేత సజ్జల రామకృష్ణా రెడ్డి ఆరోపించారు. ఈ రోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పోలీసులు.. అంబటి మురళీ పై కేసు ఎందుకు పెట్టారని ప్రశ్నించారు. వైసీపీ నేతలను రెచ్చగొట్టిన ధూళిపాళ్లపై ఎటువంటి కేసు పెట్టలేదని సజ్జల మండిపడ్డారు. అలాగే నల్లపురెడ్డి ఇంటిపై దాడి జరుగుతున్నప్పటికీ పోలీసులు చూసి కూడా.. వారిని పట్టించుకోలేదని సజ్జల పోలీస్ వ్యవస్థపై తీవ్ర విమర్శలు చేశారు. మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ ప్రజల్లోకి వచ్చినప్పుడల్లా.. వందల్లో కేసులు నమోదు చేస్తున్నారని ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణా రెడ్డి ఫైర్ అయ్యారు.



## ఎవరితో పెట్టుకున్నా టీచర్లతో పెట్టుకోవద్దు.. ఎంపీ ఈటల

గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పిల్లలు సరిగ్గా చదువుకోకపోతే సమసమాజం సాధ్యం కాదని, పేదరికం పోదని, నిజమైన విద్య కావాల్సింది వీళ్ళకే అని ఎంపీ ఈటల తెలిపారు.



02

## చాలా దారుణమైన వ్యాఖ్యలు..

తప్పు ఏం మాటలివి? దాదాపు ఏడాదిన్నరగా బీసీ సమస్యలపై తెలంగాణ జాగృతి తరఫున పోరాటం చేస్తున్నాం. ఏ రోజూ తీన్మార్ మల్లన్నను ఒక్క మాట కూడా అనలేదు. నన్ను ఆయన ఎందుకు అలా అన్నారో తెలియదు.
వాళ్లిద్దరిపై ఫ్రస్టేషన్ మాపై చూపిస్తామంటే కుదరదు..తీన్మార్ మల్లన్న ఆగ్రహం తెలంగాణ ప్రజలు పరుష పదజాలాన్ని సహించరు. మల్లన్న చేసిన వ్యాఖ్యలకు ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపేందుకు జాగృతి కార్యకర్తలు వెళ్లారు. సామాన్యులపై కాల్పులు జరిపేంత క్రూరత్వం ఎందుకు?ఇది ప్రజాస్వామ్యం. దీనిలో అనేకమంది ప్రజల జీవితాలు ముడిపడి ఉన్నాయి. జాగృతి ఎన్నో కార్యక్రమాలు చేసింది.. అందులో బీసీ ఉద్యమం ఒకటి. ఇంకా చాలా కార్యక్రమాలు చేస్తాం. నాలాంటి వాళ్లను కోట్లాది మందిని తయారు చేస్తా. తక్షణమే తీన్మార్ మల్లన్నను సీఎం రేవంత్ అరెస్ట్ చేయించాలి. మల్లన్న చేసిన వ్యాఖ్యలపై జాతీయ మహిళా కమిషన్‌ను కలుస్తాం" అని కవిత అన్నారు.

**డీజీపీకి కవిత ఫిర్యాదు**

తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలపై డీజీపీకి కవిత ఫిర్యాదు చేశారు. పెద్ద ఎత్తున జాగృతి కార్యకర్తలతో ఆమె డీజీపీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో అక్కడ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## వాళ్లిద్దరిపై ఫ్రస్టేషన్

ఉత్సాహంతో ముందుకెళ్తాం. ఇలాంటి వాటికి నేను భయ పడను. రాసి పెట్టుకోండి.. రానున్న మూడేళ్లలో మిమ్మల్ని రాజకీయంగా పాతాళానికి తొక్కే బాధ్యత మాది.తీన్మార్ మల్లన్న కార్యాలయంపై దాడి.. గాల్లోకి కాల్పులు జరిపిన గన్‌మెన్ బీసీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో మేం పోరాడుతున్నాం. ప్రభుత్వం మా సలహాలను స్వీకరిస్తోంది.. పొరపాట్లు జరిగితే సరిచేసుకుంటోంది. ఈ విషయంలో కవితకు ఎందుకు బాధ?ఉనికి కోసం అయితే కేసీఆర్‌ను అడగాలి. కేసీఆర్, కేటీఆర్‌పై ఉన్న ఫ్రస్టేషన్ మాపై చూపిస్తామంటే కుదరదు. 10 ఏళ్లు ఈ రాష్ట్రాన్ని మీ కుటుంబం దోచుకుతిన్నది. ఇలాంటి దాడులతో మరింత దిగజారి ప్రజల్లో చులకన కావడం తప్ప ఇంకేమీ ఉండదు. సహచర ఎమ్మెల్సీపై దాడులకు ప్రేరేపించిన కవిత ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని రద్దు చేయాలి. మా కార్యాలయంలో పడిన రక్తపు మరకల సాక్షిగా ప్రజాక్షేత్రంలోకి వెళ్తాం" అని తీన్మార్ మల్లన్న డిమాండ్ చేశారు.

## బోనాల్లో ఉత్సవాల్లో సీఎం రేవంత్

ముందుగా ప్రభుత్వం తరఫున మంత్రి పొన్నం ప్రభాకర్ అమ్మవారికి తొలిపూజ చేసి బోనం సమర్పించారు. ఆ తర్వాత సాధారణ భక్తులకు అమ్మవారిని దర్శించుకునే ఇచ్చారు. ఉదయం 11.00 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ నుంచే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు పాల్గొనే బోనాల ఉత్సవాల కోసం ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా భక్తులు అమ్మవారిని దర్శించుకునేలా వివిధ శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల కోసం 6 క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఇందులో రెండు క్యూలైన్లు బోనాలతో వచ్చే మహిళల కోసం, ఒకటి వీఐపీ పాస్‌లతో వచ్చే వారికి, మిగతావి సాధారణ భక్తులకు కేటాయించారు.

### దేశానికి గాంధీ సిద్ధాంతమే

## శ్రీరామరక్ష.. మంత్రి సీతక్క

**హైదరాబాద్, (నినాదం):**ఎప్పటికైనా భారతదేశానికి గాంధీ సిద్ధాంతమే శ్రీరామరక్ష అని మంత్రి సీతక్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆదివారం గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ స్వర్ణోత్సవాల సందర్భంగా గాంధీ భవన్‌లో మహాత్మా గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు – స్వదేశీ మేళలో భాగంగా ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాలకు మంత్రి సీతక్క పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ ఏర్పాటు చేసి 50 ఏళ్లు పూర్తయిందన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లేందుకు ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అని కొనియాడారు. 1500 గాంధీ విగ్రహాలను ఏర్పాటు చేసి వారి త్యాగాన్ని, ఆలోచన విధానాన్ని దేశానికి సమాజానికి గుర్తు చేస్తున్నారని అన్నారు. ఎప్పటికైనా భారతదేశానికి గాంధీ సిద్ధాంతమే శ్రీరామరక్ష అని, శాంతియుత మార్గంలోనే మనకు విజయం వరిస్తోందన్నారు. గాంధీ బాటలోనే మనమంతా నడిచి నియంతలను దుర్మార్గులను తరిమి కొట్టామని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో గాంధీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని తెలిపారు. మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచన విధానాన్ని గ్రామ గ్రామానికి తీసుకెళ్తున్నామని చెప్పారు. అందులో భాగంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టామని వెల్లడించారు. మహనీయుల దారిలోనే నడిచి ప్రజలకు మేలు చేస్తామని, ఎప్పటికైనా శాంతి సామరస్యతే గెలుస్తాయన్నారు. కాగా, ఈ సదస్సులో చౌటుప్పల్ ట్రినిటీ విద్యాసంస్థల విద్యార్థులు మహాత్మా గాంధీ వేషధారణలో వచ్చి అందరినీ ఆకట్టుకున్నారు. గాంధీ బోధించిన స్వదేశీ భావనలు, సుస్థిర జీవన ప్రాముఖ్యతను ఈ సదస్సు చాటిచెప్పింది.

## కవితపై మల్లన్న వ్యాఖ్యలు ఖండిస్తున్నాం : మహేష్ కుమార్ గౌడ్



**హైదరాబాద్, (నినాదం):**ఎమ్మెల్సీ కవిత పై తీన్మార్ మల్లన్ వ్యాఖ్యలు గర్హనీయం అన్నారు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ . మహిళలను గౌరవించుకోవడం మన సంప్రదాయమని, కవితపై మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యలు ఖండించాల్సిందేనని స్పష్టం చేశారు. అయితే ఆయన కార్యాలయంపై జాగృతి కార్యకర్తల దాడి చట్ట వ్యతిరేకమని మండిపడ్డారు. చట్ట పరిధిలో అందరూ పని చేసుకోవాలని సూచించారు. క్యూ న్యూస్ ఆఫీసుపై దాడి, గన్ మెన్ కాల్పులు జరిపిన అంశాలపై వచ్చిన ఫిర్యాదులపై చట్ట పరిధిలో విచారణ జరుగుతుందని స్పష్టం చేసారు. బిసి బిల్లు, రిజర్వేషన్లు అన్ని కాంగ్రెస్ కృషి ఫలితమేనని మహేష్ కుమార్ గౌడ్ మరోసారి పునరుద్ఘాటించారు. బిసి రిజర్వేషన్ల అంశంలో ఇతరులు లబ్ది పొందాలని చూడడం సమంజసం కాదని హితవు పలికారు.

## వచ్చే ఐదేళ్లలో కోటి ఉద్యోగాలు

### సీఎం నీతీశ్ కుమార్

**పట్నా:** బిహార్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో మరోసారి అధికారంలోకి వచ్చేందుకు ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ ప్రయత్నాలు మొదలు పెట్టారు. నిరుద్యోగులను ఆకట్టుకునేందుకు ఎక్స్ వేదికగా కీలక ప్రకటన చేశారు. 2025–2030 మధ్య కాలంలో కోటి ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. గతంలో ఇచ్చిన 50 లక్షల ఉద్యోగాల కల్పన హామీ దాదాపు పూర్తయిందన్నారు. గడిచిన ఐదేళ్లలో 10 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయగా.. దాదాపు 39 లక్షల మందికి ఉపాధి కల్పించినట్లు నీతీశ్ చెప్పారు. గతంతో పోల్చుకుంటే ఈసారి రెట్టింపు ఉద్యోగాలు కల్పించబోతున్నామన్నారు. కేవలం ప్రభుత్వ సెక్టార్‌లోనే కాకుండా ప్రైవేటు, ఇతర పారిశ్రామిక రంగాల్లో ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. దీనికోసం ఉన్నత స్థాయి కమిటీని కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు నీతీశ్ పేర్కొన్నారు. " ప్రస్తుత ప్రభుత్వ హయాంలో 10 లక్షల మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలిచ్చాం. ప్రైవేటు రంగంలో మరో 39 లక్షల మందికి ఉపాధి కల్పించాం. గతంలో ఇచ్చిన 50 లక్షల ఉద్యోగాల హామీ దాదాపు నెరవేరినట్లే. ఇప్పుడు లక్ష్యాన్ని రెట్టింపు చేస్తున్నాం. వచ్చే ఐదేళ్లలో కోటి ఉద్యోగాలిస్తాం. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో కొత్త ఉద్యోగాలను సృష్టిస్తాం. ప్రధానంగా పారిశ్రామిక రంగాల్లో యువతకు ఉపాధి చూపిస్తాం" అని నీతీశ్ కుమార్ పేర్కొన్నారు. బిహార్‌లో ఈ ఏడాది అక్టోబర్, నవంబర్ నెలల్లో ఎన్నికలు జరిగే అవకాశముంది.

### ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల

# వడ్డీ లేని రుణాలు



భాగంగానే మొదటి సంవత్సరం రూ. 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలను అందించామని పేర్కొన్నారు. ఈనెల 12 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గాల్లో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కులు అందజేస్తారని పేర్కొన్నారు. ఐదేళ్లలో వారికి రూ. లక్ష కోట్లు రుణాలు ఇవ్వాలనే లక్ష్యమని పేర్కొన్నారు. కార్పొరేట్ దీటుగా విద్యా, వైద్యం అందిస్తు న్నామని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం ప్రణాళిక బద్ధంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. లక్షెట్టి పేట మండల కేంద్రంలో సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. దీంతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన విద్య జరుగుతుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని పేర్కొన్నారు




**జిల్లా పర్యటనకు మంత్రి దూరం..**

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఆదివారం జిల్లాలోని పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్నారు ఇటీవల మంత్రి పదవి దక్కిన చేన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి సొంత పార్టీ మంచిర్యాల నియోజకవర్గంలోని పర్యటనకు దూరంగా ఉండటం చర్చనీయాంశంగా మారింది. మంత్రి అంటే రాష్ట్రంలో ఎక్కడికైన వెళ్లడం జరుగుతంది. దానికి అనుగుణంగా మంత్రి రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. కాని పక్క నియోజక వర్గంలో జరిగిన ఉప ముఖ్యమంత్రి పర్యటనకు ఆయన కుమారుడు ఎంపీ వంశీకృష్ణ హాజరు కాకపోవడం ప్రేమ్ సాగర్ రావు వారి మధ్య విభేదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

### కోట శ్రీనివాసరావుకు

# కన్నీటి వీడ్కోలు

**హైదరాబాద్, (నినాదం):** సినీ నటుడు కోట శ్రీనివాసరావుకు జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో అంత్యక్రియలు జరిగాయి. తన నివాసంలో శనివారం రాత్రి ఆయన మృతి చెందారు. దీంతో ఆయనకు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు నివాళులర్పించారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మెగాస్టార్ చిరంజీవితో పాటు పలువురు నటుడు కోట శ్రీనివాసరావు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. మరికొందరు ట్విట్టర్ వేదిక ఆయన నటనను గుర్తు తెచ్చుకుని నివాళు లర్పించారు. అయితే కోట శ్రీనివాసరావు నటనలో నవరసాలు పండించారు. విలక్షణ పాత్రల్లో నటించి ప్రేక్షకుల మన్ననలను పొందారు. ఆ నాటి నాయకుల నుంచి నేటి హీరోల సినిమాల్లోనూ ఆయన నటించారు. ఆయన నటనకు పద్మశ్రీ అవార్డు కూడా వచ్చింది. అయితే ఆయన మొత్తం జీవితంలో రెండు విషయాలు తలుచుకుని కోట శ్రీనివాసరావు చాలా సందర్భాల్లో బాధపడ్డారు. మీడియా ముఖంగా కూడా పలుమార్లు కంటతడి పెట్టుకున్నారు. సినిమాల్లో నటించే సమయంలో పిల్లలతో ఎక్కువ సేవ గడపలేకపోయాయని, ఇంటి వద్ద ఉండేందుకు సమయం సరిపోయేది కాదని, దాని వల్ల అసలు ఏం జరుగుతుందో తెలిసేకాదని కోట శ్రీనివాసరావు పలుసార్లు చెప్పుకొచ్చారు. పిల్లలు చిన్నగా ఉన్నప్పుడు వాళ్ళ ఆలానా పాలనా చూడలేకపోయానని చెప్పుకుని ఆవేదన చెందేవారు. తెల్లవారు జామునే షూటింగ్ వెళ్తే మళ్లీ తిరిగి వచ్చే సరికి అర్ధరాత్రి అయ్యేదని, పుట్టిన రోజులు,పెళ్లి రోజులు కూడా తనకు



పట్టేవి కాదని గుర్తు చేసుకునే బాధపడేవారు.

**ఆ రెండింటినీ తలుచుకుని ఎన్నోసార్లు ఏడ్చిన కోట శ్రీనివాసరావు**

కోట జీవితంలో రెండు అతి పెద్ద దెబ్బ ఆయన కుమారుడి మరణం. రోడ్డు ప్రమాదంలో తన కుమారుడు మృతి చెందారు. అయితే ఆ ఘటన ఆయనకు ఎంతో బాధను మిగిల్చింది. కొడుకు మరణం కోటను ఎంతో కుంగదీసింది. చాలా సార్లు తలుచుకుని ఎన్నో వేదికల్లో కంటతడి కూడా పెట్టుకున్నారు. పితృశోకం భరించవచ్చు కాని, పుత్ర శోకం భరించలేమని బోరున విలపించేవారు. అయినా సరే తన కుటుంబం కోసం కోట శ్రీనివాసరావు నటిస్తూ వచ్చారు. చివరిగా పవన్ కల్యాణ్ నటించిన 'హరిహర వీరమల్లు' సినిమాలో నటించారు. ఈ రెండు బాధలతోనే ఆయన చివరాంకం ముగిసింది.

## లష్కర్ బోనాల జాతర వైభవంగా ప్రారంభం

### తొలి పూజలు నిర్వహించిన మంత్రి పొన్నం

**బేగంపేట,(నినాదం):** శ్రీ ఉజ్జయిని మహాకాళి అమ్మవారికి అంకితంగా నిర్వహించే లష్కర్ బోనాల జాతర ఈ ఉదయం వేడుకల మధ్య ప్రారంభమైంది. ఉదయం 4 గంటలకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తన సతీమణితో కలిసి అమ్మవారికి తొలి బోనం సమర్పిస్తూ పూజలు నిర్వహించారు. అందరూ తలచుకునే పవిత్ర ఘట్టానికి హాజరై భక్తిశ్రద్ధలతో మొదటి బోనాన్ని సమర్పించారు.

బోనం సమర్పించేందుకు దూరదూరాల నుంచి భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ప్రముఖ రాజకీయ నేతలు కూడా అమ్మవారిని దర్శించుకున్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దంపతులు, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పిఎల్ శ్రీనివాస్, సనత్‌నగర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి కోట నీలిమ



అమ్మవారి దర్శనానికి వచ్చారు.

ఇప్పటికే దేవదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్య, కమిషనర్ ఐ. వెంకటరావు, నార్త్ జోన్ డీసీపీ రష్మిక పెర్మల్ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. భక్తుల రద్దీని పరిగణలోకి తీసుకొని భద్రతా ఏర్పాట్లకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు.

## సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కేసీఆర్ విజన్‌కు సాక్ష్యం

**హైదరాబాద్, (నినాదం):** పరిపాలన అంటే కేవలం శంకుస్థాపనలు చేయడం మాత్రమే కాదని.. అభివృద్ధి, ప్రగతి అంటే రాజకీయ హంగులు ఆర్భాటాలు ఏమాత్రం కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వ్యాఖ్యానించారు. నిజమైన నాయకుడు ఒక తరం లేదా ఒక ఎన్నిక గురించి మాత్రమే ఆలోచించరని చెప్పుకొచ్చారు. తరతరాలపాటు తెలంగాణ రాష్ట్రానికి ప్రయోజనాలు కలిగించే ప్రణాళికలే నిజమైన నాయకుడి పనితనమని తెలిపారు కేటీఆర్. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా కేటీఆర్ ట్వీట్ చేశారు. అలాంటి నాయకుడు కేసీఆర్ దూరదృష్టి ఫలితంగా రెండు అద్భుత ఫలితాలను తెలంగాణ ఈరోజు సాధించిందని ఉద్ఘాటించారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కేసీఆర్ విజన్‌కు మరో జీవన సాక్ష్యమని నొక్కిచెప్పారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మోటార్లు ఆన్ చేయడంతో.. ఖమ్మం జిల్లాలోని ప్రతి ఎకరానికి, వ్యవసాయ భూమికి సాగునీరు అందుతోందని వెల్లడించారు. కేసీఆర్ హయాంలోని మరో అద్భుతం యాదాద్రి థర్మల్ ప్లాంట్. దామరచర్ల అల్ట్రా మెగా థర్మల్ పవర్ ప్లాంట్‌లోని యూనిట్ వన్‌లో 72 గంటల కోడ్ (COD)ని విజయవంతంగా పూర్తి చేసిందని చెప్పుకొచ్చారు. తమ నాయకుడు కేసీఆర్ పాలన, విజన్ మా అందరికీ గర్వకారణమని కేటీఆర్ పేర్కొన్నారు.

### నీటి కోసం ఎదురుచూస్తున్న

# వారిపై కాల్పులు..

## గాజాలో 19 మంది మృతి

గాజాలోని సామన్య పౌరులపై ఇజ్రాయెల్ దాడులు పాశవికంగా కొనసాగుతున్నాయి. తాగునీటి కోసం ఓ ప్రాంతంలో గుమిగూడిన జనంపై ఆదివారం జరిపిన దాడిలో 19 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఆరుగురు చిన్నారులు కూడా ఉన్నారు. ఈ మేరకు అక్కడి ఆరోగ్యశాఖ వర్గాలు వెల్లడించాయి. తాజా మరణాలతో ఇప్పటి వరకు మృతి చెందిన వారి సంఖ్య 58 వేలు దాటిందని తెలిపాయి. ఇజ్రాయెల్ కాల్పుల విరమణ చేపట్టాలని ప్రతిగా తమ వద్ద బందీలుగా ఉన్న ఆ దేశ పౌరుల్ని విడుదల చేయాలన్న నిబంధనతో ఇరు వర్గాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది. అయితే, ఆ దిశగా పరోగతి సాధించేందుకు మాత్రం వారు ముందుకు రావడం లేదు.

గత వారం ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు అమెరికా పర్యటనకు వెళ్లారు. అక్కడ ట్రంప్ యంత్రాంగంతో చర్చలు జరిపారు. ఈ నేపథ్యంలో కొత్త వివాదం తెరమీదకి వచ్చింది. గాజా స్ట్రిప్ నుంచి తమ బలగాలను వెనక్కి తీసుకునేందుకు ఇజ్రాయెల్ నిరాకరించింది. దక్షిణ గాజాలో తమ సైన్యాన్ని కొనసాగించాలని భావిస్తోంది. దీనిపై హమాస్ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. తాత్కాలిక కాల్పుల విరమణ ముగిసిన తర్వాత ఇజ్రాయెల్ మళ్లీ యుద్ధాన్ని కొనసాగించాలని చూస్తోందని, అందుకే బలగాల ఉపసంహరణకు అంగీకరించడం లేదని



వాదిస్తోంది.

మరోవైపు హమాస్ పూర్తిగా లొంగిపోయినప్పుడే యుద్ధానికి ముగింపు పలుకుతామని ఇజ్రాయెల్ తెగేసి చెబుతోంది. కానీ, హమాస్ అందుకు నిరాకరిస్తోంది. తమ వద్ద బందీలుగా ఉన్న 50 మందిలో సగం మంది మాత్రమే బతికి ఉన్నారని చెబుతోంది. ప్రతిగా ఇజ్రాయెల్ యుద్ధాన్ని విరమించుకోవాలని, ఇక్కడి నుంచి తమ బలగాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తోంది.

## ఎవరితో పెట్టుకున్నా టీచర్లతో పెట్టుకోవద్దు.. ఎంపీ ఈటల

**హైదరాబాద్, (నినాదం):** ఎవరితో పెట్టుకున్నా టీచర్లతో పెట్టుకోవద్దని ఎంపీ ఈటల రాజేందర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాం. ఆదివారం హుజూరాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండల కేంద్రంలో టీచర్ అచ్చే మురళి పదవీ విరమణ కార్యక్రమంలో ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొని మాట్లాడారు. టీచర్లు, ప్రభుత్వ పాఠశాలల గురించి ఈ మధ్య ఎక్కువ చర్చ జరుగుతోందన్నారు. ప్రవేట్‌కి పంపించిన తల్లిదండ్రులు అప్పులపాలై మళ్లీ ప్రభుత్వ పాఠశాలల వైపే చూస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న వారు క్వాలిఫైడ్ టీచర్లు, కమిట్మెంట్‌తో పనిచేస్తున్నారని, స్కూల్స్‌లో పిల్లల సంఖ్య పెంచడానికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లల్లో ఉండే సామాజిక స్పృహ, మానవ సంబంధాలు, ఏదన్నా చేయాలనే తపన కాన్వెంట్ స్కూల్స్‌లో చదివే పిల్లలకు ఎక్కువ ఉండదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు గొప్పవారు అయితే టీచర్లను జీవితకాలం గుర్తు పెట్టుకుంటారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పిల్లలు సరిగ్గా చదువుకోక పోతే సమసమాజం సాధ్యం కాదని, పేదరికం పోదని, నిజమైన విద్య కావాల్సింది వీళ్ళకే అని తెలిపారు. అన్ని గవర్నమెంట్ స్కూల్స్‌ను సెమీ రెసిడెన్షియల్ స్కూల్స్‌గా అప్ గ్రేడ్ చేయాలని కోరారు. ఇతర దేశాల్లో విద్య ఉచితంగా అందిస్తున్నారని, కానీ మన దగ్గర ఇవ్వలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల వైపు తల్లిదండ్రులు చూస్తున్నారు. మీరు అందుకు అనుగుణంగా పని చేయాలని కోరారు. ఎవరితో పెట్టుకున్నా టీచర్లతో పెట్టుకోవద్దు అని చెప్తూ ఉంటాను.. ప్రజల ఆలోచనలపై ముద్ర వేయగల శక్తి ఉన్నవారు టీచర్లు.. అని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడానికి నా వంతు కృషి చేస్తాను.. అని ఈటల రాజేందర్ భరోసా ఇచ్చారు.

## భారత్‌తో బంధంలో ఓ సమస్య..

### దలైలామా వారసుడి ఎంపిక: చైనా

**న్యూఢిల్లీ, (నినాదం):** టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా వారసుడి ఎంపిక విషయం చైనా భారత్ సంబంధాలలో ఓ సమస్యగా మారిందని భారత్‌లోని చైనా రాయబార కార్యాలయం పేర్కొంది. భారత్‌లోని కొందరు వ్యక్తులు దలైలామా వారసత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేశారని చైనా రాయబార కార్యాలయ ప్రతినిధి యు జింగ్ ఆదివారం సోషల్ మీడియా వేదికగా ఆరోపించారు. భారత విదేశాంగ నిపుణులు టిబెట్‌కు సంబంధించిన సమస్యల సున్నితత్వాన్ని పూర్తిగా తెలుసుకోవాలని సూచించారు. దలైలామా పునర్జన్మ, వారసత్వం పూర్తిగా చైనా అంతర్గత వ్యవహారమని..ఇందులో భారత్ కల్పించుకోవడం వల్ల సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు.

2020లో గల్వాన్ ఘటనతో ఇరు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు తలెత్తిన తర్వాత భారత విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ చైనాలో తొలిసారి పర్యటించనున్నట్లు ఇటీవల ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. చైనా విదేశాంగశాఖ మంత్రి వాంగ్ యితో జైశంకర్ బీజింగ్‌లో ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశముందని తెలిపాయి. ఈ నేపథ్యంలో చైనా రాయబార కార్యాలయం నుంచి ఈ వ్యాఖ్యలు వెలువడడం గమనార్హం.

దాదాపు ఆరు దశాబ్దాలుగా టిబెట్ నియంత్రణపై చైనాతో టిబెట్ బౌద్ధగురువు దలైలామాకు వివాదం ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన ఇటీవల మాట్లాడుతూ..చైనా బయటే తన వారసుడు జన్మిస్తాడని పేర్కొన్నారు.అది భారత్‌లో కూడా కావచ్చని వ్యాఖ్యానించారు. తన వారసత్వంపై నిర్ణయం తీసుకునే హక్కు చైనాకు లేదని స్పష్టం చేశారు. అనంతరం దలైలామా వారసుడి ఎంపికకు కచ్చితంగా తమ ఆమోదముద్ర కావాలంటూ చైనా డిమాండ్ చేసింది. ఇదిలా ఉండగా.. ఇటీవల దలైలామా పుట్టిన రోజు వేడుకలకు హాజరైన భారత కేంద్రమంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ..15వ దలైలామాను ఎన్నుకునే అధికారం పూర్తిగా ప్రస్తుత దలైలామా చేతుల్లోనే ఉంటుందని, ఆ అధికారం ఇంకెవరికీ లేదని స్పష్టం చేశారు.

### ప్రజల గుండెల్లో కోటా చిరస్థాయిగా

## ఉంటారు..

**హైదరాబాద్, (నినాదం):** ప్రముఖ సినీ నటుడు కోట శ్రీనివాసరావు మృతి పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం ప్రకటించారు. విలక్షణ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్న కోట శ్రీనివాసరావు మృతి సినీ రంగానికి తీరని లోటని తెలిపారు. కోట శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు సీఎం. అలాగే, నటుడు కోటా శ్రీనివాసరావు మృతి పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.750కి పైగా సినిమాల్లో విలక్షణమైన పాత్రల్లో తన నటనతో అలరించాలని గుర్తు చేసుకున్నారు. కోట శ్రీనివాసరావు మృతి సినీ లోకానికి తీరని లోటని అన్నారు. ఆయన చేసిన పాత్రలు సమాజంలో మార్పు తెచ్చేలా ఉండేవని పేర్కొన్నారు. కోట శ్రీనివాసరావు మృతి పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ సంతాపాన్ని వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిన కోట: హరీశ్ రావు

### కోట శ్రీనివాసరావు మృతిపట్ల కేటీఆర్, హరీశ్ రావు సంతాపం

**హైదరాబాద్, (నినాదం):** సీనియర్ నటులు కోట శ్రీనివాసరావు మరణం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర సంతాపం తెలిపారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో విలక్షణ నటుడిగా, అసాధారణ పాత్రధారిగా తనదైన ముద్ర వేసిన కోట శ్రీనివాసరావు మరణం ఆవేదన కలిగించిందన్నారు. ఆయన నాలుగు దశాబ్దాలకు పైగా, 750కి పైచిలుకు చిత్రాల్లో విభిన్న పాత్రలతో ప్రేక్షకుల హృదయాలను ఆకర్షించారని తెలిపారు. విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, హాస్య నటుడిగా ఆయన పోషించిన విభిన్న పాత్రలు తెలుగు సినిమా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని చెప్పారు. పద్మశ్రీ, తొమ్మిది నంది అవార్డులు, ఎన్నో ఇతర పురస్కారాలు అందుకున్న ఆయన, తన నటనా



నైపుణ్యంతో తెలుగు ప్రేక్షకుల మనసుల్లో చెరగని స్థానం సంపాదించారని వెల్లడించారు. రాజకీయ రంగంలో కూడా విజయవాడ ఈస్ట్ నియోజక వర్గం నుంచి ఎమ్మెల్యేగా సేవలందించిన ఆయన, సమాజానికి తన వంతు సహకారాన్ని అందించారని చెప్పారు. ఆయన మరణం తెలుగు చిత్ర పరిశ్రమకు తీరని లోటన్నారు. ఈ దుఃఖ సమయంలో కోట శ్రీనివాస రావు కుటుంబ సభ్యులకు, అభిమానులకు హృదయపూర్వక సంతాపం తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు.

**ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిన కోట: హరీశ్ రావు**

తెలుగు సినీ పరిశ్రమలో తనదైన ముద్ర వేసిన ప్రముఖ నటుడు కోట శ్రీనివాసరావు మృతి పట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు సంతాపాన్ని వ్యక్తం చేశారు. నాలుగు దశాబ్దాల సినీ ప్రయాణంలో, 750కు పైగా చిత్రాల్లో విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకులను మెప్పించిన ఆయన ఒక విలక్షణ నటుడని కొనియాడారు. చిరస్మరణీయమైన పాత్రల ద్వారా ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయిన కోట మృతి సినీ లోకానికి, అభిమానులకు తీరని లోటని చెప్పారు. కోటా శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు

# అమెరికా నుంచి 'గోల్డెన్ చాసిస్'..

### విమాన ప్రమాద దర్యాప్తులో కీలకపాత్ర..!

ప్రమాదానికి గురైన బోయింగ్ 787–8 డ్రీమ్ లైనర్‌కు సంబంధించిన బ్లాక్‌బాక్స్‌ను అధికారులు వేగంగానే కనుగొన్నా.. దాని నుంచి డేటాను డౌన్‌లోడ్ చేయడం కత్తిమీద సాము. ప్రమాద సమయంలో వెలువడిన తీవ్రమైన వేడి కారణంగా అది దెబ్బతిని ఉంది. ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరోలోని సంప్రదాయ ల్యాబ్‌లో దీని నుంచి డేటా డౌన్‌లోడ్ సాధ్యం కాలేదు. దీంతో యునైటెడ్ స్టేట్స్ నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డు వినియోగించే గోల్డెన్ చాసిస్ అనే ప్రత్యేక పరికరాన్ని రప్పించారు.

ఇది దెబ్బతిన్న ఫ్లైట్ రికార్డర్స్ నుంచి కూడా డేటాను సేకరించగలదు. అవి తీవ్రంగా దెబ్బతిన్న సమయంలో వాటి క్రాష్ ప్రొటెక్షన్ మాడ్యూల్‌ను తొలగించి.. గోల్డెన్ చాసిస్‌పై దానిని అమరుస్తారు. దీంతో ఫ్లైట్, కాక్‌పిట్ వాయిస్ డేటాను డౌన్‌లోడ్ చేసుకోవడం సాధ్యమవుతుంది. తాజాగా దర్యాప్తులో కూడా గోల్డెన్ చాసిస్, కేబుల్స్‌ను అమెరికాలోని ఎన్‌టీఎస్‌బీ నుంచి ప్రత్యేకంగా తెప్పించి వాడారు. దీంతో ఏఐ 171కు సంబంధించి గత ఆరు ప్రయాణాల డేటా డౌన్‌లోడ్ అయింది. వీటిల్లో ప్రమాదం జరిగినప్పటిది కూడా ఉంది. ఇది మొత్తం 49 గంటల ఫ్లైట్ డేటాను డౌన్‌లోడ్ చేయడానికి సాయం చేసింది.

అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్తున్న



ఎయిరిండియా బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ జూన్ 12వ తేదీన టేకాఫ్ అయిన వెంటనే కూలిపోయిన సంగతి తెలిసిందే. అందులోని ఒక్కరు మినహా ప్రయాణికులు, సిబ్బంది కలిపి 241 మంది మరణించారు. వారితోపాటు విమానం ఆసుపత్రి హాస్టల్‌పై కూలిపోవడంతో 29 మంది మృతి చెందారు. రెండు ఇంజిన్లకు రెప్పపాటు (సెకను) వ్యవధిలో ఇంధన సరఫరా నిలిచిపోవడంవల్లే అహ్మదాబాద్‌లో ఎయిరిండియాకు చెందిన ఏఐ171 విమానం కూలిపోయిందని ప్రాథమిక దర్యాప్తు నివేదిక తేల్చింది. ఇంధన సరఫరాను ఎందుకు ఆపావని ఒక పైలట్ ప్రశ్నించగా.. తాను ఆపలేదని మరో పైలట్ సమాధానమివ్వడం కాక్‌పిట్ వాయిస్ రికార్డర్‌లో నమోదైందని తెలిపింది.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**భీమదేవరపల్లి, జూలై 13 (నినాదం):** స్నేహం చిరకాలం నిలిచే బంధం అని మరోసారి నిరూపించుకున్న బాల్య స్నేహితులు. హనుమకొండ జిల్లా భీమాదేవరపల్లి మండలం లోని ముల్కనూర్‌లోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ ఒక భావోద్వేగ వేదికగా మారింది. 2005-06 విద్యా సంవత్సరంలో శ్రీ విశ్వశాంతి విద్యాలయం లో విద్యాభ్యాసం 19 పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు, సంవత్సరాల వేడుకను ఆదివారం సమ్మేళనంగా ఒకచోట చేరి పాత జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శ్రద్ధాభిమానాలతో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా చనిపోయిన ఉపాధ్యాయుడికి మిత్రుడికి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. కాలంతోనూ మారని మమకారాన్ని ప్రతిబింబించేలా, నాటి రోజుల్ని గుర్తు చేసుకుంటూ, ఒకరితో ఒకరు కౌగిలించుకుని ఆనందంతో ఉప్పొంగిపోయారు. ఈ జ్ఞాపకాల సందడి మధ్యే పాఠశాలలో వారికి బోధించిన ఉపాధ్యాయుల్ని ప్రత్యేకంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. పూర్వ ఉపాధ్యాయులు, విద్యార్థుల అభివృద్ధిని చూసి హర్షం వ్యక్తం చేస్తూ, ఇలాంటి సంఘటనలు అనుబంధాలను మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. సమ్మేళనం శుభాకాంక్షలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలతో రోజంతా ఉత్సాహంగా సాగింది. అనంతరం అందరికీ జ్ఞాపికలు పంపిణీ చేసి, విందు భోజనంతో కార్యక్రమాన్ని ముగించారు. ఈ వేడుకలో పూర్వ ఉపాధ్యాయులు ఆదిరెడ్డి, ఉమామహేశ్వర్, మహేందర్, మల్లేష్, కృష్ణ, రాజు, శ్రీనివాస్, రవి, మంజుల, పద్మ, జయ. పూర్వ విద్యార్థులు స్రవంతి, వైశాలి, పద్మ, రాధిక, లవన్, ప్రవీణ్, విద్యాసాగర్,అమర్నాథ్ కిషోర్, విక్రమ్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

**Protium**

**ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్**
(పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)
నమోదిత కార్యాలయం : నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్‌కెపి), బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం, ది వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే ఆఫీస్, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరెగావ్ (ఈ), ముంబయి, మహారాష్ట్ర-400063.

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదవబడుతూ స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ తనఖాదారు(ల) కు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా క్రింద తెలిపిన స్థిరాస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టగా వాటిని ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి **భౌతిక స్వాధీనము** చేసుకున్నారు. ఇక మీదట ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్‌గా రెఫర్ చేయబడును. సదరు సెక్యూర్డ్ ఆస్తులు **"ఎక్కడ ఎలా ఉందో మరియు ఏది ఎలా ఉందో అది అలానే మరియు అక్కడ ఏదైతే ఉందో అదే"** ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా విక్రయించబడును.
మేము వెబ్‌సైట్: http://bankauctions.in/ ద్వారా బహిరంగ ఇ-వేలం నిర్వహించుచున్నామని సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

| 1. ఖాతా నెంబర్ 2. రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు 3. తనఖాదారులు | 4. డిమాండ్ నోటీసు తేది 5. సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం 6. భౌతిక స్వాధీనత తేది 7. తేదీ నాటికి మొత్తం | 8. ఆస్తి/ఆస్తుల యొక్క వివరణలు | 9. రిజర్వు ధర 10. బయానా 11. బిడ్డు పెంపుదల మొత్తం (రూ.లలో) | 12. ఇ-వేలం తేది మరియు సమయం 13. బయానా దాఖలుకు ఆఖరి తేది 14. తనిఖీ తేది |
|---|---|---|---|---|
| **1. GS012EEL1933194,** **2 (ఎ). భాగ్య లక్ష్మి కిరాణం మరియు జనరల్ స్టోర్, ప్రొప్రైటర్ దీరావత్ సుశీల (బి) దీరావత్ సుశీల, (సి) రెడ్యా నాయక్ దీరావత్ (డి) లక్ష్మి నర్సింహా స్వామి కిరణం జనరల్ స్టోర్స్** **అందరి చిరునామా:** ప్లాట్ నెం 6 NTPC రోడ్ సాయి నగర్ కాలనీ అన్నోజిగూడ ఘట్‌కేసర్ సర్కిల్ 2, హైదరాబాద్, తెలంగాణ - 501301. మరియు ఇం.నం. 3 76 పకీర్‌టెక్యా ఘన్‌పూర్ ఘట్‌కేసర్ ఎదులాబాద్ RGK కాలనీ వాటర్ ట్యాంక్ దగ్గర, హైదరాబాద్, తెలంగాణ - 501301 మరియు ఇం.నం. 3 76 పకీర్‌టెక్యా ఘన్‌పూర్ ఘట్‌కేసర్ ఎదులాబాద్ RGK కాలనీ వాటర్ ట్యాంక్ దగ్గర, హైదరాబాద్, తెలంగాణ - 501301 | **4. తేది: 14-అక్టోబర్-2024** **5. 08-అక్టోబర్-2024 నాటికి రూ. 22,22,375.14** (రూపాయలు ఇరవై రెండు లక్షల ఇరవై రెండు వేల మూడు వందల డెబ్భై ఐదు మరియు పైసలు పద్నాలుగు మాత్రమే) **తేది : 08-అక్టోబర్-2024** నుండి చెల్లింపు తేది వరకు పూర్తి మొత్తంపై 18% వంతున తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో పాటుగా మా నోటీసులో డిమాండ్ చేసిన విధముగా ఈ నోటీసు తేది నుండి 60 రోజుల చట్టబద్ధమైన కాల వ్యవధిలోగా చెల్లించవలెను. **6. 29-మే-2025** **7. 11 జూలై, 2025 నాటికి రూ.27,89,873.52/-** (రూపాయలు ఇరవై ఏడు లక్షల ఎనభై తొమ్మిది వేల ఎనిమిది వందల డెబ్బై మూడు మరియు పైసలు యాభై రెండు మాత్రమే) | మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, పకీర్‌టెక్యా, ఘన్‌పూర్, గ్రామం & గ్రామపంచాయతి వద్ద గ్రామకంఠంలో ఇం.నం. 3-76 (పిటిఐఎన్ నెం./ అసెస్‌మెంట్ నెం. 321004300373) అవరణములో 170 చ.అ.లు లేదా 142.12 చ.మీ.ల. విస్తీర్ణంలో 1350 చ.అ.ల. ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి రూఫ్ కలిగిన గృహము యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ఇం.నం.3-47తో బి. సునీత **దక్షిణం:** రేణుక గృహము, **తూర్పు:** ఇం.నం.3-69/ఎ తో డి. అనిల్ కుమార్, **పడమర:** 25' వెడల్పు రోడ్డు. | **9. రూ. 20,70,000/-** (రూపాయలు ఇరవై లక్షల డెబ్భై వేలు మాత్రమే) **10. రూ. 2,07,000/-** (రూపాయలు రెండు లక్షలు ఏడు వేలు మాత్రమే) **11. (బిడ్డు పెంపుదల విలువ : రూ.5,000/-)** | **12. 30-జూలై-25న** ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 2.00గం॥ల వరకు (ప్రతిసారి 5 ని॥ల అపరిమిత పొడిగింపుతో) **13. 29-జూలై-25న** సా॥ 5.00గం॥ల వరకు **14. 23-జూలై-25న** ఉ॥ 11.00గం॥ల నుండి సా॥ 5.00గం॥ల మధ్య |

1. ఆసక్తి గల పాల్గొనువారు/ బిడ్డర్లు వెబ్‌సైట్: https://bankauctions.in & https://protium.co.in/ దర్శించవలసిందిగా కోరబడుచున్నారు. ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణ మరియు విధానం, సహాయం/ వివరాల కొరకు కాబోరు బిడ్డర్లు సంప్ర॥ శ్రీ నితేష్ డి., పవార్, సంప్రదించు నెం.8142000725/ 8142000066/. ఇ-మెయిల్ ఐడి : nitesh@bankauctions.in/ info@bankauctions.in
2. నియమ నిబంధనలపై తదుపరి వివరాలకు దర్శించండి https://bankauctions.in & https://protium.co.in/ ఇ-వేలంలో పాల్గొనుటకు దర్శించండి.

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద ఇది చట్టబద్దమైన 15 రోజుల అమ్మకం ప్రకటన కూడా అవుతుంది.**

**తేది: 14.07.2025, ప్రదేశము: హైదరాబాద్, తెలంగాణ** — అధీకృత అధికారి, ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

# ఉన్నత లక్ష్యంతో యువ వికాసం

## ముఖ్యఅతిథి డాక్టర్ కాపామురళీకృష్ణ

**వైరా, జూలై 13 (నినాదం):** వైరా న్యూ లిటిల్ ఫ్లవర్ స్కూల్ నందు ట్రైన్ ది ట్రైనర్స్ వర్క్ షాప్ నిర్వహించారు. లయన్స్ ఇంటర్నేషనల్ 320 ఈ డిస్టిక్ గవర్నర్ లయన్ రేపాల మదన్మోహన్ ఉన్నత లక్ష్యంతో యువ వికాస కార్యక్రమం లో భాగంగా లక్ష మంది విద్యార్థులను కలిసి వారి అవగాహన కల్పించాలని ఉద్దేశంతో నూతన లయని స్టిక్ ఇయర్లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ట్రైనర్స్ వర్క్ షాప్ ను కార్యక్రమం ముఖ్య అతిథి ఫాస్ట్ జిల్లా గవర్నర్ డిస్టిక్ మోనిటరీ యూత్ ఫోర్స్ లీడ్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కాప మురళీకృష్ణ సహకారంతో వైరా లయన్స్ క్లబ్ వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో యువ వికాసం కార్యక్రమం ఆదివారం చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ. పాఠశాల నుండే విద్యార్థులు విద్య నైపుణ్యాలను పెంచాలని ఉద్దేశంతో లక్ష మంది విద్యార్థులను కలిసి వారికి అవగాహన కల్పించాలని యువ వికాస కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఇది యువతకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని సమాజంలో అనేక చెడు వ్యసనాలకు తప్పు దోవబడుతున్న అ విద్యార్థులకు భవిష్యత్తుపై ఒక అవగాహన పెంచే విధంగా ఈ వర్క్ షాప్ మోటివేషన్ ద్వారా ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఈ వర్క్ షాప్‌లో మోటివేషన్ స్పీకర్లు మారోజు రమేష్ నండూరి సుబ్బారావు సుదర్శన్ మాట్లాడుతూ. యువత వారి భవిష్యత్తు ఎలా తీర్చిదిద్దుకోవాలో చెడు అలవాట్లకులోను కాకుండా లక్ష్యంతో ఎలా ముందుకెళ్లాలని విషయంలో వర్క్ షాప్‌లో ట్రైనర్స్‌కు శిక్షణ ఇచ్చారు జిల్లా యూత్ ఎక్సేంజ్ క్యాంపు ఎంపవర్మెంట్ జిల్లా కోఆర్డినేటర్ ఎర్ర మాడ శ్రీనివాస మాట్లాడుతూ. ట్రైనర్స్ ప్రతి జూనియర్ కళాశాల ప్రభుత్వ కళాశాల ఎస్సీ హాస్టల్స్ బీసీ హాస్టల్స్ లో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు యువ వికాసం మీద మోటివేషన్ క్లాసులు శిక్షణ తీసుకున్న ట్రైనర్స్ పిల్లలకు భవిష్యత్తు మీద ప్రస్తుత సమాజంలో అనేక రుగ్మతలకు పక్కదారి పడుతున్న యువతకు యువ వికాసం ద్వారా శిక్షణ అందించి వారిని మోటివేట్ చేయాలని సూచించారు. ఈ యువ వికాస్ కార్యక్రమంలో గెస్ట్ ఆఫ్ ఎక్సలెన్సుగా ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్లు దారా కృష్ణారావు సిహెచ్‌వి శివప్రసాద్ మాట్లాడుతూ. ఈ సంవత్సరం గవర్నర్ మదన్ మోహన్ రేపాల తీసుకున్న ఒక మంచి కార్యక్రమం అని యువత మోటివేషన్ కు ఇటువంటి కార్యక్రమాలు సత్ఫలితాలు ఇస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్ పర్సన్స్ చలువాది నగేష్ సాతులూరి సత్యనారాయణ జిల్లా క్రియో క్యాబినెట్ విజన్ కేర్ కోఆర్డినేటర్ ఉంద్రు శామ్ బాబు, జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు, జిల్లా జి ఈ టి కోఆర్డినేటర్ మందపాటి ప్రభాకర్ రెడ్డి, రీజియన్ సెక్రటరీ జిల్లా ఎడిటోరియల్ బోర్డు అసోసియేటెడ్ ఎడిటర్ పెనుగొండ ఉపేంద్రరావు, జోన్ చైర్మన్ లు చింతోజు నాగేశ్వరావు, పెనుగొండ రమేష్, బెల్లంకొండ శ్రీనివాసరావు, పల్లె వెంకటేశ్వర్లు, దోబగుంట్ల దుర్గారావు, కురిచేటి శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు వెలిడి జగన్ మోహన్ రావు, జంగా సత్యనారాయణ న్యూ లిటిల్ ఫ్లవర్ స్కూల్ డైరెక్టర్ డాక్టర్ భూమేష్, వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఏడు నూతల బుచ్చి రామారావు, సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు, కోశాధికారి గద్దె నీరజ, గ్రేట్ విజన్ క్లబ్ కోశాధికారి ఉయ్యూరి రామకృష్ణ, ఎల్‌సిఐఎఫ్ కోఆర్డినేటర్ చింతలపూడి వెంకటేశ్వరావు, పాల్గొన్నా పిఆర్ఓ పులికృష్ణార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల తర్వాత.. కొత్త రేషన్‌కార్డులు..

**సూర్యపేట జిల్లా తిరుమలగిరిలో నేడు సీఎం రేవంత్‌రెడ్డి పంపిణీ**

**ఈ కార్డుల పంపిణీతో రాష్ట్రంలో 84 శాతం మందికి ప్రయోజనం**



**కోదాడ (నినాదం):** నిరుపేద ప్రజల నిరీక్షణకు తెరపడనుంది. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రతి కుటుంబానికి ఆహార భద్రత కల్పించేందుకు మంజూరు చేసే రేషన్ కార్డుల జారీ దాదాపు పదేళ్లుగా నిలిచిపోయింది. కేవలం హుజూర్నగర్ ఉప ఎన్నిక సమయంలో అక్కడి ప్రజలకు మాత్రమే కొన్ని కార్డులు మంజూరు చేశారు. నాటి నుంచి నేటి వరకు ఒక్క కార్డు ఇవ్వకపోవడంతో వేలాది మంది నిరుపేదలు రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియను వేగవంతం చేసింది. ఈనెల 14వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుల పంపిణీని సూర్యాపేట జిల్లాలోని తిరుమలగిరిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నేడు ప్రారంభించనున్నారు.

**జిల్లాలో ఇప్పటివరకు 3,26,057 రేషన్‌కార్డులు**

కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా పేర్కొంది. జిల్లాలో ఇప్పటి వరకు 3,26,057 రేషన్ కార్డులు ఉన్నాయి. గత పదేళ్ల నుంచి మార్పులు, చేర్పుల నిమిత్తం 52వేల దరఖాస్తులు, కొత్త కార్డుల కోసం 32,641 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్డుల్లో దాదాపు 94,871 యూనిట్లు ఉన్నాయి. ప్రభుత్వం ఏడాది దాటినా కార్డులను మంజూరు చేయకపోవడంతో చాలామంది వివిధ పథకాలకు దూరమవుతున్నారు. ఈ నేపథ్యంలో కొత్తగా రేషన్ కార్డులను మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా మే నెలలో అప్పటికే కార్డులు ఉండి మార్పులు, చేర్పుల కోసం చేసుకున్న దరఖాస్తులకు మోక్షం కల్పించారు. దాదాపు అన్ని దరఖాస్తులను అదే నెలలో పూర్తి చేశారు.

**చకచకా కార్డుల మంజూరు**

ఇన్నాళ్లుగా మూలకు ఉన్న రేషన్కార్డు దరఖాస్తుల దుమ్మును అధికారులు దులుపుతున్నారు. రేషన్కార్డుల ప్రక్రియ నిరంతరం సాగేదైనా.. ఈనెల 14వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి చేతుల మీదుగా కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నారు. దీంతో అర్హులైన అందరికీ రేషన్కార్డులను మంజూరు చేయాలని రాష్ట్ర సివిల్ సప్లయ్, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి ఆదేశించడంతో ఈ ప్రక్రియ మరింత వేగవంతమైంది. క్షేత్రస్థాయిలో ఆర్ ఐ లు దరఖాస్తుల పరిశీలన చేపడుతుండగా.. తహసీల్దార్లు, అక్కడి నుంచి జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు ఈ ప్రక్రియను ఎక్కడ ఆలస్యం లేకుండా చకాచకా పూర్తి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకు 32,641 దరఖాస్తులకు గాను 24,082 దరఖాస్తులకు మోక్షం లభించింది. 24,082 కొత్త రేషన్ కార్డులతో దాదాపు 73,364 మందికి ప్రయోజనం చేకూరింది. 782 దరఖాస్తులను అధికారులు తిరస్కరించగా.. మరో 19,629 దరఖాస్తులు వివిధ దశల్లో ఉన్నాయి.

**కోదాడ నియోజకవర్గంలో నాలుగు వేలకుపైగా నూతనకార్డులు..**

మోతే మండలం మినహాయించి కోదాడ నియోజకవర్గం లోని మిగతా ఐదు మండలాలలో మొత్తం 6,591 మంది నూతన రేషన్ కార్డులు కోసం దరఖాస్తు చేసుకున్నారు అధికారులు కొంతకాలంగా దరఖాస్తులను పరిశీలించి అనర్హులను ఏరీవేస్తున్నారు. ఇలా మొత్తం దరఖాస్తులలో 700 కు మంది అనర్హులుగా తేల్చారు. మండలాల వారిగా చూస్తే అనంతగిరి మండలం నుండి 1020 మంది దరఖాస్తు చేసుకోగా సుమారుగా 878 మంది , చిలుకూరు నుండి 1,394 మంది దరఖాస్తు చేసుకోగా సుమారుగా 1217, కోదాడ నుండి 2269 మంది దరఖాస్తు చేయగా 1407, మునగాల నుండి 1184 మంది దరఖాస్తు చేయగా సుమారుగా 890, నడిగూడెం నుండి 724 మంది దరఖాస్తు చేసుకోగా సుమారుగా 423 కార్డులు మంజూరు కానునట్లు అధికారులు తెలిపారు. గత కొన్ని ఏండ్లుగా రేషన్ కార్డులో కొత్త వారిని చేర్చే అవకాశం ప్రభుత్వం కల్పించలేదు. దీంతో చాలామంది అర్హత కలిగిన చేరే అవకాశం లేకపోవడంతో లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు చాలామంది దంపతులకు కొత్తగా సంతానం కలగడం నూతనంగా వివాహాలు చేసుకున్న వారికి కార్డులో చోటు దక్కలేదు. ఇలా నియోజకవర్గ వ్యాప్తంగా 14 వేల మందికి పైగా రేషన్ కార్డులో చోటు దక్కనుంది.

# డ్రైనేజీ వేశారు.. ఔట్లెట్ మరిచారు





**ఇబ్బంది పడుతున్న కెఎన్ఆర్ కాలనీ, జ్యోతిరావు పూలేవాసులు**

**పట్టించుకోని అధికారులు**

**జవహర్‌నగర్, జూలై 13 (నినాదం):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఐదవ డివిజన్ కేఎన్ఆర్ కాలనీలో కాలనీవాసుల సొంత నిధులు మాజీ డిప్యూటీ మేయర్ సహకారంతో 2025 మార్చి 24 తేదీన ఎంతో అట్టహాసంగా తలపెట్టిన భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభించి నేటికీకి నాలుగు నెలలు గడువు పూర్తి కావస్తున్న ఆ డ్రైనేజీ నీరు బయటకు పోకుండా అవుట్ లెట్ ను మరచిన సంఘటన కాలనీలో విచిత్రమైన పరిస్థితి నెలకొంది. కాలనీలో 260 మీటర్ల విస్తరణలో మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టిశ్రీనివాస్ శంకుస్థాపన చేసి అట్టహాసంగా పనులు ప్రారంభించారు. కానీ డ్రైనేజీ నుండి మురుగునీరు, వర్షపు నీరు పోవడానికి అవుట్ లెట్ ను మరిచారు. కెఎన్ఆర్ కాలనీవాసుల సొంత నిధులతో వేసుకున్నటువంటి డ్రైనేజీని చూసి స్ఫూర్తి పొందిన పక్క కాలనీ వాళ్లు జ్యోతిరావు పూలే నగర్, గాంధీనగర్ కాలనీవాసులు వాళ్లు కూడా తమ సొంత నిధులతో మాజీ డిప్యూటీ మేయర్ సహకారంతో డ్రైనేజీని నిర్మించుకున్నారు. ఈ మూడు కాలనీవాసుల డ్రైనేజీ, మురుగునీరు వర్షపు నీరు బయటకు వెళ్లిపోవడానికి సరైన అవుట్ లెట్ లేక ఇబ్బందులు పడుతున్నామని డ్రైనేజీ పొంగి పొర్లడంతో వాసనతో కాలనీలో మురుగునీటి వాసన భరించలేకపోతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. ఇకనైనా జవహర్ నగర్ మున్సిపల్ అధికారులు స్పందించి సరియైన అవుట్లెట్ కు దారి చూపి డ్రైనేజీ నీటిని వర్షపు నీటిని పోయే విధంగా చొరవ చూపాలని కాలనీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే కాలనీలో సరియైన రోడ్లు లేక ఇబ్బంది పడుతున్నారని, గుంతల మయంగా రోడ్లు మారాయని చిన్నపాటి వర్షానికే రోడ్లు చిత్తడి చిత్తడిగా మారుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లు డ్రైనేజీ వీధిదీపాల సౌకర్యాలు మెరుగుపరచాలని ఈ వర్షాకాలం దృష్ట్యా అంటువ్యాధులు రాకుండా కాపాడాలని , కాలనీలోని మురుగు గుంతల వల్ల అవి దోమలకు ఈగలకు ఆవాసంగా మారాయని, దోమలు ఈగల వల్ల అంటువ్యాధులు ముఖ్యంగా కలరా మలేరియా టైఫాయిడ్ తదితర సీజనల్ వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ స్పందించి తగువిధంగా చర్యలు తీసుకోవాలని కేఎన్ఆర్ కాలనీవాసులు, జ్యోతిరావు పూలే కాలనీవాసులు గాంధీనగర్ కాలనీవాసులు కోరుతున్నారు.

### రోగాల బారిన పడుతున్నాం

*- చంద్రమౌళి, జ్యోతిరావు పూలే కాలనీ సలహాదారుడు*



డ్రైనేజీ ప్రారంభమై నాలుగు నెలలు కావస్తున్న మురుగు నీరు బయటికి పోవడానికి సరైన అవుట్లెట్ లేక మురుగునీరు రివర్స్ ఐ డ్రైనేజీ పొంగిపొర్లుతుందని ఈ మురుగునీటితో మేము రోగాల బారిన పడుతున్నాం. ఇకనైనా మున్సిపల్ కార్పొరేషన్ చర్య తీసుకోవాలి.

### కంపు భరించలేకుండా ఉన్నాం

*- కరిగల్ల రాజు, కేఎన్ఆర్ కాలనీ*



జ్యోతిరావు పూలే కాలనీ నుండి గాంధీనగర్ కాలనీ నుండి వచ్చే డ్రైనేజీ నీరు కేఎన్ఆర్ కాలనీలోని కమాన్ వద్ద సరి అయిన అవుట్లెట్ లేక డ్రైనేజీ నీరు కేఎన్ఆర్ కమాన్ వద్ద పొంగిపొర్లుతున్నది, ఆ మురుగునీరు వాసన భరించ లేకుండా ఉన్నది కంపు వల్ల మేము రోగాల బారిన పడుతున్నాం. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాం.

### తక్షణ పరిష్కారం చూపండి

*- సంద్రీ గోపాల్, కెఎన్ఆర్ కేఎన్ఆర్ కాలనీ*



డ్రైనేజీ మరువనీరు సమస్య వల్ల అనేక ఇబ్బందుల కు గురవుతున్నాం ఇకనైనా మున్సిపల్ అధికారులు స్పందించి తక్షణమే నివారణ చేపట్టాలని కోరుకుంటున్నాం.

# మోదీ కానుకగా సైకిళ్లు పంపిణీ

**సిరిసిల్ల టెన్త్ విద్యార్థులకు ఎల్లుండి నుండి సైకిళ్ల పంపిణీ షురూ**

**కలెక్టర్, ఎస్పీసహా పలువురు ఉన్నతాధికారులు హాజరు**

**టెన్త్ క్లాస్ విద్యార్థినీ, విద్యార్థులందరికీ సైకిళ్లు అందజేయనున్న కేంద్ర మంత్రి సంజయ్**



**కరీంనగర్, జులై 13(నినాదం):** కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, శిశు మందిర్ స్కూళ్లలో పదవ తరగతి చదువుకునే విద్యార్థినీ, విద్యార్థులందరికీ ఉచింగా సైకిళ్లను పంపణీ చేస్తున్న కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అందులో భాగంగా ఈ నెల 15న మంగళవారం సిరిసిల్ల జిల్లాలో సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ కానుక పేరుతో చేస్తున్న ఈ సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ తోపాటు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూతోపాటు అదనపు కలెక్టర్, జిల్లా ఎస్పీ, డీఈవోతోపాటు బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపిసహా పలువురు నాయకులు హాజరుకానున్నారు. ఇది ప్రభుత్వ కార్యక్రమం కాదు. బండి సంజయ్ కుమార్ స్వయంగా వివిధ సంస్థల నుండి సేకరించిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ సీఎస్సార్ నిధులతో ఈ సైకిళ్లను కొనుగోలు చేసి పేద విద్యార్థులకు పంపిణీ చేస్తున్నారు. అయితే ఈ సైకిళ్ల పంపిణీలో అవకతవకలకు తావు లేకుండా నేరుగా టెన్త్ విద్యార్థులకే అందాలనే లక్ష్యంతో ఆయా సైకిళ్లను సంబంధిత జిల్లాల కలెక్టర్లకు అందజేస్తున్నారు. వారి ద్వారా నేరుగా ప్రభుత్వ పాఠశాలల్లోని టెన్త్ చదివే విద్యార్థులందరికీ పంపిణీ చేస్తారు. ఈ పంపిణీ కార్యక్రమంలో అధికారులతోపాటు బీజేపీ నాయకులు కూడా పాల్గొంటారు. ఈ నేపథ్యంలో మొత్తం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో 20 వేల సైకిళ్లను పంపిణీ చేయాలని బండి సంజయ్ భావించారు. అనేక మంది పేద విద్యార్థులు, తల్లిదండ్రుల నుండి విజప్తులు వస్తుండటంతో ఈ సంఖ్యను 25 వేల సైకిళ్లకు పెంచేందుకు సిద్ధమయ్యారు. అందులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో 5 వేలకుపైగా సైకిళ్లను పంచాలని భావిస్తు న్నారు. తొలుత జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, శిశు మందిరాల్లో టెన్త్ విద్యార్థినీ, విద్యార్థులందరికీ సైకిళ్లను పంపిణీ చేస్తారు. విద్యాశాఖ గణాంకాల ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్ చదువుకునే విద్యార్థినీ, విద్యార్థుల సంఖ్య 3841. వీరుగాక సరస్వతి శిశు మందిరాల్లో చదువుకునే విద్యార్థులు అదనం. తొలుత వీరికి సైకిళ్లను పంపిణీ చేస్తారు.

ఆ తరువాత సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలతోపాటు జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లోనూ వంద నుండి 2 వందల చొప్పున సైకిళ్లను అదనంగా పంపిణీ చేయాలని భావిస్తున్నారు. అట్లాగే గ్రామ పంచాయతీల వారీగా 25 నుండి 50 వరకు సైకిళ్లను పంపిణీ చేయాలనుకుంటున్నారు. వెరసి తన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో మొత్తం 25 వేల సైకిళ్లను దశలవారీగా పంపిణీ చేసేందుకు ప్రణాళికను రూపొందించారు. ఈ మేరకు సైకిళ్ల తయారీలో పేరుగాంచిన ప్రముఖ సంస్థకు నెల రోజుల క్రితమే ఆర్డర్ కూడా ఇచ్చారు. ఇప్పటికే కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 5 వేల సైకిళ్లను పంపిణీ చేసే కార్యక్రమం ఐదు రోజుల క్రితమే కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో అట్టహాసంగా ప్రారంభమైంది. ఎల్లుండి నుండి మరో 5 వేల సైకిళ్లను సిరిసిల్ల జిల్లాలో పంపిణీ చేసేందుకు బండి సంజయ్ సిద్ధమయ్యారు. అందులో భాగంగా సోమవారం సిరిసిల్ల టౌన్ తోపాటు తంగళ్లపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్ చదువుకునే విద్యార్థినీ, విద్యార్థులకు మాత్రమే సైకిళ్లను పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమం పూర్తయిన తరువాత జిల్లాలోని ఇతర మండలాలకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని విస్తరించ నున్నారు. టెన్త్ విద్యార్థులకే ఎందుకంటే ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే పిల్లలు పేద కుటుంబం నుండి వచ్చిన వాళ్లే ఉంటారనే విషయం తెలిసిందే. తమ ఇంటి నుండి స్కూల్ దాకా వెళ్లడానికి తగిన రవాణా సౌకర్యాల్లేక, ఆటోలు, బస్సులు వెళ్లే స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా టెన్త్ క్లాస్ విషయానికొచ్చే సరికి స్కూల్ వేళలు ముగిసిన తరువాత స్పెషల్ క్లాస్ లకు హాజరు కావాల్సి ఉంటుంది. దీనివల్ల పొద్దుపోయే దాకా స్కూళ్లోనే ఉండాల్సి వస్తుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని టెన్త్ బాలబాలికలకు రవాణా ఇబ్బంది ఉండకూడదనే సదుద్దేశంతో బండి సంజయ్ కుమార్ ప్రధాని మోదీ కానుకగా సైకిళ్లను పంపిణీ చేయనుండటం విశేషం.

# సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలి

**గంజాయిపై ఉక్కుపాదం మోపుతాం**

**మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు తప్పవు**

**ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్**



**జమ్మికుంట, జూలై 13 (నినాదం):** సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహనతో ఉండాలని ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్ సూచించారు. ఆదివారం సాయంత్రం సిరిసేడు లో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై క్రాంతి కుమార్ మాట్లాడుతూ.. సైబర్ నేరాలు బాగా పెరిగాయని, ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నట్లు తెలిపారు. వాట్సాప్ లో వచ్చే లింకులు ప్రెస్ చేయొద్దని దానితో బ్యాంకులో ఉన్న డబ్బులు కట్ అవుతుందని తెలిపారు. సైబర్ నేరగాళ్ల వలలో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమని పేర్కొన్నారు. మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్, ఇతర ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నట్లు తెలిపారు. ఏ పోలీసు అధికారి నేరుగా వాట్సాప్ వీడియోకాల్స్ చేయరని, డిజిటల్ అరెస్టులు అని చేసేకాల్స్ వస్తే సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్ల బలంగా మారిందన్నారు. మారుతున్న టెక్నాలజీ, అందుబాటులోకి వచ్చిన ఏఐ టెక్నాలజీతో మోసగాళ్లు చెలరేగిపోతున్నారని, అప్రమత్తంగా ఉంటేనే నష్టం జరగదన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే తక్షణం 1930లో ఫిర్యాదు చేయాలని సూచించారు.. యువత జలసాలకు అలవాటు పడి డ్రగ్స్, గంజాయి బారిన పడకుండా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా గంజాయి అమ్మకాలు చేస్తున్నట్లు గమనిస్తే తమకు సమాచారం అందించాలని కోరారు. ఒకసారి గంజాయి డ్రగ్స్ కి అలవాటు పడితే బంధుమిత్రుల ద్వారా అప్పులు చేస్తూ చివరికి లోన్ ఆప్స్ ద్వారా అప్పులు చేసి, బెట్టింగ్ యాప్స్ లో డబ్బులు పెట్టుబడి పెట్టి డబ్బులు రాక చివరికి చేసిన అప్పులు చెల్లింపు చేయలేక లోన్ అప్ నిర్వాహకులు పెట్టే టార్చర్ భరించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తమ పిల్లలు ఏం చేస్తున్నారో ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని సూచించారు. మైనర్లకి వాహనాలు నడపడానికి ఇవ్వొద్దని ఎవరైనా తల్లిదండ్రుల ఇస్తే వాహనాలు సీజ్ చేసి తల్లిదండ్రులపై చట్టరీత్యా కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అవధులు లేని హై లెవెల్ బ్రిడ్జి

**బీటలుగా మారిన అప్రోచ్ రహదారి**
**నాణ్యత లోపంతో**
**నీటిపాలైన ప్రభుత్వ ధనం**





**అళ్లపల్లి, జులై 13 (నినాదం):** అళ్లపల్లి మండల పరిధిలోని రాఘవపురం గ్రామపంచాయతీ బందారుగూడెం నుండి సీతానగరం వెళ్లే ప్రధాన రహదారిపై గత ఏడాది నిర్మించిన హై లెవెల్ బ్రిడ్జికి అవధులు లేకుండా అప్రోచ్ రహదారి దర్శనమిస్తుంది. బ్రిడ్జిని అనుసంధానం చేస్తూ ఇరువైపుల నిర్మించిన అప్రోచ్ రహదారి నాణ్యత లోపంతో బీటలుగా మారింది. ఏడాది కాలం గడవక ముందే హై లెవెల్ బ్రిడ్జి పై ప్రయాణం ప్రశ్నార్థకంగా మారింది. బ్రిడ్జి నిర్మాణంలో గుత్తేదారి చేతివాటం నాణ్యత లోపం కళ్ళ కట్టినట్లు కనపడుతుంది. ఎప్పుడైనా ఎక్కడైనా బ్రిడ్జిలు అప్రోచ్ రహదారులు నిర్మించే ముందు సంబంధిత శాఖతో గుత్తేదారికి మధ్య వారంటీ ఉంటుంది. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన బ్రిడ్జి అప్రోచ్ రహదారికి డాంబర్ పోసి నెల రోజులు గడవకముందే ఏడాది తిరగకముందే నాణ్యత లోపంతో పగుళ్లు ఏర్పడింది. దీనికి బాధ్యులు ఎవరనేది స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. నిత్యం నాణ్యత ప్రమాణాలను పర్యవేక్షించే ఇంజనీరింగ్ శాఖ? లేక గుత్తేధార అనే విషయంపై స్థానికులు చర్చించుకుంటున్నారు. గిరిజన ప్రాంతాల్లో మెరుగైన రహదారులను నిర్మించి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే ప్రభుత్వ లక్ష్యం నాణ్యతా ప్రమాణాల బ్రిడ్జిలు అప్రోచ్ రహదారులతో నీరుగారిపోతుంది. ఏజెన్సీ ప్రాంతంలో గుత్తేదారులకు ప్రగాఢ విశ్వాసము ఉంటుంది. ఏజెన్సీలో నివసించే గిరిజనులు అమాయకులే అన్నట్లుగా పనుల్లోనాణ్యత లోపం స్పష్టంగా కనబడుతుంది. ఇక్కడ అడిగే వారు ఉండరని గుత్తేదారుడికి సంబంధిత ఇంజనీరింగ్ శాఖకు ప్రగాఢ విశ్వాసం ఉన్నట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. ఈ ఏడాది వర్షాలు అధికంగా ఉంటే ఈ హై లెవెల్బ్రిడ్జిపై రాకపోకలు ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉంది. ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు లోపించడం అద్దంలో ముఖ సౌందర్యంగా కనబడటం ఇదే జగమెరిగిన సత్యం. ఇందుకు బాధ్యులైన గుత్తేదారు సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## కనకదుర్గ ఆలయంలో ఆషాడమాస బోనాల సంబరాలు



**ఖమ్మం,జులై 13(నినాదం):** ఖమ్మం నగర పరిధిలోని స్థానిక 47వ డివిజన్లో ఉన్న కనకదుర్గ ఆలయంలో ఆషాఢ బోనాలు సమర్పించే దిశగా ఈరోజు 46,47 48వ డివిజన్లోని ప్రజలు అందరూ కలిసి 48 డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలు జరిపించి ఇంటి నుంచి బోనాలు ఎత్తుకొని డప్పు మేళాలతో, ఊరేగింపుగా వచ్చి మందిరంలో ఆ అమ్మవారి కనకదుర్గమ్మ ఆలయంలో బోనాలు సమర్పించడం జరిగింది. ఈ పండుగ సంబరాలను ఉద్దేశించి మాట్లాడుతూ అమ్మవారి కృపాకటాక్షములు మాకు, కుటుంబ సమానమైన మా డివిజన్ ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలని అమ్మవారి ఆశీస్సులతో మేము చల్లగా ఉండాలని కోరడం జరిగింది. అదేవిధంగా తెలంగాణలో ఉన్న ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని ఈ సందర్భంగా వారు కోరినారు. ఈ కార్యక్రమంలో46 డివిజన్ కార్పొరేటర్ మాటేటి నాగేశ్వరరావు, మాటేటి కిరణ్, తోట రమేష్ కుమార్, డాక్టర్ లక్ష్మణ్ కుమార్, నిమ్మల నవీన్, ఆకుల సత్యం, మల్లెల నాగేశ్వరరావు, మద్దే కిరణ్, నడిగడ్డుల సత్యనారాయణ, నాగేశ్వరరావు, బింగి రవి, రాము, వీరేశం, మాస్ మహేష్, వీరేందర్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ బోనాల పండుగలో పాల్గొన్న ప్రజలందరికీ తోట గోవిందమ్మ రామారావు దంపతులు ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ



**ఖమ్మం,జులై 13(నినాదం):** కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ ధరావత్ రాంజీ మాతృమూర్తి ధరావత్ గమ్లి, రేపల్లెవాడ గ్రామానికి చెందిన భూక్య వీరన్న గారి తండ్రిగారైన భూక్య తావుర్య ఇటీవల వృద్ధాప్య అనారోగ్య కారణాలతో మరణించారు. మాజీ జెడ్పిటిసి, డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ మరణించిన వారి చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. గ్రామాలలోని కొంతమంది అడిగిన ప్రశ్నలకు సమాధానంగా కాంగ్రెస్ పార్టీ అంటే జీవనది లాంటిదని స్వాతంత్రం రాకముందు నుండి ఉన్న పార్టీ అని, మధ్యలో వచ్చిన పార్టీలు ఎలాంటి అభివృద్ధి చేయలేవని, కాంగ్రెస్ పార్టీ మాత్రమే బడుగు బలహీన వర్గాల వారితో పాటు ఇతర వర్గాలకు సైతం శాశ్వతంగా గుర్తుండిపోయే పథకాలను అమలు చేస్తుందని దానిలో భాగంగా ఉచిత విద్యుత్తు, 108, ఫీజు రియంబర్స్మెంట్, రూపాయికి కిలో బియ్యం పథకం, అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు గతంలో కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఇచ్చిందని, రాష్ట్రంలో రేపటినుండి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు ఆర్డినెన్స్ తీసుకొచ్చిందని, మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ప్రతి పథకం అమలవుతుంటే చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు ఏం చేయాలో తోచక అనవసర అబాండాలు వేస్తుందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్, అంబడిపూడి సత్యం, గుగులోతు రవి భూక్య నాగేంద్రబాబు బొమ్మగాని ఉపేందర్, మేకల మల్లికార్జున్, ఉబ్బని నాగార్జున, బోడ రాజేష్ గుగులోత్ గోపి బట్టు నాను, బట్టు ఎన్టీఆర్ బట్టు రాము మరియు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠ్యాంశాలలో యోగ విద్యను ప్రవేశపెట్టాలి

**తెలంగాణ యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరికంటి వెంకట్**



**ఖమ్మం,జులై 13(నినాదం):** కేజీ టు పీజీ విద్య బోధనలు యోగవిద్యను పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలని తెలంగాణ యోగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరికంటి వెంకట్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఓ ప్రైవేట్ కళాశాలలో ఏర్పాటుచేసిన తెలంగాణ యోగా సంఘం ద్వితీయ రాష్ట్ర మహాసభ లలో ఆయన ప్రసంగించారు. సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించే యోగ ఎంతో ప్రాధాన్యత కూడిందని ఆయన వివరించారు. యోగమంత్రిత్వ శాఖ, యోగా కార్పొరేషన్ ఏర్పాటుచేసి యోగ సేవకులను గుర్తించి వారికి గౌరవ వేతనం ఇవ్వాలని ఆయన సూచించారు . చట్టసభల్లో యోగా ప్రతినిధులను గ్రామస్థాయి నుంచి జిల్లా నియోజకవర్గ స్థాయిలో నియమించాలని ఆయన సూచించారు. ఈ అంశాలనే మహాసభలో తీర్మానం చేసి ప్రభుత్వానికి నివేదించారు. ద్వితీయ మహాసభలు సందర్భంగా నూతన రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో యోగా చార్య యోగ పరివార్ యోగా శిక్ష అవార్డులను యోగా గురువులకు అందజేశారు. యోగ సాధకులు యోగా ప్రదర్శనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో కేజీ టు పీజీ పాఠ్యాంశ సంచికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోమాకుల సీతారాములు, పంజాల ఐలయ్య, వంజాకుల లక్ష్మీనారాయణ, యోగ మాస్టర్ వరలక్ష్మి సిహెచ్ కల్పన యోగ మాస్టర్ రమేష్ అశ్వక్ ఆర్యా, పిళె , హారిక లక్ష్మణ్ భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఊర పండుగ శోభయాత్రలో బందోబస్తు పర్యవేక్షించిన సీపీ సాయిచైతన్య



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 13 (నినాదం) :** నగరంలో నిర్వహిస్తున్న ఊర పండుగ శోభయాత్రను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదివారం పర్యవేక్షించారు. ఊర పండుగ శోభయాత్ర రఘునాథ ఆలయం ఖిల్లా చౌరస్తా నుండి ప్రారంభమై వివేకానంద చౌరస్తా , లక్ష్మీ మెడికల్, గాజుల్పేట్ , పెద్ద బజార్ , గోల్ హనుమాన్, పులాంగ్ చౌరస్తా, ఆర్య నగర్ , వినాయక నగర్ , దుబ్బ తదితర ప్రాంతాలలో మీదుగా వెళ్లగా బందోబస్తు ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సీపీ సాయిచైతన్య మాట్లాడుతూ నిజామాబాద్ ప్రజలందరికీ ఊర పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఊర పండగ శోభాయాత్ర ప్రారంభం నుండి చివరి వరకు పటిష్టమైన నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ప్రత్యేకంగా సరి తీసుకుని వెళ్ళేటటువంటి ప్రత్యేక ప్రాంతాలలో చుట్టుముట్టు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, రూట్ మ్యాప్ ప్రకారంగా శోభయాత్ర నిర్వాహకులు, ప్రజలు పోలీస్ బందోబస్తుకు పూర్తి సహకారం అందిస్తున్నారని తెలిపారు. ఈ శోభయాత్రలో నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకటరెడ్డి , ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, సిఐలు , ఎస్సైలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఊర పండుగ ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే ధన్‌పాల్



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 13 (నినాదం) :** సర్వ సమాజ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఊర పండుగ అమ్మవార్ల విగ్రహాల ఊరేగింపు ఖిల్లా నుండి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 90 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఇందూర్ ఊర పండుగకు ఎంతో ఘనమైన చరిత్ర ఉందన్నారు. గతంలో, ప్రజలు గత్తర, మచూచి వంటి వ్యాధులతో బాధపడినప్పుడు, అమ్మవార్లను శాంతింపచేయడానికి ఈ ఊర పండుగ నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతుందని పేర్కొన్నారు. అంతేకాకుండా "ఇది కులాల మధ్య తేడా లేకుండా, అన్ని వర్గాల ప్రజలు కలిసిగట్టుగా నిర్వహించడం హిందువుల ఐక్యతకు నిదర్శనమన్నారు. భవిష్యత్తులో కూడా ఈ ఐక్యమత్యాన్ని కొనసాగిస్తూ,హిందువులందరు మన పండుగలను ఘనంగా నిర్వహించుకోవాలని అని సూచించారు.ఆషాడ మాసంలో వచ్చే ఈ పండుగ రైతులకు అనుకూల వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, ప్రజలందరు ఆయురారోగ్యాలతో ఉండేల అమ్మ ఆశీర్వాదం ఇందూర్ ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



**మణుగూరు, జులై 13 (నినాదం):** ఎక్కడ పేదలు ఆపదలో ఉన్న నేనున్నానంటూ పేదల పెన్నిధిగా ఆపదలో ఉన్న వ్యక్తులను అక్కున చేర్చుకుని అండగా నిలిచే వ్యక్తి కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు గురిజాల గోపి, ఈ పేరు చెబితే తెలియని వారంటూ లేరు పినపాక నియోజకవర్గం లో ఎక్కడ చూసినా ఆయన పేరే వినిపిస్తుంది. నియోజకవర్గంలో ప్రతి ఐదుగురు మధ్య గురజాల గోపి పేరే మారుమోగుతుంది. ఎందుకు ఈయన సమాజసేవ పేదలను ఆదుకోవడం విషయంపై చర్చించుకోవడం విశేషం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం కూనవరం గ్రామానికి చెందిన నిరుపేద రెక్కాడి తేగానే డొక్కా ఆడను పరిస్థితుల్లో ఉన్న కుటుంబంలో పెద్దగా ఉన్న దుంపటి జయమ్మ ఈ నెల నాలుగో తారీఖున అనారోగ్య కారణాలతో మృతి చెందింది. ఆ కుటుంబ సభ్యులు ఆమె దశ దిశ కర్మలు జరిపించుటకు ఆర్థికంగా బాగా చితికి పోయిన కుటుంబం. ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న సమయంలో ఆమె కుటుంబాన్ని హక్కున చేర్చుకుని నేనున్నాను అంటూ 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ కేంద్రమంత్రి ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు ఫైర్ బ్రాండ్ రేణుక చౌదరి ఆదేశాలతో సామాజిక సేవలు అందిస్తున్నట్లు గురజాల గోపి తెలిపారు. ఆపదలో ఉన్న నిరుపేదలను ఆదుకోవడం అది సామాజిక స్ఫూర్తిగా భావించడం నా పూర్వజన్మ సుకృతిగా నేను భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గిట్టిన వారు నాపై చేసే ఆరోపణలను నేను పట్టించుకోవడం జరగదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ, మహిళా సీనియర్ నాయకులు ఎండి షబానా, కోరి శ్యామల, ఉపాధ్యక్షురాలు బొడ్డు సౌజన్య, జనరల్ సెక్రెటరీ రెడ్డి బోయిన రేణుక, నాంపల్లి రమణ, పుష్ప సాయి వెంకట్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 15న టీఎన్జీవోల ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలు




**నిజామాబాద్ ప్రతినిధి, జులై 13 (నినాదం) :** ప్రతి యేడాది ఆషాడమాసంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే బోనాల ఉత్సవాలు ఈ నెల 15న నిర్వహిస్తున్నట్లు ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ అన్నారు. ఆదివారం టీఎన్జీవో జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాశెట్టి సుమన్ కుమార్ మాట్లాడుతూ టీఎన్జీవో ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మాదిరిగా పాత కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల శ్రీ శ్రీ శ్రీ నవ దుర్గ మాత ఆలయ ప్రాంగణంలో ఆషాడ బోనాల ఉత్సవాలు మంగళవారం ఉదయం 11 గం.లకు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా అధికారులు, ఉద్యోగులు, ముఖ్యంగా మహిళా ఉద్యోగ సోదరిమణులు, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు,టీఎన్జీవో అన్ని యూనిట్ శాఖల అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, అన్ని శాఖల ఫోరం అధ్యక్ష కార్యదర్శులు, క్లాస్ ఫోర్ డ్రైవర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యవర్గ బృందం, రిటైర్డ్ ఉద్యోగులు,పెన్షనర్స్ అసోసియేషన్ అధిక సంఖ్యలో హాజరై, బోనాల ఉత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. తదనంతరం ఏర్పాటు చేసిన మహా అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొని ఆ జగదాంబ మాత కృపకు పాత్రులై, టీఎన్జీవో ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతి కుంట శేఖర్, జిల్లా సహాధ్యక్షులు చిట్టి నారాయణ రెడ్డి, టీఎన్జీవో కేంద్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి దినేష్ బాబు, జిల్లా సంయుక్త కార్యదర్శి జాఫర్ హుస్సేన్, నిజామాబాద్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, మారుతి తదితరులు ఉన్నారు.

## జులై 16న కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ప్రధమ వర్ధంతి సభ



**ఖమ్మం,జులై 13(నినాదం):** సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథ కేంద్ర కంట్రోల్ కమిటీ చైర్మన్ అఖిలభారత ఐక్య రైతు సంఘం జాతీయ నాయకులు అమరుడు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ప్రధమ వర్ధంతి సభ ఈనెల 16న ఇల్లందు చంద్ర కృష్ణమూర్తి మెమోరియల్ ట్రస్ట్ భవనంలో జరుగుతుందని ఈ సభ కోసం ఆదివారం రఘునాథపాలెం మండలం వేపకుంట్ల గ్రామంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకురాలు ఆవుల మంగతాయి మాట్లాడుతూ దశాబ్దాల తరబడి విప్లవ ఉద్యమ కోసం అనేక ఆటుపోతులను ఎదుర్కొని భూమికోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం తను నమ్మిన సిద్ధాంతాల కోసం చివరి కంఠా ప్రాణాలు అర్పించిన కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ఎల్లన్న యాదన్నల స్థూప ఆవిష్కరణ ఉంటుంది అని ఆమె అన్నారు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రఘునాథపాలెం మండల కార్యదర్శి. కెలొతూ.లక్ష్మణ్ మాట్లాడుతూ కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ కామ్రేడ్ ఎల్లన్న కామ్రేడ్ యాదన్న ఇల్లందు ఏరియాలో పోడు భూముల కొట్టించి భూమిలేని పేదలకు కూడు గుడ్డ నీడ అందించినటువంటి గొప్ప విప్లవకారులు శతాబ్దాల పాటు రాజ్యంపై పోరాడి తమ చివరి కంట పేద ప్రజల కోసం ప్రాణాలర్పించినటువంటి ఈ కామ్రేడ్స్ ని 16 వ తారీఖున ఇల్లందులో గొప్ప బహిరంగ సభ జరుగుతుంది విప్లవ అభిమానులు పార్టీ సానుభూతిపరులు అందరూ రావాలని పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు మేక రామనాథం అఖిలభారత కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షులు కురాకుల నరసయ్య అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా నాయకులు గోనగంటి వీరబాబు మండల్ నాయకులు బాలిన నరసింహారావు రాంబాబు వనం రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక



**ఖమ్మం, జులై 13(నినాదం):** ఖమ్మం ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా నామా పురుషోత్తం(మనం), ప్రధాన కార్యదర్శి గా శీలం శ్రీనివాస్(నమస్తే తెలంగాణ), కోశాధికారిగా కళ్యాణ్ చక్రవర్తి(ముద్ర) ఎన్నికయ్యారు. ఆదివారం ఖమ్మం జెడ్పి కార్యాలయంలో టీయూ డబ్ల్యూ జె(ఐ జెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాం నారాయణ ముఖ్య అతిథిగా హాజరైన సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా రాం నారాయణ మాట్లాడుతూ ఖమ్మం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం నూతన కమిటీని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## రఘునాథపాలెం మండల కిసాన్ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక



**ఖమ్మం,జులై 13(నినాదం):** రఘునాథపాలెం మండల కిసాన్ కాంగ్రెస్ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు గ్రామంలోని అన్ని గ్రామాలకు కిసాన్ కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులును కూడా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ల య రగర్ల హనుమంతరావు ఆత్మ కమిటీ చైర్మన్ దిరిశాల వెంకటేశ్వర్లు, రఘునాథపాలెం మండల కాంగ్రెస్ కమిటీ అడహాక్ కమిటీ కన్వీనర్ వాంకుడోతు దీపక్ నాయక్ లు మాట్లాడుతూ రైతుల గురించి పట్టించుకునే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని రైతు భరోసా ఇవ్వటంతో రైతులు సంతోషంగా ఉన్నారని సన్న బియ్యం బోనస్ తొ నిజంగా కష్టపడే రైతులకు మాత్రమే లబ్ధి చేకూరుతుందని ముందు ముందు కూడా రైతుల కోసం ప్రభుత్వం అనేక రకాల పథకాలు ప్రవేశపెడుతుందని అన్నారు బిజెపి ప్రభుత్వం నల్ల చట్టాలు తెచ్చి వ్యవసాయ రంగాన్ని కార్పొరేషన్ పాలు చేయాలని ప్రయత్నం చేసిందని టిఆర్ఎస్ బిజెపి రెండు ఒకటేనని ప్రజలు వాటిని నమ్మవద్దని అన్నారు ఈ వారం రోజుల్లో జిల్లా స్థాయిలో గ్రామ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమానికి జిల్లా నుంచి అన్ని గ్రామ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొనాలని అందుకే గ్రామీణ ప్రాంతాల నుండి గ్రామ కమిటీలు కూడా వేస్తున్నామని అన్నారు ఈ శిక్షణ శిబిరానికి జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు, ఎమ్మెల్యేలు కార్పొరేషన్ చైర్మన్లు రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు అన్వేష్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి లు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొంటెముక్కల నాగేశ్వరరావు మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు రేమళ్ల రమేష్ రఘునాథపాలెం సొసైటీ చైర్మన్ తాత రఘురాం, ఈర్లపూడి సర్పంచ్ కేలోతు దేవ్ సింగ్, మాలోతు రాము చేవగాని రామారావు, కాసిన్ని శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు.

## యువకుడిపై కేసు నమోదు




**వైరా, జులై 13 (నినాదం):** వైరా మండలం గౌండ్లపాలెం గ్రామానికి చెందిన బొడ్డు బసవయ్య ను కొడుకు శ్రీనివాసరావు తండ్రి ని చూడకుండా మంచి చెడులు పట్టించుకోకుండా వదిలిపెట్టడంతో పాటు తరచుగా తండ్రి బసవయ్యను దూషించడం.అతని కొట్టడానికి చేయడం తరచుగా చేస్తున్నాడు. బసవయ్య భార్య కొద్ది సంవత్సరాల క్రితం చనిపోయింది. ఆ తర్వాత కొడుకు శ్రీనివాసరావు పెడుతున్న ఇబ్బందులు ఇన్ని రోజులు భరించిన బొడ్డు బసవయ్య ఆదివారం వైరా పోలీస్ స్టేషన్ లో కొడుకు శ్రీనివాసరావు పై తనను పట్టించుకోవడం లేదు తిండి పెట్టడం లేదంటూ తరచుగా పుడుతున్నాడు అని ఫిర్యాదు చేశాడు. బసవయ్య ఫిర్యాదుతో సీనియర్ సిటిజన్ సంరక్షణ చట్టం 2007 సెక్షన్ 24 ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం అని అన్నారు.

## ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే ఆమరణ నిరాహార దీక్ష

**స్థానిక ఎమ్మెల్యే మౌనం వెనుక ఆంతర్యం ఏమిటీ.?**
**ప్రతిపక్ష బీఆర్ఎస్ ఎందుకు ప్రశ్నించడం లేదు.?**
**48 గంటలలో ప్రభుత్వ, ఆర్టీసీ యాజమాన్యం స్పందించాలి**
**ఆర్టీసీ బస్టాండ్ పరిరక్షణ కమిటీ**




**దమ్మపేట, జులై 13(నినాదం):** భద్రాద్రి కొత్త గూడెం జిల్లా దమ్మపేటలో బస్టాండ్ ప్రాంగణంలో పెట్రోల్ బంక్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ గ్రామస్థులు చేపట్టిన నిరాహార దీక్ష రోజురోజుకు తీవ్రతరంగా మారుతుంది. ప్రభుత్వం 48 గంటల్లో స్పందించకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని బస్టాండ్ సాధన కమిటీ స్పష్టం చేశారు. రెండు వారలు నుండి రిలే నిరాహార దీక్ష చేస్తున్న ఏ ఒక్క అధికారి స్పందించక పోవడంతో స్థానిక ప్రజల్లో పలు అనుమానాలు రేపుతున్నాయి. స్థానిక ఎమ్మెల్యే కానీ, కాంగ్రెస్ నాయకులు కానీ ఇప్పటి వరకు అటు వైపు కూడా కన్నెత్తి చూడకపోవడం శోచనీయ మన్నారు. ఎమ్మెల్యే మౌనం వెనక ఆంతర్యం ఏమిటో అని పలువురు గుసగుసలాడుతున్నారు. ఒక మంత్రి, ఒక ఎమ్మెల్యే ఉన్న మండలానికి బస్టాండ్ లేకుండా చూడాలనుకోవడం సిగ్గుచేటన్నారు. ప్రజలు అంతా గమనిస్తున్నారని స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

**బీఆర్ఎస్ ఎందుకు ప్రశ్నించడం లేదు....**

గత రెండు వారాలుగా బస్టాండ్ ఆవరణలో చేపడుతున్న పెట్రోల్ బంక్ వ్యతిరేక నిరసనకు పార్టీలకు అతీతంగా, ఆదివాసీ సంఘాల నాయకులు, యువత నిరసనకు సంఘీభావం తెలుపుతుంటే ప్రశ్నించాల్సిన ప్రతిపక్ష బిఆర్ఎస్ కనీసం మద్దతు తెలుపుకపోగా కనీసం ఎందుకు ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదని తీవ్రంగా మండిపడ్డారు. బస్టాండ్ విషయంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ కు మధ్య ఏమైనా ఒప్పందాలు ఉన్నాయా అంటూ పలు అనుమానాలు వ్యకం పరుస్తున్నారు.

**ప్రాణ త్యాగానికైనా సిద్ధం...**

బస్టాండ్ కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధం అని బస్టాండ్ సాధన కమిటీ సభ్యులు స్పష్టం చేశారు. ప్రభుత్వ యంత్రాంగం, ఆర్టీసీ యాజమాన్యం 48 గంటలలో స్పందించకపోతే మంగళవారం ఉదయం నుండి ఆమరణ నిరాహార దీక్ష చెపడతామని తెలిపారు. 14 రోజుల నుంచి రిలే నిరాహార దీక్ష చేస్తున్న అధికారులకు ఎందుకు స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బస్టాండ్ లో నిర్మించే పెట్రోల్ బంక్ నీ ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని, ప్రజలకు అనుకూలంగా బస్టాండ్ ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మా ప్రాణం పోయినా సరే ఎట్టి పరిస్థితుల్లో వెనక్కి తగ్గేదే లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా నాయకులు తంబల రవి, మండల అధ్యక్షులు సున్నం శ్రీనివాసరావు, ఎస్కేవలి, కొలికపోగు కాంతారావు పాల్గొన్నారు.

# జగన్ అన్ని వ్యవస్థలను నాశనం చేశారు

**- హోం మంత్రి అనిత ఫైర్**



అనకాపల్లి జిల్లా నినాదం: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదు సంవత్సరాలు వైసీపీ పాలనలో అన్ని వ్యవస్థలను నాశనం చేశారని మండిపడ్డారు. జగన్ పాలనలో ఏపీ ఎంతో నష్టపోయిందని విమర్శించారు. ఇవాళ(ఆదివారం) యస్ రాయవరం మండలం రామయ్యపట్నం గ్రామంలో హోం మంత్రి అనిత పర్యటించారు. రామయ్యపట్నంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. రామయ్యపట్నం గ్రామంలో టీడీపీ కార్యాలయాన్ని ప్రారంభించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మీడియాతో మాట్లాడారు. ఏపీలో ఇప్పుడు ఎన్నికలు లేవని.. ప్రజల యోగక్షేమాలని తెలుసుకోవడానికి తాను రామయ్యపట్నం వచ్చానని చెప్పుకొచ్చారు. ఎన్ని కష్టాలు ఉన్నా, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఉద్ఘాటించారు. ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రారంభమవుతుందని.. త్వరలోనే నిరుద్యోగ భృతి అమలు చేస్తామని నొక్కిచెప్పారు. పార్టీతో సంబంధం లేకుండా అర్హత ఉన్నవారందరికీ సంక్షేమ పథకాలు ఇస్తున్నామని స్పష్టం చేశారు హోం మంత్రి అనిత. రామయ్యపట్నం గ్రామంలో త్వరలోనే ఈ గ్రామం అభివృద్ధిలో వెనకబడి ఉందని అన్నారు. రామయ్యపట్నం గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని మాటిచ్చారు. పార్టీలకు అతీతంగా రామయ్యపట్నం అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. నియోజకవర్గంలో టూరు పరిశ్రమ వస్తే, 25 వేల మంది మహిళలకు ఉద్యోగాలు రానున్నాయని వెల్లడించారు. జిల్లాకు స్టీల్ ప్లాంట్, బల్క్ డ్రగ్ పార్క్ వస్తే ..పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు వస్తాయని హోం మంత్రి అనిత పేర్కొన్నారు.

# చెన్నైలో శ్రీకాళహస్తి యువకుడు హత్య




తిరుపతి, (నినాదం): తిరుపతి జిల్లా శ్రీకాళహస్తికి చెందిన యువకుడి హత్య చెన్నైలో కలకలం రేపింది. చెన్నైలోని కూవంనదిలో లభించిన శ్రీకాళహస్తి యువకుడి మృతదేహంపై ఆరా తీసిన పోలీసులు జనసేన నేతల హస్తం ఉన్నట్టు గుర్తించారు. శ్రీకాళహస్తి మండలం బొక్కసంపాలెం చెందిన శ్రీనివాసులు అలియాస్ రాయుడు అనే యువకుడిగా గుర్తించిన తమిళనాడు పోలీసులు.. శ్రీకాళహస్తి జనసేన ఇన్‌ఛార్జ్ కోటా వినుత వద్ద డ్రైవర్‌గా పని చేస్తున్న రాయుడుగా తేల్చారు. గత కొన్నేళ్లుగా జనసేన ఇన్‌ఛార్జ్ కోటా వినుత, ఆమె భర్త చంద్రబాబు వద్ద డ్రైవర్‌గా పని చేస్తున్న రాయుడు ప్రవర్తన బాగా లేకపోవడంతో తొలగించాల్సి వచ్చింది. ఈ మేరకు గత జూన్ 21 నుంచి డ్రైవర్ రాయుడును విధుల నుంచి తొలగించినట్లు వినుత దంపతులు సోషల్ మీడియాలో పోస్టులు కూడా పెట్టారు. ఈ నేపథ్యంలోనే రాయుడు అదృశ్యం అయ్యాడు.ఆ తర్వాత చెన్నైలో రాయుడు డెడ్ బాడీ వెలుగు చూసింది. ఈ కేసులో అనుమానితులుగా 5 మంది నిందితులను అదుపులో తీసుకున్న పోలీసులు చెన్నై మింట్ పరిధిలోని సెవెన్ వెల్స్ పీఎస్‌కు తరలించారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో శ్రీకాళహస్తి జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ వినుత, ఆమె భర్త చంద్రబాబు ఉన్నారు. ఈనెల 8న చెన్నైలోని కూవంనది ఫోర్ట్ క్రాస్‌లో ఎంఎస్ నగర్ హౌసింగ్ బోర్డ్ వెనుక రాయుడు డెడ్‌బాడీని పడేసిన నిందితులను సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా గుర్తించారు. హత్య జరిగినట్టు భావించారు. నిందితుల్లో శ్రీకాళహస్తికి చెందిన శివకుమార్, గోపి, దాసరలు కూడా ఉన్నారు. హత్యకు గల కారణాలపై ఆరా తీస్తున్న పోలీసులు.. నిందితులను శ్రీకాళహస్తి తీసుకొచ్చి విచారిస్తున్నారు.

Muthoot Finance

వేలం ప్రకటన ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్

GSTN - 37AABCT0343B1ZX

Registered Office: Muthoot Finance Limited, NH Bypass, Palarivattom, Kochi-682 028, Kerala, India. CIN: L65910KL1997PLC011300, Ph:+91 484 4804000, 2396884, 2394712. mails@muthootgroup.com, www.muthootfinance.com

కంపెనీ యొక్క క్రింద పేర్కొనబడిన శాఖలలో తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలు, రిడెంప్షన్ కోసం గడువు ముగిసినవి మరియు పదేపదే నోటీసులు ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు రిడెంప్షన్ చేయబడలేదు, సంబంధిత తాలూకా వేలం కేంద్రాలలో క్రింద ఇవ్వబడిన వివరాల ప్రకారం వేలం వేయబడతాయని సంబంధిత వారందరికీ ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. ఏదైనా సందర్భంలో, క్రింద పేర్కొన్న తేదీన వేలం నిర్వహించలేకపోతే, వేలంపాటలు తదుపరి 2వ వేలం తేదీలలో లేదా తదుపరి తేదీలలో ఇచ్చిన కేంద్రాలలో ఎటువంటి నోటీసు లేకుండా వాయిదా వేసే హక్కు వేలందారునికి ఉంది. వేలం తేదీలో ఏదైనా మార్పు వేలం స్థలంలో ప్రచురించబడుతుంది.

మొదటి వేలం తేదీ : 23.07.2025,01:00 PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, D No2-41-KB 3 అపోస్టాఫీస్ శ్రీనివాస ఆఫ్సెట్ఎస్.కె రోడ్‌నందియాల్ (నంద్యాల తాలూక్)
2వ వేలం తేదీ : 26.07.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం-40/838, మొదటి అంతస్తు, ఎస్.బి.ఐ మెయిన్ బ్రాంచ్ దగ్గర, ఎస్.ఆర్. పెట్ పార్క్ రోడ్, కర్నూలు, ఆంధ్రప్రదేశ్ -518001 (కర్నూలు జిల్లా)
నంద్యాల-సంజీవ నగర్(2302)- MAL- 9090, 9091.

మొదటి వేలం తేదీ : 22.07.2025,01:00 PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం-40/838 మొదటి అంతస్తు SBI మెయిన్ బ్రాంచ్ దగ్గర, పెట్ పార్క్ రోడ్ దగ్గర, కర్నూలు (కర్నూలు తాలూకా)
2వ వేలం తేదీ : 26.07.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం-40/838, మొదటి అంతస్తు, ఎస్.బి.ఐ మెయిన్ బ్రాంచ్ దగ్గర, ఎస్.ఆర్. పెట్ పార్క్ రోడ్, కర్నూలు, ఆంధ్రప్రదేశ్ -518001 (కర్నూలు జిల్లా)
కర్నూలు-(2352)- MHL- 580, కర్నూలు-వెంకటరమణ కాలనీ(3640)- MSL- 16007, MHL- 499, 397, 1206, 473, 455, 498, 404, MDL- 593, కర్నూలు(706)- MAL- 17417, MHL- 6046, కర్నూలు-UCON ముతాం(2618)- MSL- 13128.

మొదటి వేలం తేదీ : 23.07.2025,03:00 PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, D నెం 7-8-100. ట్రావెలర్స్ బంగ్లో రోడ్. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెడమీద. ఆలగడ (ఆళ్లగడ్డ తాలూక్)
2వ వేలం తేదీ : 26.07.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం-40/838, మొదటి అంతస్తు, ఎస్.బి.ఐ మెయిన్ బ్రాంచ్ దగ్గర, ఎస్.ఆర్. పెట్ పార్క్ రోడ్, కర్నూలు, ఆంధ్రప్రదేశ్ -518001 (కర్నూలు జిల్లా)
ఆళ్లగడ్డ(3503)- SRS- 146.

మొదటి వేలం తేదీ : 25.07.2025,10:00 AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, సై నెం.397/1, OPP.RTC బస్టాండ్, కోయిలకుంట్ల (కోయిలకుంట్ల తాలూక్)
2వ వేలం తేదీ : 26.07.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం-40/838, మొదటి అంతస్తు, ఎస్.బి.ఐ మెయిన్ బ్రాంచ్ దగ్గర, ఎస్.ఆర్. పెట్ పార్క్ రోడ్, కర్నూలు, ఆంధ్రప్రదేశ్ -518001 (కర్నూలు జిల్లా)
కోయిలకుంట్ల(4571)- MHL- 3555.

మొదటి వేలం తేదీ : 22.07.2025,03:00 PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, DNO 17-63,17-64D. NO 17-63 & 17-64 ప్రధాన రహదారి కొత్తకోట (కొత్తకోట తాలూక్)
2వ వేలం తేదీ : 26.07.2025,03:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, నెం 30-127. మొదటి అంతస్తు. అమర్ కృష్ణ లోడ్. Sg రోడ్. జడ్చర్ల.509301, మహబూబ్‌నగర్, తెలంగాణ (మహబూబ్‌నగర్ జిల్లా)
కొత్తకోట(3865)- MAL- 7016, ZIP- 34.

గమనిక:- వేలం పేప తేదీ (21.07.2025) కి ముందు కస్టమర్ గోల్డ్ ఆభరణాలను విడుదల చేయవచ్చు.
గమనిక:- గుర్తింపు కార్డ్/పాన్ (PAN) కార్డ్ నం./జీఎస్‌టీ సర్టిఫికెట్ ను సమర్పించ వలసిందిగా బిడ్డర్స్ కు అభ్యర్థన చేయబడింది.
(రిజిస్టర్డ్ డీలర్స్ అయిన సందర్భం లో) విజయవంతులైన బిడ్డర్స్ పూర్తి వేలం మొత్తాన్ని RTGS ద్వారా బదిలీ చేయాలి

Place : కర్నూలు
Date : 14.07.2025

For Muthoot Finance,
M/s. SSR & Co., Law Associates, 1-19-72/1/2,
Rukminipuri Colony, Behind Spencers, ECIL Post, Hyderabad - 62

## ఏపీలో స్పేస్ పాలసీ ప్రకటన..

# అమల్లో ఐదేళ్లు ఉండేలా మార్గదర్శకాలు



ఏపీ ప్రభుత్వం మరో పాలసీ ని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఐదేళ్ల పాటు అమల్లో ఉండేలా మార్గదర్శకాలు రూపొందించింది. ఇప్పటికే ఎన్నో పాలసీని తీసుకొచ్చిన ప్రభుత్వం స్పేస్ పాలసీ ని తాజాగా ప్రకటించింది. ఈ పాలసీ అమలు కోసం రాష్ట్ర స్పేస్ సిటీ కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. స్పేస్ పాలసీ ద్వారా పెట్టుబడులు, మౌలిక వసతుల అభివృద్ధి, స్టార్టప్ నిధులను ఆకర్షించాలని దిశానిర్దేశం చేసింది. దేశీయ, అంతర్జాతీయ సంస్థలను భాగస్వామ్యులుగా చేసుకోవాలని సూచించింది. అంతరిక్ష ప్రాజెక్టుల అమలుకు స్పేస్ సిటీ కార్పొరేషన్ సాయం చేస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ స్పేస్ సిటీలను సత్యసాయి, తిరుపతి జిల్లాల్లో ఏర్పాటు చేస్తామని వెల్లడించింది. భూ కేటాయింపు, దరఖాస్తుల పరిశీలనకు కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.

# కోట శ్రీనివాసరావుకు సీఎం చంద్రబాబు నివాళులు


గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ప్రముఖ నటుడు కోట శ్రీనివాస రావు(83) ఇవాళ(ఆదివారం) తెల్లవారుజామున హైదరాబాద్‌లోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. కోట మృతి పై సినీ, రాజకీయ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రముఖ నటుడు కోట శ్రీనివాసరావు మరణ వార్త తెలియగానే ఏపీ సీఎం చంద్రబాబు ట్విట్టర్ వేదికగా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ తరుణంలో తాజాగా సీఎం చంద్రబాబు కోటా శ్రీనివాసరావు నివాసానికి చేరుకున్నారు. ఈ క్రమంలో కోటా శ్రీనివాసరావు పార్థివదేహానికి సీఎం చంద్రబాబు నివాళులు అర్పించారు. హైదరాబాద్ ఫిల్మ్ నగర్‌లోని నివాసానికి వెళ్లి దిగ్గజ నటుడి భౌతిక కాయానికి అంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కోటాతో నాకు దగ్గరి సంబంధాలు ఉన్నాయి. 1999లో నేను సీఎంగా ఉన్నప్పుడు ఆయన ఎమ్మెల్యేగా ఉన్నారు. సినిమాలతో పాటు ప్రజాసేవలోనూ కృషి చేశారు. అరుదైన నటన ఆయన సొంతం ఒకే సీన్‌లో ఏడిపించగలరు, నవ్వించగలరు, భయపెట్టగలరు అని తెలిపారు. తెలుగుతో పాటు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లో కలిపి దాదాపు 750 సినిమాల్లో నటించారు. కోటాకు 9 నంది అవార్డులు వచ్చాయి. ఆయన లాంటి మంచి నటుడిని కోల్పోవడం బాధాకరణ్ణ అని విచారం వ్యక్తం చేశారు

## కొండపై నుంచి

# జారిపడి అడవి దున్న మృతి

**ఆళ్లపల్లి జూలై 13 నినాదం :** ఆళ్లపల్లి మండల పరిధిలోని కిన్నెరసాని అటవీ ప్రాంతం వన్యప్రాణి అభయారణ్యం డివిజన్ పరిధిలోని రేగళ్ళ రేంజ్ లోని పడిగాపురం( సౌత్ ) బీట్ లోని ఒక అడవి దున్న(ఇండియన్ గార్)మృతి చెందిందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుందని రేగళ్ల రేంజర్ జస్వంత్ ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. రేంజ్ సిబ్బంది సంఘటన స్థలం కి వెళ్లి స్థానిక వెటర్నరీ డాక్టర్ వివేక్ పంచనామా నిర్వహించగా కొండపై నుండి జారిపడి షాక్ కి గుర్తై చనిపోయింది అని నిర్ధారించారు.తదుపరి అడివి దున్న శరీరాన్ని దహనం చేశారు.

# కవిత్వంతో ఉద్యమ చైతన్యాన్ని నింపిన గరిమెళ్ల



**జూలై 14... గరిమెళ్ళ సత్యనారాయణ జయంతి**
అయన ఒక గొప్ప స్వాతంత్ర్య సమర యోధుడు. తన కవితలతో ఎందరినో స్వాతంత్ర్య పోరాటం పట్ల కార్యోన్ముఖులను చేసిన మార్గ దర్శకుడు. ఎందరికో మార్గదర్శకు డైన పోరాట యోధుడు. పరాయి పీడనకు, పాలనకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడి స్వేచ్ఛ, విముక్తి కోసం కలం పట్టి, గళమెత్తిన వీరసైనికుడు. ఇంకెందరిలోనో చైతన్య దీపాలను వెలిగించి, సత్యాగ్రహ బాట పట్టించిన స్ఫూర్తి ప్రదాత. నీతికి నిజాయితీకి నిలువుటద్దం. దేశభక్తి గీతాలు రాసిన నేరానికి పలు మార్లు జైలు కెళ్ళినా, రాయడం మానని ధీరుడు. స్వాతంత్ర్యోద్యమంలో "వందే మాతరం" ఎలా నినాదంగా, ఉత్ప్రేరకంగా పని చేసిందో... అలాగే ఆయన రాసిన "మా కొద్దీ తెల్ల దొరతనం" పాట ప్రతి తెలుగువారి నోటా మార్మోగింది. ఒక విప్లవ గీతమైంది. అలాంటి ప్రజాకవి గరిమెళ్ళ సత్యనారాయణ. తెలుగునాట జాతీయ కవిత్వానికి ఒరవడి పెట్టిన కవి ప్రముఖుడు గరిమెళ్ళ. సబర్మతీ ఆశ్రమంలో, గాంధీజీ ఈ పాటకు అనువాదము చేయించమని కోరినప్పుడు, ఇంగ్లీష్ లోకి అనువదించి టంగుటూరి ప్రకాశం పంతులు "స్వరాజ్యం" పత్రికలో ప్రచురించాడు.స్వాతంత్ర్యోద్యమ కవుల్లో గరిమెళ్ళ సత్యనారాయణది విశిష్ట, అగ్ర స్థానం. దేశభక్తి కవితలు వ్రాసి జైలుశిక్ష అనుభవించిన వారిలో ప్రథముడు గరిమెళ్ళ. అయన గేయాలు జాతీయ వీరరసంతో తొణికిస లాడుతూ పాఠక జనాన్ని ఉద్రూత లూగించాయి. 29 ఏళ్ళకే గేయాలు, రచనలు చేశాడు. స్వాతంత్ర్య పోరాటకాలంలో గరిమెళ్ళ గేయాలు బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా ప్రజా హృదయంలోకి శరవేగంగా చొచ్చుకు పోయాయి. స్వరాజ్య గీతాలు, గేయాలు, వ్యాసాలు పదునైన ఛలోక్తులకు ఆయనకు ఆయనే సాటి.గంజాం కలెక్టర్ కార్యాలయంలో గుమస్తా నుండి, విజయనగరం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడుగా, ప్రియాగ్రహారంలో గ్రంథాలయ కార్యదర్శిగా, ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా, ఆచార్య రంగా, వాహిని పత్రికలో సహాయ సంపాదకునిగా, ఆనంద వాణికి సంపాదకునిగా ఏ విధులు నిర్వర్తించినా, నిజాయితీకి నిర్భీతికి నీతికి ప్రతీకగా నిలిచాడు.అయన రాసిన "మా కొద్దీ తెల్ల దొరతనం" .... " అలాగే "దండాలు దండాలు భారత మాత" అనే గీతం కూడా ప్రజలను ఎంతగానో జాగృతం చేసి స్వాతంత్ర్య ఉద్యమంలోకి ఉరికే తెగువను కలగ జేసింది. నిజాయితీకి, నిర్భీతికి గరిమెళ్ళ మారుపేరుగా నిలిచాడు. మాకొద్దీ తెల్ల దొరతనం పాట ఆనాడు ప్రతి తెలుగు వాడి నోటా మారు మోగేది. ఆయనంత ప్రసిద్ధినొందిన జాతీయకవి ఆ రోజుల్లో మరొకరులేరు. గరిమెళ్ళ సత్యనారాయణ శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట తాలుక గోనెపాడు గ్రామంలో 1893 జూలై 14న జన్మించాడు. తల్లి సూరమ్మ, తండ్రి వేంకట నరసింహం. గరిమెళ్ళ ప్రాథమిక విద్య స్వగ్రామమైన ప్రియాగ్రహారంలో సాగింది. విజయ నగరం, మచిలీ పట్నం, రాజమహేంద్ర వరం మొదలైనచోట్ల ఉన్నత చదువులు చదివాడు. బి.ఏ. చేశాక గంజాం కలెక్టర్ కార్యాలయంలో గుమస్తాగా కొంతకాలం పని చేశాడు. ఆ తరువాత విజయ నగరం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా కొంతకాలం పనిచేశాడు. అయన స్వేచ్ఛాప్రియత్వం వల్ల ఎక్కువకాలం ఏ ఉద్యోగమూ చెయ్యలేక పోయాడు.1920 డిసెంబర్?లో కలకత్తాలో జరిగిన కాంగ్రెసు మహాసభలో సహాయ నిరాకరణ తీర్మానం అమోదించ బడింది. ఆ వీరావేశంతో ఉద్యమంలోకి దూకిన గరిమెళ్ళ "మా కొద్దీ తెల్లదొరతనం" పాటను రాశాడు. పాట సత్యాగ్రహులకు గొప్ప తెగువను, ఉత్తేజాన్ని కలిగించింది. ఆనాటి రోజుల్లో రాజమండ్రిలో ఈ పాట నకలు కాపీలు ఒక్కొక్కటి బేడా ( 12 పైసలు) చొప్పున అమ్ముడు పోయేవట. ఆనోటా- ఈనోటా ఈ పాట గురించి ఆనాటి బ్రిటీషు కలెక్టరు బ్రేకన్ చెవినపడి ఆయన గరిమెళ్ళను పిలిపించి పాటను పూర్తిగా పాడమన్నాడట. గరిమెళ్ళ కేవలం రచయితే కాదు, గొప్ప గాయకుడు కూడా అయినందున తన కంచు కంఠంతో ఖంగున పాటలు కూడా పాడగా, గరెమెళ్ళ పాట విన్న బ్రిటీషు కలెక్టరు తెలుగుభాష తనకు రాకపోయి నప్పటికీ, ఈ పాటలో ఎంతటి మహత్తర శక్తి ఉందో, సామాన్య ప్రజల్ని సైతం ఎలా చైతన్య పరచ గలదో నేను ఊగించగల నన్నాడట. ఆ పాటను వ్రాసినందుకు గరిమెళ్ళకు ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష విధించారు. ఆ రోజుల్లో కాంగ్రెసు స్వచ్ఛంద సేవకులు ఖద్దరు దుస్తులు ధరించి, గాంధీటోపి పెట్టుకుని, బారులు తీరి మువ్వన్నెల జెండా ఎగరే వేసుకుంటూ...మాకొద్దీ తెల్లదొరతనం- దేమాకొద్దీ తెల్లదొరతనం అంటూఆకాశం దద్దరిల్లేలా పాడుతూ వీధుల్లో కవాతు చేసేవారట.శిక్షపూర్తి చేసుకుని జైలు నుంచి విడుదల అయిన గరిమెళ్ళ మళ్ళీ ప్రజల మధ్య గొంతెత్తి పాడసాగాడు. ప్రజల్ని ఎంతగానో ఆకట్టుకో సాగాడు. ఇది చూసి ప్రభుత్వాధికారులు భయపడ్డారు. గరిమెళ్ళ బయట వుండటం ప్రభుత్వాధికారులు భయపడ్డారు. గరిమెళ్ళ బయట వుండటం ప్రభుత్వానికి మంచిది కాదని భావించి ఆయనను అరెస్టు చేశారు. కాకినాడ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచారు. మేజిస్ట్రేట్ రెండు సంవత్సరములు కఠిన కారాగార శిక్ష విధించాడు.గరిమెళ్ళ జైలులో వుండగా 1923 జనవరిలో ఆయన తండ్రి చనిపోయాడు. క్షమాపణ చెబితే విడుదల చేస్తామని చెప్పారట. కాని గరిమెళ్ళ క్షమాపణ చెప్పకుండా జైలులోనే ఉన్నాడు. అంతటి దేశభక్తుడు ఆయన.జైలు నుంచి విడుదల కాగానే ప్రజలు ఆయనకు ఎన్నోచోట్ల సన్మానాలు చేశారు. ఆయన జీవితంలో మధుర ఘట్టం ఇదొక్కటే. అప్పులు పెరగడంతో ఉన్న ఆస్తి అమ్మేసి అప్పులు తీర్చాడు. ఉద్యోగం వదిలేశాక కొంతకాలం ప్రియాగ్రహారంలో గ్రంథాలయ కార్యదర్శిగా పనిచేశాడు. శ్రీ శారదా గ్రంథమాల స్థాపించి పద్దెనిమిది పుస్తకాలు అచ్చువేశాడు. అవి అమ్ముడు పోలేదు. ఆయన ఎక్కువగా రాజమండ్రి, విజయవాడ, మద్రాసులకు తిరుగుతూ వుండడంతో, పట్టించు కోక పోవడం వల్ల వాటిని చెదలు తినేశాయి. వాటి వల్ల కూడా కొంత నష్టం వచ్చింది.1921లో గరిమెళ్ళ ' స్వరాజ్య గీతములు ' పుస్తకం వెలువడింది. 1923లో హరిజనుల పాటలు, 1926లో ఖండకావ్యములు, భక్తిగీతాలు, బాలగీతాలు మొదలైన రచనలు వెలువడ్డాయి. గరిమెళ్ళ చాలాసార్లు జైలు శిక్ష అనుభవించాడు. జైలులో వుండగా తమిళ, కన్నడ భాషలు నేర్చుకున్నాడు. తమిళ, కన్నడ గ్రంథాలను తెలుగులోకి అనువ దించాడు. ఆంగ్లంలో కూడా గరిమెళ్ళ కొన్ని రచనలు చేశాడు. ఆంగ్లం నుంచి కొన్ని గ్రంథాలను తెలుగులోకి అనువదించాడు. భోగరాజు పట్టాభిసీతారామయ్య ఆంగ్లంలో వ్రాసిన ' ది ఎకనామిక్ కాంక్వెస్ట్ ఆఫ్ ఇండియా' అనే గ్రంథాన్ని తెలుగులోకి అనువ దించాడు. 1937లో చీనా-జపాన్ అనే పుస్తకాన్ని రచించారు. గరిమెళ్ళ జీవనోపాధి కోసం 1933లో మద్రాసు చేరుకున్నాడు. అక్కడ గృహలక్ష్మి పత్రిక సంపాదకుడుగా ఉద్యోగంలో చేరాడు. కొంతకాలం తరువాత అక్కడ మానివేసి ఆచార్య రంగా, వాహిని పత్రికలో సహాయ సంపాదకుడుగా చేరాడు. కొద్ది రోజులతర్వాత ఆంధ్రప్రభలో చేరాడు. కొంతకాలం ఆనందవాణికి సంపాదకుడుగా పనిచేశాడు. కొంతకాలం ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా జీవనం సాగించాడు.స్వాతంత్ర్యానంతరం పాలకుల వల్ల కూడా గరిమెళ్ళకు చెప్పుకో తగిన సహాయం లభించలేదు. దాంతో కొంతమంది మిత్రులు గరిమెళ్ళను ' మాకొద్దీ నల్ల దొరతనం ' అనే గేయం రాయమని అడిగారట. దేశ భక్తుడు, స్వాతంత్ర్య పిపాసి అయిన గరిమెళ్ళ అందుకు అంగీకరించలేదట. గరిమెళ్ళ పేదరికం అనుభవిస్తున్న రోజుల్లో దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు కొంత సహాయ పడ్డాడు. వావిళ్ళ వేంకటేశ్వర శాస్త్రులు ప్రతినెలా ఆయనకు ఆర్థిక సహాయం చేసేవాడు. వివిధ పత్రికలకు, ఆలిండియా రేడియోకి రచనలు చేసి కొంత గడిస్తున్నా ఆయన అవసరాలకు ఆ డబ్బు చాలలేదు. ఒకవైపు పేదరికం, మరోవైపు అనారోగ్యం ఆయనను బాగా దెబ్బతీశాయి. చివరిదశలో ఒక కన్ను పోయింది. పక్షవాతం వచ్చింది. దిక్కులేని పరిస్థితుల్లో కొంతకాలం యాచన మీద బ్రతికాడు. జీవిత చరమాంక దశలో దుర్భర దారిద్ర్యాన్ని అనుభవించిన గరిమెళ్ళ 1952 డిసెంబర్ 18వ తేదీన స్వగ్రామంలో మరణించాడు. పాలకుల తీరుపై పోరు సాగించిన యోధుడుగా గరిమెళ్ళ చరిత్రలో మిగిలి పోయాడు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

# ఫ్రాన్సెస్కా అల్బనీస్‌పై ఆంక్షలు ఎత్తివేయాలి



పాలస్తీనా భూభాగాల్లో మానవ హక్కుల ఉల్లంఘనలను దర్యాప్తు చేయడానికి ఐక్యరాజ్యసమితి నియమించిన ప్రత్యేక రిపోర్టర్, స్వతంత్ర నిపుణురాలు ఫ్రాన్సెస్కా అల్బనీస్‌పై అమెరికా విదేశాంగ మంత్రి మార్క్ రూబియో ప్రెసిడెన్షియల్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ప్రకారం ఆంక్షలు విధించడం అప్రజాస్వామికం. యునైటెడ్ స్టేట్స్ మరియు ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా రాజకీయ మరియు ఆర్థిక యుద్ధ ప్రచారం నిర్వహిస్తున్నారన్న నెపంతో ఆమెపై ఆంక్షలు విధించడం ఏ రకంగానూ సమంజసం కాదు. ప్రజాస్వామ్యం గురించి అనునిత్యం నీతులు వల్లించే అమెరికా సాక్ష్యాత్తు ఐక్యరాజ్య సమితి స్వతంత్ర నిపుణురాలిపై ఈ రకంగా ఆంక్షలు విధించి విషమ పరిస్థితులకు గురిచేయడం కడు గర్హనీయం. ఒక రకంగా అంతర్జాతీయ సంస్థల ఉద్దేశ్యాలను, లక్ష్యాలను అమెరికా ధ్వంసం చేస్తూ అప్రజాస్వామ్యానికి నిదర్శనంగా నిలుస్తూనే ఉంది అని చెప్పవచ్చు. ఐక్యరాజ్యసమితి కౌన్సిల్‌లోని దేశాలు ఆయుధ నిషేధం విధించాలని, ఇజ్రాయెల్‌తో వాణిజ్య మరియు ఆర్థిక సంబంధాలను తెంచుకోవాలని ఫ్రాన్సెస్కా అల్బనీస్ పిలుపునిచ్చారు. గాజాలో ఇజ్రాయెల్ ప్రవర్తనను జాతి నిర్మూలన చర్యలు మరియు అంతర్జాతీయ చట్ట ఉల్లంఘనలుగా ఆమె అభివర్ణించారు. వృత్తి ఆర్థిక వ్యవస్థ నుండి జాతి విధ్వంసం వరకు అంటూ ఫ్రాన్సెస్కా అల్బనీస్ నివేదికను ప్రచురించారు. 'ఆయుధ తయారీదారుల నుండి ఆర్థిక సంస్థల వరకు 48 మంది కార్పొరేట్ వ్యక్తులను ఇజ్రాయెల్ ప్రభుత్వంతో వారి సహకారం ఆధారంగా లాభాన్ని ఆర్జించారు' అని ఆమె నివేదికలో ఆరోపించారు. దీనిని సహించని అమెరికా అన్యాయంగా ఆమెపై ఆంక్షలు విధించి తన దమననీతిని బట్టబయలు చేసుకోవడం కడు విడ్డూరంగా ఉంది. ఐక్యరాజ్యసమితి వ్యవస్థలో ఫ్రాన్సెస్కా అల్బనీస్‌ని పదవి నుండి తొలగించాలని లక్ష్యంగా పెట్టుకున్న అమెరికా ఒత్తిడి ప్రచారం చిట్టచివరికి విఫలమైన తర్వాత ఈ రకమైన ఆంక్షలు ముందుకు వచ్చాయి అని స్పష్టంగా అర్థం అవుతుంది. ఆమెపై ఇలా అన్యాయంగా ఆంక్షలు విధించడం అంతర్జాతీయ మానవ హక్కుల వ్యవస్థను మరింతగా బలహీనపరుస్తుంది అని చెప్పవచ్చు. స్పెషల్ రిపోర్టర్లపై ఈ రకమైన ఏకపక్ష ఆంక్షలను అమెరికా విధించడం ఏమాత్రం సమంజసం కాదు. ఫ్రాన్సెస్కా అల్బనీస్ ఇప్పుడు ఆస్తుల ఫ్రీజింగ్ మరియు ప్రయాణ ఆంక్షలను ఎదుర్కొనడం బాధాకరం. 'ఈ ఆంక్షలు నన్ను తిరగకుండా నిరోధించవచ్చు. సాధారణంగా నాతో నిమగ్నమయ్యే వ్యక్తులపై ఈ ఆంక్షలు ప్రభావాన్ని చూపిస్తాయి. అమెరికా నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా ఉన్న మానవ హక్కుల పరిరక్షకులకు ప్రమాదకరమైన సంకేతంగా నిలిచింది' అని ఫ్రాన్సెస్కా అల్బనీస్ పేర్కొనడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. అమెరికా తనపై ఆంక్షలు విధించడాన్ని ఫ్రాన్సెస్కా అల్బనీస్ ఖండించి ఈ ఆంక్షల చర్యను 'అపరాధ భావన'గా అభివర్ణించారు. 'శక్తివంతులు శక్తి లేని వారి కోసం మాట్లాడే వారిని శిక్షించడం బలానికి సంకేతం కాదు. అది అపరాధానికి సంకేతం. తనపై అమెరికా విధించిన ఆంక్షలను మాఫియా తరహా బెదిరింపు పద్ధతులను తలపిస్తున్నాయి' అని ఫ్రాన్సెస్కా అల్బనీస్ పేర్కొనడం గమనార్హం. విమర్శకులను శిక్షించే ప్రయత్నంలో భాగంగానే అమెరికా ఈ తరహా ఆంక్షలు విధిస్తూనే ఉంది అని అవగతం అవుతుంది. ప్రపంచ సమస్యలపై నివేదించడానికి ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలి నియమించిన నిపుణులలో ఫ్రాన్సెస్కా అల్బనీస్ ఒకరుగా ఉన్నారు. మానవ హక్కుల మండలి యొక్క ప్రత్యేక విధానాలు అని పిలువబడే దాని కింద ప్రత్యేక రిపోర్టర్లను నియమిస్తారు. కౌన్సిల్ ఆదేశాన్ని నెరవేర్చడంలో స్పెషల్ రిపోర్టర్లు ఒక ముఖ్యమైన పాత్రని పోషిస్తున్నారు. వారు ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కుల సమస్యలను పర్యవేక్షించడానికి మరియు నివేదించడానికి నియమించబడిన స్వతంత్ర నిపుణులుగా కొనసాగుతారు. వారు జెనీవాలోని కౌన్సిల్‌కు మరియు అలాగే న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీకి క్రమం తప్పకుండా నివేదిస్తారు. ఈ నిపుణులు వారి వ్యక్తిగత హోదాలో పనిచేస్తారు. ఫ్రాన్సెస్కా అల్బనీస్ ఒక అంతర్జాతీయ మానవ హక్కుల న్యాయవాది. ఆమె జార్జ్‌టౌన్ విశ్వవిద్యాలయంలోని ఇన్‌స్టిట్యూట్ ఫర్ ది స్టడీ ఆఫ్ ఇంటర్నేషనల్ మైగ్రేషన్‌లో అనుబంధ స్కాలర్ మరియు మధ్యప్రాచ్యంలో నిపుణురాలు. ఆమె ఆక్రమిత పాలస్తీనా భూభాగాల్లో మానవ హక్కులపై ఐక్యరాజ్యసమితి ప్రత్యేక నిపుణురాలుగా కొనసాగుతున్నారు. 2023 అక్టోబర్‌లో గాజాలో యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి ఆమె ఇజ్రాయెల్ యుద్ధ చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ శాంతి కోసం కృషి చేస్తూనే ఉన్నారు. గాజా ప్రాంతంలో పాలస్తీనియన్లపై ఇజ్రాయెల్ నిరాటకంగా కొనసాగిస్తున్న యుద్ధాన్ని 'జాతిహత్య'గా ఫ్రాన్సెస్కా అల్బనీస్ అభివర్ణించారు. ఇజ్రాయెల్ నిరాటకంగా కొనసాగిస్తున్న యుద్ధోన్మాదాన్ని 'ఆధునిక చరిత్రలో అత్యంత క్రూరమైన మారణహోమాలలో ఒకటి' అని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలిని ఉద్దేశించి ఆమె పేర్కొనడం గమనార్హం. 'తనపై అమెరికా ఆంక్షలు అన్యాయాన్ని తలపిస్తున్నాయి. అన్యాయాలకు వ్యతిరేకంగా కలిసి ఉద్యమిద్దాం. అంతర్జాతీయ పరిశీలకులు గాజా లోపల సంక్షోభంపై దృష్టి పెట్టాలి. అందరి దృష్టి గాజా పైనే ఉండాలి. అక్కడ పిల్లలు తమ తల్లుల చేతుల్లో ఆకలితో చనిపోతున్నారు. వారి తండ్రులు మరియు తోబుట్టువులు ఆహారం కోసం వెతుకుతూ బాంబులతో ముక్కలు ముక్కలుగా చిదిమివేయబడ్డారు. నేను మాట్లాడుతుండగా గాజాలో ప్రజలు పిట్టల్లా చనిపోతూనే ఉన్నారు. ఇది చాలా బాధాకరం. ఐక్యరాజ్యసమితి పూర్తిగా జోక్యం చేసుకోలేకపోతోంది' అని ఫ్రాన్సెస్కా అల్బనీస్ ఆవేదనను వ్యక్తీకరించడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. తక్షణమే ఈ మారణకాండపై అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు ( ఐ.సి.సి ) విచారణ జరపాలి అని ఆమె నినదిస్తూనే ఉన్నారు. ఇజ్రాయిల్ యుద్ధ నేరాలపై ఐ.సి.సి ప్రాసిక్యూషన్లకు అడ్డుకునేందుకే ఈ ఆంక్షలని విధిస్తున్నారు అని చాలా స్పష్టంగా అర్థమవుతూనే ఉంది. ఇకనైనను ఇజ్రాయిల్ పాలస్తీనాలో యుద్ధ విరమణ దిశగా అడుగులు వేయాల్సిన అవసరం తప్పకుండా ఉంది. అంతర్జాతీయ సంస్థలు నియమించిన వ్యక్తులపై దాడులు, ఆంక్షలు మరియు బెదిరింపులను నియంత్రించాల్సిన అవసరం తప్పకుండా ఉంది. శాంతి కోసం కృషి చేస్తున్న ఫ్రాన్సెస్కా అల్బనీస్‌పై ఆంక్షలు విధించడం పట్ల ప్రపంచవ్యాప్తంగా ఆందోళన వ్యక్తం అవుతూనే ఉంది. ఆంక్షలు ప్రమాదకరమైన ప్రమాణాలను నెలకొల్పుతాయని ఐక్యరాజ్య సమితి నిపుణులు హెచ్చరిస్తూనే ఉన్నారు. ప్రత్యేక రిపోర్టర్, స్వతంత్ర నిపుణురాలు ఫ్రాన్సిస్కా అల్బనీస్‌పై అమెరికా ఆంక్షలను వెనక్కి తీసుకోవాలని ఐక్యరాజ్యసమితి సహా అనేక సంస్థలు డిమాండ్ చేస్తూనే ఉన్నాయి. అంతిమంగా ఫ్రాన్సిస్కా అల్బనీస్‌పై తక్షణమే ఆంక్షలను ఎత్తివేయాల్సిన అవసరం తప్పకుండా ఉంది. ఈ దిశగా ప్రగతిశీల ప్రజాస్వామ్య శక్తులు ఉద్యమించాల్సిన అవసరం తప్పకుండా ఉంది.

**- జె.జె.సి.పి. బాబూరావురీసెర్చ్ స్కాలర్**

## బోస్ స్ఫూర్తి...

# బోసాన్ కాంతి



శాస్త్ర జ్ఞానంలో కొందరి పేర్లు శాశ్వతంగా ప్రకాశిస్తుంటాయి. విజ్ఞానాన్ని హృదయంతో ప్రేమించి, సమాజానికి అంకితం చేసిన వ్యక్తుల కీర్తి కాలానికి పరిమితం కాజాలదు. అలాంటి అరుదైన మేధావుల్లో శతేంద్రనాథ్ బోస్ పేరు భారత దేశానికి గర్వంగా నిలుస్తుంది. 1894 జూలై 11న బెంగాల్‌లో జన్మించిన బోస్, భౌతిక శాస్త్ర రంగంలో ఒక మహత్తర విప్లవానికి బాటలు వేసిన వ్యక్తి. ఆయన పేరుతోనే "బోసాన్" అనే కణానికి నామకరణం జరగడం, ప్రపంచ శాస్త్రీయ పురోగతిలో భారత దేశం తన ముద్ర వేసిన ఘట్టంగా నిలిచింది.లకత్తాలో విద్యాభ్యాసాన్ని పూర్తిచేసిన బోస్, చిన్న వయస్సులోనే గణిత శాస్త్రం, భౌతిక శాస్త్రం పట్ల తన లోతైన అవగాహనతో విశేష గుర్తింపు పొందారు. అణు, రేణు స్థాయిలో కణాల ప్రవర్తనపై ఆయన చేసిన పరిశోధనలు భౌతిక శాస్త్రానికి కొత్త దారులు చూపించాయి. 1924లో గ్యాస్ కణాల ప్రవర్తనపై రాసిన తన పరిశోధనా పత్రాన్ని బోస్ ఐన్‌స్టీన్‌కు పంపారు. ఐన్‌స్టీన్ ఆ పత్రానికి తన గణిత సిద్ధాంతాన్ని జోడించి, "బోస్-ఐన్‌స్టీన్ గణిత సిద్ధాంతం"గా ప్రచురించారు. అది ఆవిష్కరణాత్మకమైన క్వాంటం సిద్ధాంతాల ప్రాతిపదికగా మారింది.ఈ గణిత సిద్ధాంతంలో ప్రతిపాదించిన విశిష్ట కణాలకు బోస్‌ను స్మరించేందుకు "బోసాన్‌లు" అనే పేరు పెట్టారు. ఇవి %అ్‌వస్త్రవతీ ంజూఅఅ% కలిగిన కణాలు ం భౌతిక శాస్త్రంలోని నాలుగు మూల శక్తుల పరస్పర చర్యలకు బాధ్యత వహిస్తాయి. ఫోటాన్, గ్లూయాన్, డబ్ల్యూ, జెడ్, హిగ్స్ బోసాన్ వంటి కణాల ఉనికి, ప్రవర్తనల భౌతికతకు బోస్ సిద్ధాంతమే మూలాధారం. ఇవి ఫెర్మియన్‌లకు విరుద్ధంగా, ఒకే శక్తి స్థాయిలో అనేక బోసాన్‌లు ఒకే సారి ఉండగలవు. ఇది "బోస్-ఐన్‌స్టీన్ కండెన్సేట్" అనే విప్లవాత్మక భావనకు ఆధారం.శతేంద్రనాథ్ బోస్ విద్యావేత్తగా మాత్రమే కాకుండా, స్ఫూర్తిదాయక ఉపాధ్యాయుడిగా, దేశానికి అంకితమైన శిక్షణా దాతగా జీవించారు. ఆయన అధ్యాపక జీవితంలో అనేక మంది యువ శాస్త్రవేత్తల జీవితాల్లో వెలుగులు నింపారు. గణిత సూత్రాలను మాత్రమే కాకుండా, భౌతిక తత్వాన్ని సుస్పష్టంగా అధ్యయనం చేసి విజ్ఞానాన్ని ప్రజలకు చేరువ చేశారు. భారత ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి పద్మ విభూషణ్‌తో సత్కరించినప్పటికీ, నోబెల్ బహుమతి మాత్రం ఆయనకు లభించలేదు. అయినా ప్రపంచ శాస్త్రీయ సమాజం ఆయన మేధస్సుకు అంగీకారంగా నమస్సులు అర్పిస్తోంది.2012లో హిగ్స్ బోసాన్‌ను సెర్న్‌లోని లార్జ్ హాడ్రాన్ కొలైడర్‌లో కనుగొనడం ద్వారా బోస్ సిద్ధాంతాల ప్రామాణికత మరింత బలపడింది. దీనివల్ల "స్టాండర్డ్ మోడల్"గా పిలువబడే ఆధునిక భౌతిక శాస్త్ర నిర్మాణం పటిష్టమైంది. శతాబ్దాల తర్వాత కూడా బోస్ సిద్ధాంతాలు నేటి శాస్త్రీయ ప్రయోగాలకు మార్గ నిర్దేశకంగా నిలవడం ఆయన విజ్ఞాన పరిపక్వతకు ప్రతీక.శతేంద్రనాథ్ బోస్ జీవితం ం దేశభక్తి, విజ్ఞాన పిపాస, వినయ శీలత, సమర్పణ ం అనే నాలుగు మూల స్తంభాలపై నిలబడిన జీవన శిఖరం. ఆయన జీవిత విశిష్టత విద్యార్థులకు, యువ శాస్త్రవేత్తలకు ప్రేరణ. జూలై 11ను కేవలం ఆయన జయంతిగా కాక, భారత శాస్త్ర విజ్ఞానానికి వెలుగు ప్రసాదించిన గొప్ప దినంగా భావించాలి. ఎందుకంటే, భౌతికశాస్త్ర విశ్వంలో "బోస్" అనే నామం శాశ్వతంగా ప్రకాశించేందుకు పునాది వేసినవారు ఆయనే.

# మానవుల జన్యువులతో 98 శాతం పోలిన చింపాంజీలు

(14 జూలై "ప్రపంచ చింపాంజీల దినం" సందర్భంగా)

**మానవజాతితో 98 శాతం వరకు అత్యంత సమీప పోలికలతో జన్యువులను కలిగి ఉంటాయి చింపాంజీలు. కేంద్ర ఆఫ్రికా దేశాల్లో అధికంగా కనిపించే చింపాంజీలు వన్య ప్రాణులుగా అడవుల్లో నివసిస్తూ ఉంటాయి. చింపాంజీలను అధ్యయనం చేయడానికి, పరిశోధనలు చేయడానికి తన జీవితాన్ని ఆసాంతం అర్పించిన డా జానె గుడ్‌ఆల్ అనే వనిత చింపాంజీల ఉనికి, జీవనశైలి పట్ల చేసిన కృషి అనన్య సామాన్యం. 65 ఏండ్ల క్రితం 14 జూలై 1960 రోజున టాంజానియాలోని గోంబె నేషనల్ పార్కులోకి ప్రవేశించి తన పరిశోధనలను ప్రారంభించింది. అడవుల్లో చింపాంజీల ప్రవర్తన, సమూహాల మధ్య సమన్వయ సహకారం, ఆ అరుదైన జంతువుల జీవన సరళి, వాటిని కాపాడవలసిన అవసరం పట్ల అవగాహన కల్పించడానికి జానె చేసిన సాధన వెలకట్టలేనిది. డా: జానె గుడ్‌ఆల్ చేసిన కృషిని గుర్తించిన అంతర్జాతీయ సమాజం ప్రతి ఏట 14 జూలై రోజున "ప్రపంచ చింపాంజీల దినం" పాటించడం ఆనవాయితీగా మారింది.**



అంతరించే జాతుల జాబితాలో చింపాంజీలు:

ప్రపంచవ్యాప్తంగా చింపాంజీల సంఖ్య పరిమితంగా ఉండడమే కాకుండా క్రమంగా తగ్గడం గమనించబడింది. అందువల్లనే చింపాంజీలను అంతరించే జాతుల జాబితాలోకి చేర్చడం జరిగింది. నేడు ప్రపంచ దేశాల్లో 1.7 నుంచి 3.0 లక్షల వరకు చింపాంజీలు ఉండవచ్చని అంచనా. వీటి సంఖ్య సాలీనా 3,000 వరకు తగ్గడం జరుగుతున్నాయి. ఇలా క్రమంగా తగ్గడానికి కారణాలుగా అక్రమ రవాణా, వేట, అడవుల నరికివేత, అక్రమ వ్యాపారం, ఆవాసాల కొరత, కార్చిచ్చులు, అక్రమంగా సాధు జంతువులుగా పెంచుకోవడం, పలు రకాల వ్యాధులకు గురికావడం లాంటివి పేర్కొనబడినవి. సగటున 50 ఏండ్ల వరకు బతక గలిగే చింపాంజీలు అడవుల్లో దాదాపు 12 నుండి 150 వరకు గుంపులు, గుంపులుగా సహజీవనం చేస్తుంటాయి. చింపాంజీలు అడవుల్లో పండ్లు, ఆకులు, చెట్ల ఇతర భాగాలను తనడమే కాకుండా క్రిమికీటకాలు, పక్షులు, గుడ్లు, ఇతర చిన్న చిన్న జంతువులను కూడా తింటూ సర్వభక్షకులుగా వర్గీకరించబడ్డాయి.

మానవుల డిఎన్ఏ జన్యువులతో 98 శాతం పోలి ఉన్న మన అత్యంత సమీప బంధువులు చింపాంజీలు మాత్రమే అని గమనించి వాటిని కాపాడుకోవడానికి అడవులను కాపాడడం, అతిక్రమించి వేట లేదా రవాణాను కట్టడి చేయడం, వాటికి వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవడం, వాటి ఆవాసాలను కాపాడడం, కార్చిచ్చులు రాకుండా చూడడం లాంటి చర్యలు తీసుకొని అంతరించకుండా రాబోయే తరాలకు అనేక లక్షల చింపాంజీల జాతిని బహుకరిస్తూ, అతి ముఖ్యమైన జీవ వైవిధ్యాన్ని కాపాడుకుందాం.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

# నటనకు ప్రత్యేక కోటను కట్టిన కోట

తెలుగు సినిమా చరిత్రలో కొంతమంది నటులు తమ అభినయ పటిమతో, ప్రత్యేక శైలితో, పాత్రలకు ఊపిరి పోసే నైపుణ్యంతో శాశ్వత గుర్తింపు పొందారు. అలాంటి నటుల్లో కోట శ్రీనివాసరావు అగ్రగణ్యులు. మూడు దశాబ్దాలుగా తెలుగు చిత్రసీమలో విలన్, క్యారెక్టర్ ఆర్టిస్ట్, హాస్య నటుడు, నాయక పాత్రలలోనూ తనదైన ముద్ర వేసిన అద్భుత నటనా శిరోమణి ఆయన.



750కి పైగా చిత్రాల్లో విభిన్నమైన పాత్రలతో తెలుగు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన కోట, తాపత్రయంగా కాక తపస్సుగా నటనను అర్థం చేసుకుని, ఆరాధించి, ప్రతి పాత్ర లోనూ కొత్త ప్రయోగాలు చేసి, నటనకు ఒక కోటను కట్టిన వారు.

కోట శ్రీనివాసరావు 1942 జూలై 10న కృష్ణా జిల్లాలోని కంకిపాడు గ్రామంలో జన్మించారు. చిన్నతనం లోనే నాటకాల పట్ల ఆసక్తితో రంగస్థలంపై నటనను అభ్యసించారు. ఉద్యోగంగా స్టేట్ బ్యాంకులో పని చేసిన ఆయన, నటన పట్ల ఉన్న వ్యామోహం వదలకుండా, రాత్రిపూట నాటకాలకు, స్వతంత్ర




ప్రదర్శనలకు ప్రాధాన్యం ఇచ్చారు. ఈ రంగస్థల అనుభవమే ఆయనను వెండితెరపై అజరామర నటుడిగా మలిచింది.

తెలుగు సినిమా రంగంలోకి ఆయన ప్రవేశం 1978లో 'ప్రాణం ఖరీదు' చిత్రంతో జరిగింది. మొదట చిన్న చిన్న పాత్రలతో ప్రారంభమైన ఆయన ప్రస్థానం, 1985లో 'ప్రతిఘటన' చిత్రంలోని నికృష్టమైన విలన్ పాత్రతో మలుపు తిరిగింది. అప్పటి నుంచి ఆయన నటించిన ప్రతి చిత్రంలో ప్రత్యేకత, ప్రజ్ఞ స్పష్టంగా కనిపించాయి.

కోట నటనలో నాటకీయతకు, సహజత్వానికి మధ్య సుమధుర సమతుల్యత ఉంటుంది. ఆయన సంభాషణ పఠనం... స్పష్టతతో, భావ వ్యక్తీకరణలో, పటుత్వంతో శ్రోతలను తడబడేలా చేస్తుంది. హాస్యానికి కొత్త ఉప మానం ఇచ్చిన ఆయన, బాబు మోహన్‌తో చేసిన ద్వి పాత్రలలో పలు సినిమాలు నవ రసాలకు ఊత మిచ్చాయి. కామెడీ, క్రూరత, కుయుక్తి, సమవేదన %-% అన్ని భావాలను ఆయన అత్యద్భుతంగా పోషించ గలిగిన మేటి నటులు.

'ఆహా నా పెళ్లంట!', 'ఖైదీ నంబర్ 786', 'శివ', 'యమలీల', 'మనీ', 'గాయం', 'బొమ్మరిల్లు', 'అతడు', 'లీడర్', 'అత్తారింటికి దారేది', 'రక్త చరిత్ర' వంటి ఎన్నో చిత్రాలలో ఆయన నటన



ప్రేక్షకుల మదిలో నిలిచి పోయింది. ఒక్కో పాత్ర ఒకో కోణాన్ని, ఒక్కడే చేయగల నైపుణ్యాన్ని సూచించాయి.

కోట రాజకీయ ప్రస్థానమూ ప్రశంసనీయమే. 1999లో భారతీయ జనతా పార్టీ తరఫున విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ప్రభుత్వ విప్‌గాను పనిచేశారు. సినిమా ద్వారా వచ్చిన లోక జ్ఞానం ఆయనను ప్రజా జీవితం లోనూ సేవాకర్తగా నిలిపింది.



అయితే తరువాత రాజకీయాల నుండి నిష్క్రమించారు.

సినీ రంగంలో చేసిన సేవలకు గాను ఆయనకు ఎన్నో గౌరవాలు, పురస్కారాలు లభించాయి. 2015లో భారత ప్రభుత్వం ఆయనకు 'పద్మశ్రీ' పురస్కారాన్ని ప్రకటించింది. తొమ్మిది నంది అవార్డులతో పాటు, %హా××హీూ% అవార్డు, ఇతర రాష్ట్రస్థాయి గౌరవాలు కూడా పొందారు. తెలంగాణ ప్రభుత్వం ఆయనకు 'రఘుపతి వెంకయ్య అవార్డు' ప్రకటించి సత్కరించింది.

అయితే 2025 జూలై 13న కోట శ్రీనివాసరావు అనారోగ్య కారణాలతో తుదిశ్వాస విడిచారు. 83 ఏళ్ల వయసులో తెలుగు సినీ ప్రేక్షకులు ఓ విలక్షణ నటుడిని కోల్పోయారు. ఆయన మరణం తెలుగు చిత్రసీమకు తీరని లోటు.

కోట చేసిన ప్రతి పాత్ర, ప్రతి సంభాషణ, ప్రతి హావ భావం %-% ఇవన్నీ నటనకే నిధులు. ఆయన పాత్రల జ్ఞాపకాలు తెలుగువాళ్ల భావజాలంలో చిరకాలం నిలిచి ఉంటాయి. అభినయ పాఠశాలలకే ఆదర్శంగా నిలిచే నటనామూర్తి కోట శ్రీనివాసరావు జీవితం, వారసత్వం భారతీయ నటనకే ఒక విలువైన అధ్యాయం.

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్**
**కాలమిస్ట్...**
**9440595494**

# సినీ సంగీత స్వర సారథి: ఎం. ఎస్. వి

## ఎం. ఎస్. విశ్వనాథన్ వర్ధంతి



ఎం. ఎస్. విశ్వనాథన్... ఈ పేరు వినగానే మనసు లోతుల్లో మధురమైన బాణీల ఘుమఘుమలు అనిపిస్తాయి. శ్రవణానందానికి నూతన నిర్వచనంగా నిలిచిన ఈ మహానుభావుడు దక్షిణాది సినీ సంగీతాన్ని రూపుదిద్దిన శిల్పి. మెలోడి మాంత్రికుడు, సంగీత విప్లవకారుడు, తరం తరాల వినోదానుభూతికి మూలస్తంభం. ఆయన సృష్టించిన స్వరకళ, సంగీతశైలీ, అభినవ ప్రయోగాలు భారతీయ చిత్రసంగీత చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోయాయి. ఎం. ఎస్. విశ్వనాథన్ ఒక యుగానికే ప్రతీక. ఆయన సంగీతంలో ప్రాణం ఉంది, అనురాగం ఉంది, ఆధ్యాత్మికత ఉంది, జీవన మాధుర్యం ఉంది. పాతతరానికి ప్రేరణగా, కొత్త తరానికి పాఠశాలగా నిలిచే ఈ మహా సంగీతమూర్తి పేరు, పాటలతో పాటు సంగీత చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తారు.

1928 జూన్ 24న కేరళలోని పలక్కాడ్ జిల్లా ఎలప్పుల్లి గ్రామంలో జన్మించిన మనయంగట్ సుబ్రమణియన్ విశ్వనాథన్ బాల్యం ఎన్నో కష్టాలతో నిండి ఉంది. తల్లిదండ్రులను చిన్న వయస్సులోనే కోల్పోయిన ఆయన, జీవిత పోరాటంలో నిలబడటానికి సంగీతానికే ఆశ్రయ మయ్యారు. బంధువు రుక్మిణి అమ్మాళ్ వద్ద మొదటి సారిగా సంగీత పాఠాలు ప్రారంభించి, తరువాత నీలకంఠ భాగవతార్ వద్ద శాస్త్రీయ సంగీతంలో శిక్షణ పొందారు. జీవనోపాధి కోసం నాటక మండళ్లలో వాయిద్యాలు వాయిస్తూ, సంగీత నైపుణ్యాన్ని పెంపొందించు కున్నారు.

మద్రాసులో సినీ రంగ ప్రవేశానికి ప్రయత్నిస్తూ మొదట నేపథ్య సంగీత కారుడిగా, చిన్నచిన్న పాత్రలతో సినీ పరిశ్రమలో అడుగులు వేశారు. ఆ సమయంలో టి. కె. రామమూర్తితో పరిచయం ఏర్పడి, వారిద్దరూ కలిసి 'విశ్వనాథన్-రామమూర్తి' కాంబినేషన్‌గా పలు విజయవంతమైన చిత్రాలకు సంగీతం అందించారు. 'పణం' అనే తమిళ చిత్రం ద్వారా ఈ ద్వయం సంగీత దర్శకులుగా అరంగేట్రం చేసి, ఆ తరువాత పాసమలర్, కర్ణన్, సావాలె సమాలి, తిలానా మోహనాం బాల్ వంటి అనేక చిత్రాలతో తమిళ సినిమా సంగీతాన్ని కొత్త దిశగా నడిపించారు. 1965 నాటికి వీరి భాగస్వామ్యం ముగిసిన తరువాత ఎం. ఎస్. వి స్వతంత్ర సంగీత దర్శకుడిగా తన అసమాన ప్రతిభను మరింత విస్తృతంగా చాటారు.

తమిళం, తెలుగు, కన్నడ, మళయాళం, హిందీ భాషలలో 1200కి పైగా చిత్రాలకు సంగీతం అందించిన ఆయన, దక్షిణాది సినీ సంగీత ప్రపంచంలో అత్యుత్తమ స్థానం ఏర్పరచు కున్నారు. ఆయన స్వర సృష్టిలో మెలొడీ ప్రధానాంశంగా నిలిచి, శాస్త్రీయ సంగీతాన్ని పాశ్చాత్య సంగీత శైలులతో కలిపి వినూత్న సంగీత భాష్యం సమర్పించారు. జానపద వాడకం, పాశ్చాత్య హార్మోనీ, గజల్ స్ఫూర్తులు, జాజ్ తాల పాటులు, క్లాసికల్ మూల గానాలు అన్నింటినీ సమర్థవంతంగా సమన్వయ పరిచారు. ఆయన పాటలు వినటానికి మధురంగా, పాడటానికి సులభంగా ఉండేవి. స్వరాలలో భావం, బాణీలో భావోద్వేగం, వాయిద్య విన్యాసంలో విభిన్నత, మిక్సింగ్‌లో నిష్ణాతత %-% ఇవన్నీ ఆయన సంగీతంలో చక్కగా లీనమై ఉండేవి.

తెలుగు చిత్రాల్లో ఆయన ప్రత్యేక స్థానం సంపాదించారు. ఎన్టీఆర్, ఏఎన్నార్, కృష్ణ, శోభన్ బాబు, చిరంజీవి వంటి నటుల చిత్రాలకు సంగీత మందించి 'నన్ను దోచుకుందువటే', 'కన్నుల్లో నీ రూపమే', 'ఎంత బాగుంది', 'స్వర్ణ కమలం' వంటి చిరస్మరణీయ గీతాలను శ్రోతలకు అందించారు. ఆయన పాటలకు పి. బి. శ్రీనివాస్, ఎస్. జానకి, ఎస్. పి. బాల సుబ్రహ్మణ్యం, వాణీ జయరామ్ వంటి గాయకుల గొంతులు అద్భుతమైన జీవం నింపాయి.

సంగీత దర్శకుడిగా కాకుండా నటుడి గానూ ఎం. ఎస్. వి పలు తమిళ చిత్రాలలో కనిపించారు. ఆయన సహజ నటన ప్రేక్షకులను ఆకట్టుకుంది. సినీ సంగీత రంగంలో ఆయన దశాబ్దాల పాటు నిలిచిన సాధికార ప్రస్థానానికి అనేక అవార్డులు, బిరుదులు ప్రతిఫలంగా లభించాయి. తమిళనాడు ప్రభుత్వ కళైమామణి అవార్డు, తెలుగు నంది అవార్డు, మెల్లిసై చక్రవర్తి అనే ప్రజాప్రదత్త బిరుదు ఆయన ప్రతిష్ఠను ప్రతిబింబించాయి.

2015 జూలై 14న ఎం. ఎస్. విశ్వనాథన్ తన తుదిశ్వాస విడిచారు. ఆయన మరణం భారతీయ సినీ సంగీతానికి తీరని లోటుగా భావించ బడింది. అయినా ఆయన స్వర సృష్టి శాశ్వతంగా శ్రోతల మనసుల్లో నిలిచి ఉంది. ప్రతిసారి ఆయన పాట వింటే ఓ తరం సంగీతాన్ని తిరిగి ఆస్వాదించిన అనుభూతి కలుగుతుంది. ఎం. ఎస్. వి సంగీతంలో ఉంది శ్రమ, శ్రద్ధ, శాస్త్రీయత, శ్రావ్యత, శృంగారత. ఆయన పాటలు ఆనందాన్ని పలికించ గలవు, అర్థవంతమైన వేదనను వ్యక్తపరచ గలవు, భావోద్వేగాల తేలికపాటి వేదికగా నిలవ గలవు.

ఎం. ఎస్. విశ్వనాథన్ ఒక సంగీత దిగ్గజం మాత్రమే కాదు %-% ఒక సంగీత సంస్కృతి. తెలుగు, తమిళ చిత్ర సీమలకు ఆయన అందించిన సంగీత సేవ అజరామరం. ఆయన సంగీతం భవిష్య తరాలకు మార్గదర్శిగా నిలుస్తుంది. సంగీతమంటే ఏమిటో తెలుసు కోవాలంటే, ఎం. ఎస్. వి పాటలు వినాలి. అవే నిజమైన శ్రవణానందానికి మార్గం. అవే మెలొడీకి నిజమైన నిర్వచనం.

**రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్...**
**9440595494**

# అధికారుల నిర్లక్ష్యం - రైల్వే పట్టాలపై ప్రమాదాలు

అధికారుల మొద్దు నిద్ర, నిర్వహణా లోపాల వలన రైల్వే ట్రాక్‌లపై భద్రతాపరమైన ఆందోళనలు ఇంకా కొనసాగుతున్నాయి. ఇందులో ప్రభుత్వాలను తప్పు పట్టడానికి ఎటువంటి ఆస్కారం లేదు. 2025 జూలై 8న కడలూర్ జిల్లాలోని సెమ్మన్‌కుప్పం వద్ద జరిగిన ఘోర రైలు ప్రమాదం ఈ వాస్తవాన్ని మరోసారి స్పష్టం చేసింది. వేగంగా వస్తున్న విలుప్పురం-మైలాడుతురై ప్యాసింజర్ రైలు ప్రైవేటు పాఠశాల వ్యాన్‌ను ఢీకొట్టడంతో ముగ్గురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. ఈ హృదయ విదారక ఘటన రైల్వే భద్రత, మానవ తప్పిదాలు, మౌలిక సదుపాయాలు, వ్యవస్థాపరమైన లోపాలపై అనేక ప్రశ్నలను లేవనెత్తింది.



కడలూర్ విషాదం - కారణాలు, ప్రశ్నలు:
కడలూర్ జిల్లాలోని సెమ్మన్‌కుప్పంలోని రైల్వే లెవెల్ క్రాసింగ్ గేట్ నెం.170 వద్ద 2025 జూలై 8న ఉదయం 7:45 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ గేటు మానవులచే ఆపరేట్ చేయబడే నాన్-ఇంటర్‌లాక్డ్ గేటు. ప్రైవేట్ స్కూల్ వ్యాన్ రైలు పట్టాలు దాటుతుండగా, విలుప్పురం-మైలాడుతురై ప్యాసింజర్ రైలు (నం. 56813) ఢీకొంది. ఈ దుర్ఘటనలో ముగ్గురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోగా, వ్యాన్ డ్రైవర్ శంకర్ గాయపడ్డారు. సహాయం చేయడానికి వచ్చిన స్థానిక వ్యక్తి విద్యుత్ షాక్‌కు గురై ఆసుపత్రి పాలయ్యారు. ఈ సంఘటనకు దారితీసిన అంశాలపై విభిన్న వాదనలు వెలువడ్డాయి. ప్రత్యక్ష సాక్షులు, గాయపడిన విద్యార్థి విశ్వేష్, వ్యాన్ డ్రైవర్ శంకర్ రైల్వే గేటు తెరిచే ఉందని, రైలు హారన్ వినిపించలేదని ఆరోపించారు. గేట్‌కీపర్ పంకజ్ శర్మ డ్యూటీలో నిద్రిస్తున్నాడని, గేటు మూయడంలో విఫలమయ్యాడని వారు పేర్కొన్నారు. అయితే దక్షిణ రైల్వే మొదట గేట్‌కీపర్ గేటు మూసివేయడానికి ప్రయత్నించాడని, వ్యాన్ డ్రైవర్ పట్టుబట్టడంతో గేటు తెరిచాడని పేర్కొంది. ఇది నిబంధనలకు విరుద్ధమని కూడా వివరించింది. ఈ క్రాసింగ్ "నాన్-ఇంటర్‌లాక్డ్ గేట్" అని, అంటే మాన్యువల్ ఆపరేషన్ అని కూడా ప్రస్తావించింది. కొంతమంది గేట్‌కీపర్‌కు తమిళం రాకపోవడం కూడా ఒక కారణమని ఆరోపించారు, స్థానిక భాష మాట్లాడే వారిని ఇలాంటి కీలక స్థానాల్లో నియమించాలని కోరుతున్నారు. అంతేకాకుండా రైల్వే నిధులు మంజూరు చేసినప్పటికీ, అండర్‌పాస్ నిర్మాణానికి కడలూర్ జిల్లా యంత్రాంగం నుండి ఒక సంవత్సరంగా అనుమతి లభించలేదని దక్షిణ రైల్వే పేర్కొంది. ఈ సంఘటనకు మానవ తప్పిదాలు, భద్రతా ప్రోటోకాల్‌ల ఉల్లంఘన, మౌలిక సదుపాయాల లోపాలు, పాఠశాల రవాణా పర్యవేక్షణ లోపాలు వంటివి దోహదపడ్డాయి.

రైల్వే భద్రతలో కొనసాగుతున్న లోపాలు:
గతంలో కూడా ఇలాంటి ప్రమాదాలు జరిగాయి. 2014 జూలై 24న తెలంగాణలోని మెదక్ జిల్లాలోని మసాయిపేట్ వద్ద మానవ రహిత లెవెల్ క్రాసింగ్ వద్ద పాఠశాల బస్సు-రైలు ఢీకొని 16 మంది విద్యార్థులు మరణించిన సంఘటన మనకు తెలిసిందే. కడలూర్ ఘటన మానవ నిర్లక్ష్యానికి, భద్రతా లోపాలకు అద్దం పడుతోంది. భారతీయ రైల్వేలు నిరంతరం ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ లెవెల్ క్రాసింగ్ భద్రతకు సంబంధించి కొన్ని కీలకమైన లోపాలు ఇంకా ఉన్నాయి. మానవ అప్రమత్తతపై అధిక ఆధారపడటం ప్రధాన సమస్య. మనుషులు ఆపరేట్ చేసే గేట్ల వద్ద అలసట, నిర్లక్ష్యం, సరైన శిక్షణ లేకపోవడం వంటివి ప్రమాదాలకు దారితీస్తాయి. లెవెల్ క్రాసింగ్‌ల తొలగింపులో మందగమనం మరొక సమస్య. బ్రాడ్ గేజ్ మార్గాల నుండి మానవ రహిత క్రాసింగ్‌లు చాలా వరకు తొలగించబడినప్పటికీ రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, రైల్వే అండర్ బ్రిడ్జిల నిర్మాణం, భూసేకరణ, అంతర్-విభాగ సమన్వయ సమస్యల కారణంగా నెమ్మదిగా సాగుతోంది. కడలూర్ వంటి అనేక గేట్లు "నాన్-ఇంటర్‌లాక్డ్" గా ఉన్నాయి. అంటే గేట్ ఆపరేషన్ రైలు సిగ్నలింగ్ సిస్టమ్‌తో ఎలక్ట్రానిక్‌గా అనుసంధానించబడదు. దీనివల్ల గేట్ పూర్తిగా మూసివేయబడక ముందే రైలుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వబడే అవకాశం ఉంది. నిర్లక్ష్యంపై పర్యవేక్షణ లోపం, కమ్యూనికేషన్ సమస్యలు కూడా ప్రమాదాలకు దారితీస్తున్నాయి. కవచ్ (ఆటోమేటిక్ ట్రైన్ ప్రొటెక్షన్ సిస్టమ్) వంటి సాంకేతికతలు అమలు చేయబడుతున్నప్పటికీ వాటి విస్తృత విస్తరణ ఇంకా పూర్తి స్థాయిలో జరగలేదు.

భవిష్యత్తుకు మార్గం - సమగ్ర కార్యాచరణ ప్రణాళిక:
ఇలాంటి ప్రమాదాలను నివారించడానికి ఒక బహుముఖ వ్యూహం అవసరం. సాంకేతికత, మౌలిక సదుపాయాలు, మానవ వనరుల అభివృద్ధి, ప్రజలలో అవగాహనపై దృష్టి సారించాలి.

తక్షణ, స్వల్పకాలిక చర్యలు (0-6 నెలలు):
నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందిని వెంటనే సస్పెండ్ చేసి, వేగవంతమైన, పారదర్శకమైన విచారణలు చేపట్టాలి. దేశవ్యాప్తంగా అన్ని మానవ సహిత లెవెల్ క్రాసింగ్‌లపై సమగ్ర భద్రతా తనిఖీలు నిర్వహించాలి. ప్రత్యేకించి అధిక ప్రమాదం ఉన్న ప్రాంతాలలో సీసీటీవీలను అమర్చడాన్ని వేగవంతం చేయాలి. వాయిస్ లాగర్ సిస్టమ్ పనితీరును తనిఖీ చేసి, గేట్‌కీపర్‌లు, పర్యవేక్షక సిబ్బంది అందరికీ తక్షణ రిఫ్రెషర్ శిక్షణ ఇవ్వాలి. పెండింగ్‌లో ఉన్న ఓవర్ బ్రిడ్జిలు, అండర్ బ్రిడ్జిల ప్రాజెక్టులకు అనుమతులు వేగవంతం చేయడానికి స్థానిక పరిపాలనతో సమన్వయం చేసుకోవాలి. అన్ని పాఠశాల రవాణా వాహనాలకు తక్షణ కఠినమైన భద్రతా తనిఖీలు నిర్వహించాలి.


మధ్యకాలిక చర్యలు (6 నెలలు - 2 సంవత్సరాలు): మిగిలిన అన్ని మానవ సహిత లెవెల్ క్రాసింగ్‌లను ఇంటర్‌లాక్డ్ సిస్టమ్‌తో అనుసంధానించాలి. అధిక ట్రాఫిక్, అధిక ప్రమాదం ఉన్న లెవెల్ క్రాసింగ్‌లను మార్చడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. అధునాతన సెన్సార్-ఆధారిత హెచ్చరిక వ్యవస్థలను అమలు చేయాలి. అత్యంత కీలకమైన లెవెల్ క్రాసింగ్‌ల వద్ద ఆటోమేటెడ్ గేట్ క్లోజర్ వ్యవస్థల అమలును పరిశీలించాలి. మాన్యువల్ ఆపరేషన్‌పై ఆధారపడటాన్ని తగ్గించాలి. అన్ని లెవెల్ క్రాసింగ్‌ల రియల్-టైమ్ పర్యవేక్షణ కోసం కేంద్రీకృత డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ను అభివృద్ధి చేయాలి.

దీర్ఘకాలిక చర్యలు (2 కంటే ఎక్కువ సంవత్సరాలు): ప్రధాన మార్గాలలో అన్ని లెవెల్ క్రాసింగ్‌లను పూర్తిగా తొలగించే అంతిమ లక్ష్యంతో కృషి చేయాలి. లెవెల్ క్రాసింగ్ భద్రతా విధానాలను విస్తృత కవచ్ వ్యవస్థలో అనుసంధానించాలి. ఇక్కడ క్రాసింగ్ స్పష్టంగా లేకపోతే రైళ్లకు స్వయంచాలకంగా హెచ్చరికలు అందుతాయి, వేగం తగ్గుతుంది. ప్రమాద నివారణకు ప్రిడిక్టివ్ అనలిటిక్స్, మౌలిక సదుపాయాల కోసం అధునాతన పదార్థాలతో సహా వినూత్న భద్రతా పరిష్కారాల కోసం పరిశోధన అభివృద్ధిలో పెట్టుబడి పెట్టాలి. భారతీయ రైల్వేల అన్ని స్థాయిలలో బలమైన భద్రతా సంస్కృతిని పెంపొందించాలి. ఇక్కడ భద్రత అత్యంత ముఖ్యమైనది. ప్రతి ఉద్యోగి భద్రతా ప్రమాణాలను నిలబెట్టడానికి సాధికారత పొంది, జవాబుదారీగా ఉంటారు. రైల్వే క్రాసింగ్‌ల విషయంలో రహదారి వినియోగదారులలో బాధ్యత, జాగ్రత్త బలమైన భావాన్ని పెంపొందించడానికి వివిధ మీడియా ఛానెల్‌లను ఉపయోగించి నిరంతర, ప్రభావవంతమైన ప్రజా అవగాహన ప్రచారాలను అమలు చేయాలి.

సాంకేతికత పాత్ర - దాని పూర్తి వినియోగం:
ప్రస్తుతం అందుబాటులో ఉన్న మరియు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు లెవెల్ క్రాసింగ్ ప్రమాదాలను గణనీయంగా తగ్గించగలవు. అయితే వాటి పూర్తి సామర్థ్యం ఇంకా ఉపయోగించబడటం లేదు. కవచ్ వ్యవస్థ రైళ్ల ఢీకొనడాన్ని, సిగ్నల్ జంపింగ్‌ను నిరోధిస్తుంది. దీనిని లెవెల్ క్రాసింగ్‌లకు కూడా విస్తరించవచ్చు. ప్రిడిక్టివ్ అనలిటిక్స్, కృత్రిమ మేధ ద్వారా ప్రమాద దృశ్యాలను అంచనా వేయవచ్చు. డ్రోన్ నిఘా ద్వారా రిమోట్ ప్రాంతాలలో తనిఖీలు చేయవచ్చు. అధునాతన సెన్సార్ టెక్నాలజీ పట్టాలపై అడ్డంకులు, వాహనాల ఉనికిని గుర్తించగలదు. ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ నిబంధనలను ఉల్లంఘించే వాహనాలను గుర్తించగలదు. ఈ సాంకేతికతల విస్తరణకు అధిక పెట్టుబడి, పాత రైల్వే వ్యవస్థలతో అనుసంధానం, నిపుణుల కొరత, సుదీర్ఘ సేకరణ ప్రక్రియలు అడ్డంకులుగా ఉన్నాయి.

భద్రతలో "చివరి మైలు" సమస్యను పరిష్కరించడం:
"భద్రత-మొదట" అనే సంస్కృతిని పెంపొందించాలి. ఇక్కడ ప్రతి ఉద్యోగికి భద్రతా ప్రమాదాన్ని గుర్తించినట్లయితే కార్యకలాపాలను నిలిపివేయడానికి అధికారం ఉండాలి. కమ్యూనిటీ భాగస్వామ్యం ద్వారా స్థానిక కమ్యూనిటీలను భద్రతా కార్యక్రమాలలో భాగం చేయవచ్చు. ఇది రైల్వే క్రాసింగ్ భద్రత పట్ల వైఖరిని మార్చడంలో సహాయపడుతుంది.

చట్టపరమైన, నియంత్రణ ఫ్రేమ్‌వర్క్ మెరుగుదలలు
ప్రస్తుతం ఒక చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్ ఉన్నప్పటికీ, దాని అమలు, అనుకూలతను నిరంతరం సమీక్షించాలి. రైల్వే సిబ్బంది నిబంధనలను ఉల్లంఘించే రహదారి వినియోగదారుల విషయంలో లెవెల్ క్రాసింగ్‌ల వద్ద ఉల్లంఘనలకు కఠినమైన జరిమానాలను విధించాలి. భద్రత కోసం స్పష్టమైన జవాబుదారీతనం ఉండాలి. కొత్త సాంకేతికతలు, ప్రమాదాల నుండి నేర్చుకున్న పాఠాల ఆధారంగా భద్రతా ప్రమాణాలను కాలానుగుణంగా నవీకరించాలి. ఇండియన్ రైల్వేల కార్యకలాప విభాగం నుండి వేరుగా స్వతంత్ర రైల్వే భద్రతా నియంత్రకం ఉండాలనే ఆలోచనను పరిశీలించాలి. ప్రజా అవగాహన ప్రచారాలు కేవలం నిబంధనలను చెప్పడానికి మించి ఉండాలి. అవి భద్రతా లోపాల నిజమైన, వినాశకరమైన పరిణామాలను హైలైట్ చేయాలి. అలాగే "నాకు జరగదు" అనే భావనను తొలగించుకోవాలి. ఈ సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రైల్వే అధికారులు, రాష్ట్ర ప్రభుత్వాలు, పాఠశాల అధికారులు, ప్రజల మధ్య అచంచలమైన నిబద్ధత సహకారంతో అమలు చేయడం ద్వారా భారతదేశం రైల్వే భద్రతను గణనీయంగా పెంచగలదు. భవిష్యత్తులో ఇలాంటి హృదయ విదారక విషాదాలు పునరావృతం కాకుండా నిరోధించగలదు.



జనక మోహన రావు దుంగ
8247045230

# మల్లె పువ్వుల టీలో అద్భుతమైన లాభాలు..!

**మల్లె పువ్వులను సాధారణంగా మహిళలు తమ జుట్టులో ధరిస్తుంటారు. అలాగే శుభ కార్యాల్లో, దైవ పూజ కోసం కూడా వినియోగిస్తారు. మల్లె పువ్వుల్లో చాలా రకాలు ఉంటాయి. అయితే బొండు మల్లె పువ్వులతో చేసిన టీ పొడి మనకు మార్కెట్‌లో లభిస్తుంది. దీన్ని మనం హెర్బల్ టీగా సేవించవచ్చు. ఈ క్రమంలోనే మల్లె పువ్వుల టీ తయారు చేసి తాగితే అనేక లాభాలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పలు వ్యాధులకు ఈ టీ ఔషధంగా పనిచేస్తుందని, అలాగే అనేక పోషకాలను కూడా అందిస్తుందని అంటున్నారు. మల్లె పువ్వుల టీలో పాలిఫినాల్స్ అధికంగా ఉంటాయి. ఎల్-థియానైన్ అనే సమ్మేళనం కూడా అధికంగా ఉంటుంది. అందువల్ల ఇవి మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి.**





మల్లె పువ్వుల టీని రోజుకు ఒకటి లేదా రెండు కప్పుల మోతాదులో తాగితే అనేక లాభాలను పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.

**గుండె ఆరోగ్యానికి..**

మల్లె పువ్వుల టీలో ఉండే పాలిఫినాల్స్ శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ల మాదిరిగా పనిచేస్తాయి. ఇవి మన శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలించడంలో సహాయ పడతాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. వృద్ధాప్యం రాకుండా అరికట్టవచ్చు. ముఖంపై ఉండే ముడతలు పోతాయి. చర్మం కాంతి వంతంగా మారి యవ్వనంగా కనిపిస్తారు. అలాగే గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాం తక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. మల్లె పువ్వుల టీని సేవిస్తుంటే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగు తుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీని వల్ల రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. బీపీ తగ్గుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**మానసిక ప్రశాంతతకు..**

మల్లె పువ్వుల టీలో కెఫీన్, కాటెకిన్స్ అనే సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ టీని రోజూ రెండు కప్పులు తాగితే మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనే ప్రణాళికలో ఉన్నవారు మల్లెపువ్వుల టీని సేవిస్తుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఈ టీని సేవించడం వల్ల మనకు ఎల్-థియానైన్ అనే సమ్మేళనం లభిస్తుంది. ఇది మానసిక ప్రశాంతతను అందిస్తుంది. ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్‌ను తగ్గిస్తుంది. దీంతో మైండ్ రిలాక్స్ అవుతుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు.

**జీర్ణ వ్యవస్థకు..**

మల్లె పువ్వుల టీలో సహజసిద్ధమైన యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. అందువల్ల జీర్ణ వ్యవస్థలో ఉండే చెడు బ్యాక్టీరియా పోయి మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీని వల్ల అజీర్తి, కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. మల్లె పువ్వుల టీలో ఉండే కాటెకిన్స్ నోటిని ఆరోగ్యంగా ఉంచుతాయి. నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. దీంతో నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. ఈ టీని సేవించడం వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయని సైంటిస్టుల పరిశోధనల్లో తేలింది. ఈ టీని రోజూ సేవిస్తుంటే క్యాన్సర్ కణాలు నాశనం అవుతాయి. దీంతో క్యాన్సర్ నుంచి రక్షణ పొందవచ్చు. ఇలా మల్లె పువ్వుల టీతో అనేక లాభాలను పొందవచ్చు.

## వ్యాయామం చేసేటప్పుడు ఈ తప్పులు చేయకండి

అవని

ఫిట్‌గా ఉండటానికి వ్యాయామం చాలా ముఖ్యం. వ్యాయామం చేయడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇది శారీరక దృఢత్వాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అంతేకాకుండా బరువును నిర్వహించడంలో, కండరాలు, ఎముకలను బలోపేతం చేయడంలో, వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. కానీ, వ్యాయామం చేసేటప్పుడు మీ సామర్థ్యం కంటే ఎక్కువ బరువును ఎత్తడం, ఎక్కువసేపు వేగంగా పరిగెత్తడం వంటి తప్పులు చేస్తే ఆరోగ్యానికి హాని కలుగవచ్చు. కాబట్టి, మీరు వ్యాయామం చేసేటప్పుడు కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి. ఎందుకంటే ఈ సమయంలో చేసే కొన్ని తప్పులు మీ గుండెకు హాని కలిగిస్తాయి. వ్యాయామం సమయంలో ఏ తప్పులు మీ ఆరోగ్యానికి హాని కలిగిస్తాయో, మీరు ఏ విషయాలను గుర్తుంచుకోవాలో నిపుణుల నుండి తెలుసుకుందాం..

**అధిక వ్యాయామం**

ఎక్కువ బరువును ఎత్తడం లేదా మీ సామర్థ్యం కంటే ఎక్కువ శక్తిని ఉపయోగించడం ఆరోగ్యానికి మంచిది కాదు. కొంతమంది



బరువు తగ్గడానికి అతిగా వ్యాయామం చేస్తారు. ఇది గుండెపై ఒత్తిడి కలిగిస్తుంది. క్రమంగా గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది.

**విశ్రాంతి తీసుకోకపోవడం**

వ్యాయామం చేసేటప్పుడు మీ శరీరంలో కనిపించే లక్షణాలపై శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం. కొంతమంది శరీరంలో కలిగే నొప్పి, అలసటను నిర్లక్ష్యం చేస్తారు. ఇది వారి ఆరోగ్యానికి ప్రమాదకరం. ఎందుకంటే ఇది గుండెపోటుకు సంకేతం కావచ్చు. అందువల్ల, నొప్పి లేదా అలసట అనిపించినప్పుడు విశ్రాంతి తీసుకోవాలి.

**అధిక కార్డియో వ్యాయామం**

ఫిట్‌నెస్ పట్ల మక్కువతో ఎక్కువ కార్డియో వ్యాయామం చేయడం ఆరోగ్యానికి హానికరం. ముఖ్యంగా ఎవరికైనా ఇప్పటికే గుండె సమస్య ఉంటే కార్డియో వ్యాయామం గుండెపై అదనపు ఒత్తిడిని కలిగిస్తుంది. కాబట్టి, ఎక్కువగా కార్డియో వ్యాయామం చేయకుండా ఉండటం ఆరోగ్యానికి మంచిది.

**నీళ్లు తాగకపోవడం**

వ్యాయామం చేస్తున్నప్పుడు నీరు తాగకపోవడం కూడా పెద్ద తప్పు అని నిపుణులు అంటున్నారు. శరీరంలో నీరు లేకపోవడం రక్తపోటు, హృదయ స్పందన రేటును ప్రభావితం చేస్తుంది. ఇది గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. వ్యాయామం చేసేటప్పుడు కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలని నిపుణులు అంటున్నారు. ముందుగా, వ్యాయామం చేసే ముందు వార్మప్ చేయడం ముఖ్యం. బరువులు ఎత్తే వేగాన్ని నియంత్రించండి. శరీర అవసరానికి అనుగుణంగా విశ్రాంతి తీసుకోండి. కొత్త వ్యాయామాలు ప్రారంభించే ముందు ముఖ్యంగా గుండె, ఊపిరితిత్తులు లేదా ఇతర ఆరోగ్య సంబంధిత సమస్యలు ఉన్నవారు నిపుణుడిని సంప్రదించాలి.

## ఉదయం ఖాళీ కడుపుతో ఏమి తీసుకోవాలో తెలుసా

ఉదయం తీసుకునే ఆహార పదార్థాలు మీ ఆరోగ్యం, శక్తి స్థాయి మీద చాలా ప్రభావం చూపుతాయి. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పోషకాలు అధికంగా ఉండేవాటిని తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఉదయం నిద్రలేచిన వెంటనే శరీరం చల్లగా ఉంటుంది కాబట్టి తీసుకునే పానీయాలు, ఆహార పదార్థాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని చెబుతున్నారు. కాబట్టి, ఉదయం ఖాళీ కడుపుతో వేటిని తీసుకుంటే మంచిదో ఇప్పుడు తెలుసుకుందాం..

**గోరువెచ్చని నీరు:** రోజును ఒకటి లేదా రెండు గ్లాసుల గోరువెచ్చని నీటితో ప్రారంభించాలని నిపుణులు సూచిస్తున్నారు. నిమ్మరసం, కొద్దిగా తేనె కలిపి తాగడం వల్ల శరీరం నుండి విషపదార్థాలు తొలగిపోతాయని చెబుతున్నారు. ఇది జీవక్రియను సక్రియం చేస్తుందని, మలబద్ధకం నుండి ఉపశమనం కలిగిస్తుందని అంటున్నారు.

**జీలకర్ర నీరు:** ఉదయం పరగడుపున జీలకర్ర నీళ్లు తాగడం వల్ల



చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. జీలకర్ర నీరు జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. చర్మ ఆరోగ్యానికి కూడా మంచిది. ఇది కాలేయాన్ని శుభ్రపరుస్తుంది. గ్యాస్, అసిడిటీ నుండి ఉపశమనం కలిగిస్తుంది.

**నానబెట్టిన బాదం, ఎండుద్రాక్ష:** రాత్రిపూట నానబెట్టిన నాలుగు లేదా ఐదు 5 బాదం పప్పులు, కొన్ని ఎండుద్రాక్షలు తినడం చాలా మంచిది. బాదంపప్పు మెదడుకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఎండుద్రాక్ష శరీరంలో ఐరన్ కంటెంట్‌ను, శక్తి స్థాయిలను పెంచుతుంది.

**పండ్లు :** కొంతమంది పోషకాహార నిపుణులు ఉదయం ఖాళీ కడుపుతో కాలానుగుణ పండ్లు (బొప్పాయి, ఆపిల్, అరటిపండు వంటివి) లేదా డ్రై ఫ్రూట్స్ తినాలని సిఫార్సు చేస్తారు. ఇది శరీరానికి సహజ చక్కెర, ఫైబర్, సూక్ష్మపోషకాలను అందిస్తుంది.

**ఖాళీ కడుపుతో వీటిని తినకండి..**

ఖాళీ కడుపుతో టీ తాగడం వల్ల అసిడిటీ, గ్యాస్ సమస్యలు వస్తాయి. ఇది ఆకలిని కూడా తగ్గిస్తుంది. జీర్ణవ్యవస్థను ప్రభావితం చేస్తుంది. ఫ్రిజ్ నుండి చల్లటి నీరు లేదా శీతల పానీయాలు తీసుకోవడం మంచిది కాదు. ఉదయాన్నే చల్లటి వస్తువులను తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మందగిస్తుంది.

## వర్షాకాలంలో ఈ వ్యాధుల పట్ల జాగ్రత్త..



వర్షాకాలం అనేక వ్యాధులను ఆహ్వానిస్తుంది. గాలిలో తేమ, చుట్టూ ఉన్న ధూళి లేదా నిలిచిపోయిన నీరు.. దోమలు, బ్యాక్టీరియాకు అనువైన వాతావరణాన్ని సృష్టిస్తాయి. దీని ఫలితంగా వైరల్ జ్వరం, జలుబు-దగ్గు, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధుల ప్రమాదం పెరుగుతుంది. ఈ సీజన్‌లో వైరల్ జ్వరం అత్యంత సాధారణ వ్యాధి. అంతేకాకుండా, అలసట, జ్వరం, శరీర నొప్పి, గొంతు నొప్పి, తేలికపాటి దగ్గు ఈ వ్యాధి ప్రారంభ లక్షణాలు. కానీ మలేరియా, డెంగ్యూలో కూడా ఇలాంటి లక్షణాలు కనిపిస్తాయి. కాబట్టి దానిని వైరల్ జ్వరంగా భావించి నిర్లక్ష్యం చేస్తే చాలా ప్రమాదం.

**ఈ వ్యాధులు వచ్చే ప్రమాదం**

డెంగ్యూ, మలేరియా వర్షాకాలంలో వచ్చే అత్యంత తీవ్రమైన వ్యాధులు. డెంగ్యూ దోమలు పగటిపూట కుట్టగా, మలేరియా వ్యాప్తి చేసే దోమలు రాత్రిపూట కుడతాయి. రెండు సందర్భాల్లోనూ జ్వరం, తలనొప్పి, చలి, ప్లేట్‌లెట్ కౌంట్ పడిపోవడం, శరీరంపై ఎర్రటి దద్దుర్లు కనిపిస్తాయి. కాబట్టి, వర్షాకాలంలో పరిశుభ్రత చాలా ముఖ్యం. ఈ సీజన్‌లో టైఫాయిడ్, నీటి ద్వారా వచ్చే ఇన్ఫెక్షన్లు కూడా వేగంగా వ్యాపిస్తాయి. మురికి నీరు తాగడం లేదా బయట ఉండే ఆహారం తినడం వల్ల కడుపు నొప్పి, విరేచనాలు, వాంతులు, బలహీనత, అధిక జ్వరం వచ్చే అవకాశం ఉంది. అందువల్ల, ఈ సీజన్‌లో బయటి ఆహారం తినపోవడం మంచిది. కట్ చేసి ఉంచిన పండ్లు లేదా రోడ్డు పక్కన లభించే చాట్ వంటి ఆహార పదార్థాలు ఇన్ఫెక్షన్‌కు ప్రధాన కారణం కావచ్చు. అధిక చెమట, తడిగా ఉన్న బట్టలు ఫంగల్ పెరుగుదలకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టిస్తాయి. ముఖ్యంగా మెడ, చంకలు లేదా కాలి వేళ్ల మధ్య చర్మం ఒకదానికొకటి తాకే ప్రదేశాలలో ఇన్ఫెక్షన్ త్వరగా సంభవిస్తుంది. కాబట్టి, తేలికపాటి దురదను విస్మరించకండి.

**ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?**

వర్షాకాలంలో వ్యాధులను నివారించడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. సబ్బుతో చేతులు కడుక్కోండి. శుభ్రమైన నీరు తాగండి. తినడానికి ముందు చేతులు కడుక్కోండి. ఇంట్లో దోమలు వృద్ధి చెందనివ్వకండి. పిల్లలకు పరిశుభ్రత పాటించడం నేర్పండి. జ్వరం మూడు రోజులైన తగ్గకుంటే వైద్యుడిని సంప్రదించండి.

# యూట్యూబ్ కొత్త రూల్స్..!

**ఇకపై అలాంటి వీడియోలకు ఒక్క పైసా కూడా రాదు**




ఈ కాలంలో చాలా మంది యూట్యూబ్ ఛానెల్స్‌ను కూడా ఒక కెరీర్‌గా మల్చుకుం టున్నారు. మంచి కంటెంట్‌తో, క్రియేటివ్ ఐడియాస్‌తో వీడియోలు చేస్తూ.. వర్క్ స్యాటిస్‌ఫ్యాక్షన్ పొందడంతో పాటు మంచి ఆదాయం కూడా పొందుతున్నారు. కానీ, మరికొంత మంది ఇతరుల వీడియోలను కాపీ చేస్తూ, ఏఐ కంటెంట్‌తో, ఫేక్ థంబ్‌నైల్స్‌తో పెద్దగా కష్టపడకుంగానే కూడా యూట్యూబ్‌లో డబ్బులు సంపాదిస్తున్నారు. అలాంటికి యూట్యూబ్ ఇప్పుడు షాక్ ఇచ్చింది. యూట్యూబ్ పార్టనర్ ప్రోగ్రామ్ కి సంబంధించి కీలక మార్పులను ప్రకటించింది. జూలై 15 నుండి కొత్త మార్గదర్శకాలు అమలులోకి రానున్నాయి. యూట్యూబ్ కొత్త పాలసీ ప్రకారం డూప్లికేట్ కంటెంట్ లేదా కాపీ చేసిన కంటెంట్‌కు ఇకపై యూట్యూబ్ ఆదాయం చెల్లించదు. యూట్యూబ్ ఛానెల్ మానిటైజేషన్ పొందాలంటే వీడియోలు ఒరిజినల్ కంటెంట్‌తో ఉండాల్సిందే. ఇతరుల వీడియోలను ఎడిట్ చేసి అప్‌లోడ్ చేయడం, ఏఐ ద్వారా తయారుచేసిన స్లయిడ్ షోలను పోస్ట్ చేయడంతో వాటికి డబ్బులు రావు. క్లోన్ లేదా డూప్లికేట్ వీడియోలు, లో-క్వాలిటీ వీడియో కంటెంట్, క్లిక్‌బైట్ ఆధారిత వీడియోలు, కాపీ చేసిన, చిన్న మార్పులతో తిరిగి వాడిన వీడియోలకు ఇన్‌కమ్ ఉండదని యూట్యూబ్ తెగేసి చెప్పేసింది. యూట్యూబ్ కొత్త పాలసీ ప్రకారం.. ఈ మార్పుల ప్రధాన ఉద్దేశం అసలైన కంటెంట్‌ను ప్రోత్సహించడం. ప్లాట్‌ఫామ్ ద్వారా ఏఐ కంటెంట్ కు చెక్ పెట్టడం. అలాగే, మానవ కృషిని ఆదరించడమే కాకుండా ఇతరుల కంటెంట్‌ను అనవసరంగా వాడి ఆదాయం పొందే పరిస్థితులను అరికట్టేందుకు ఈ మార్పులు చేసింది. జూలై 15 తర్వాత క్రింది రకాల వీడియోలు మాత్రమే ఆదాయానికి అర్హత పొందుతాయి. విద్యా సంబంధిత వీడియోలు, అసలైన వినోదాత్మక కంటెంట్ (మానవ క్రియేటివిటీతో తయారైనవి), స్వంతంగా రూపొందించిన వీడియోలు. జూలై 15 నుంచి "%ధ్రుతీవ రాఎఅఅ (×ఝెస్త్రవ రాఅశ్రీఎ%)" అనే యాడ్ కేటగిరీని యూట్యూబ్ తొలగిస్తోంది. దీన్ని ఉపయోగిస్తున్న చానెల్స్ ఆగస్ట్ 15 లోపల తమ యాడ్ సెట్టింగులను అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. 2025 జూలై 15 నుంచి కొత్త పాలసీ అమల్లోకి వస్తుంది.

# మీరు క్రెడిట్ కార్డు వాడుతున్నారా..?

**ఈ ఛార్జీల గురించి తప్పక తెలుసుకోండి**



ఈ మధ్యకాలంలో క్రెడిట్ కార్డు యూజ్ చేసేవారి సంఖ్య ఎక్కువైంది. అయితే చాలా మందికి క్రెడిట్ గురించి సరిగ్గా తెలియకపోవడంతో వివిధ చార్జీలు కడుతుంటారు. కొన్ని రూల్స్ పాటిస్తే బ్యాంకులు అధిక చార్జీలు వసూల్ చేయకుండా చేయవచ్చు. కాబట్టి మీరు క్రెడిట్ కార్డు వాడుతుంటే తప్పకుండా ఈ విషయాలు తెలుసుకోవాలి. చేతిలో డబ్బు లేకపోతే టక్కున గుర్తొచ్చేది బ్యాంకు లోన్ లేదా క్రెడిట్ కార్డు. క్రెడిట్ కార్డు వాడే వారి సంఖ్య గత కొంత కాలంగా బాగా పెరిగింది. యూపీఐ వచ్చాక కూడా క్రెడిట్ కార్డ్ వినియోగం చాలా పెరుగుతోంది. దీనికి కారణం క్రెడిట్ కార్డులు అందించే క్యాష్‌బ్యాక్, రివార్డ్ పాయింట్లు, క్రెడిట్ సౌకర్యాలు మొదలైనవి అని మనకు తెలుసు. ఆర్థిక క్రమశిక్షణ ఉన్నవారికి క్రెడిట్ కార్డులు ఒక అద్భుతమైన సాధనం. కానీ చాలా మంది దీన్ని ఫుల్‌గా వాడేసి.. బిల్ కట్టేటప్పుడు తీవ్ర ఇబ్బందులు పడతారు. దీంతో చాలా మంది అప్పుల ఊబిలోకి వెళ్తున్నారు. అంతేకాకుండా కొన్ని తప్పులు క్రెడిట్ కార్డు కంపెనీలకు వరంగా మారతాయి. వివిధ రకాల ఫైన్‌లు, ఛార్జీలు మొదలైనవి విధిస్తాయి. క్రెడిట్ కార్డులకు సంబంధించిన కొన్ని రుసుముల గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

**క్రెడిట్ కార్డు లేట్ పేమెంట్**

క్రెడిట్ కార్డును ఉపయోగించినప్పుడు.. వచ్చే బిల్లును చెల్లించడానికి గడువు ఉంటుంది. ఆ సమయంలోపు మొత్తం బిల్లును చెల్లించాలి. లేదా మినిమమ్ బిల్లు చెల్లించవచ్చు. గడువులోగా మీరు కనీస చెల్లింపును కూడా చేయకపోతే లేట్ పేమెంట్ ఛార్జీలు పడతాయి. సాధారణంగా, ఇది రూ. 300 నుండి రూ. 1,000 వరకు ఉంటుంది. అమౌంట్‌ను బట్టి మారుతుంది.

**క్రెడిట్ కార్డు ఓవర్‌లిమిట్ ఛార్జ్**

ప్రతి క్రెడిట్ కార్డుకు నిర్దిష్ట క్రెడిట్ లిమిట్ ఉంటుంది. ఇచ్చిన పరిమితిలోపు కార్డును ఉపయోగించాలి. ఉదాహరణకు.. మీ క్రెడిట్ కార్డ్ రూ. 50,000 క్రెడిట్ పరిమితిని కలిగి ఉంటే, మీరు కార్డును ఉపయోగించి రూ. 50,000 కంటే ఎక్కువ ఖర్చు చేయలేరు. కానీ కొన్ని కార్డులపై ప్రత్యేక సమయాల్లో బ్యాంకులు లిమిట్‌ను వాడుకునే అవకాశం కల్పిస్తుంది. కానీ ఓవర్‌లిమిట్ ఛార్జ్ విధిస్తుంది. ఈ ఛార్జ్ రూ. 500 నుండి రూ. 750 వరకు ఉండవచ్చు.

**క్రెడిట్ కార్డు జీఎస్టీ రేటు ?**

క్రెడిట్ కార్డులపై బ్యాంకులు జీఎస్టీ విధిస్తాయి. మీరు కార్డుపై ఉపయోగించే డబ్బు ఆధారంగా కాకుండా లేట్ పేమెంట్స్, ఓవర్ లిమిట్ ఛార్జ్, ఆన్యువల్ ఛార్జ్, ప్రాసెసింగ్ ఫీ మొదలైనవి. వీటికి సంబంధించి 18శాతం జీఎస్టీ వసూల్ చేస్తాయి. ఉదాహరణకు.. లేట్ పేమెంట్ ఛార్జీలు రూ. 600 అయితే, 18శాతం జీఎస్టీ అంటే రూ. 108 అవుతుంది. అంటే మొత్తం రూ. 708 కలిపి కట్టాల్సి ఉంటుందిన.

**క్రెడిట్ కార్డు బకాయిలపై వడ్డీ**


వీటితో పాటు చాలా క్రెడిట్ కార్డులకు ఫిక్స్‌డ్ ఆన్యువల్ ఫీజు కూడా ఉంటుంది. కనీస బ్యాలెన్స్ మాత్రమే చెల్లిస్తే, తదుపరి బిల్లులో మిగిలిన మొత్తంపై వడ్డీ వసూలు చేయబడుతుంది. మీరు ఆలస్యంగా చెల్లించినప్పటికీ.. మొత్తంపై వడ్డీ చెల్లించాల్సిందే. అదేవిధంగా మీరు మీ బిల్లును సకాలంలో చెల్లించకపోతే, లేదా మీరు క్రమశిక్షణారాహిత్యం ప్రదర్శిస్తే, పైన పేర్కొన్న రుసుములతో పాటు మీ క్రెడిట్ స్కోర్ కూడా ప్రభావితమవుతుంది. సిబిల్ స్కోర్ తక్కువగా ఉంటే ఎటువంటి లోన్లు రావు.

# మీ మొబైల్ పోయిందా.. నో టెన్షన్

**ఈ ప్రభుత్వ యాప్ ద్వారా సులభంగా గుర్తించవచ్చు!**

మీ మొబైల్ ఫోన్ పోయినా లేదా దొంగతనానికి గురైనా భయపడాల్సిన అవసరం లేదు. ఇప్పుడు ప్రభుత్వ సహాయంతో మీరు మీ మొబైల్‌ను తిరిగి పొందవచ్చు. ఇటీవల కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ నుండి ఒక సంవత్సరం వ్యవధిలో దొంగిలించబడిన లేదా పోగొట్టుకున్న 1,812 మొబైల్ ఫోన్‌లను వాటి యజమానులకు తిరిగి ఇచ్చినట్లు ఒక గణాంకాలు వెలువడ్డాయి. ఇదంతా 'సంచార్ సాథీ పోర్టల్', వ్యవస్థ ద్వారా సాధ్యమైంది. ఇది మొబైల్‌ను ట్రాక్ చేయడానికి, నెట్‌వర్క్ నుండి బ్లాక్ చేయడానికి అనుమతిస్తుంది. ఈ వ్యవస్థ ఏమిటి? మీరు మీ పోగొట్టుకున్న ఫోన్‌ను ఎలా తిరిగి పొందవచ్చో తెలుసుకుందాం. ఒక రోజులో ఒకటి కంటే సంచార్ సతి పోర్టల్ అనేది భారత ప్రభుత్వ టెలికమ్యూనికేషన్స్ విభాగం డిజిటల్ చొరవ. మొబైల్ వినియోగదారులకు భద్రత, సౌకర్యాన్ని అందించడం దీని ఉద్దేశ్యం. ఈ పోర్టల్ ద్వారా ఏ వ్యక్తి అయినా దొంగిలించినా లేదా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను బ్లాక్ చేసి ట్రేస్ చేయవచ్చు. ఇది వినియోగదారునికి అతని పేరు మీద జారీ చేసిన అన్ని సిమ్ కనెక్షన్‌ల గురించి సమాచారాన్ని అందిస్తుంది. తద్వారా నకిలీ కనెక్షన్‌లను గుర్తించవచ్చు. పోర్టల్ ద్వారా వినియోగదారుడు అవాంఛిత కనెక్షన్‌ను కూడా మూసివేయవచ్చు. అలాగే మీరు పాత ఫోన్ కొనడానికి వెళ్ళినప్పుడు ఈ పోర్టల్ అది నిజమైనదా లేదా నకిలీదా అనే సమాచారాన్ని కూడా అందిస్తుంది.

అంటే సెంట్రలైజ్డ్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ అనేది




దొంగిలించిన లేదా పోగొట్టుకున్న మొబైల్‌ను దాని నంబర్ ఆధారంగా గుర్తించి నెట్‌వర్క్ నుండి బ్లాక్ చేసే వ్యవస్థ. మొబైల్ దొంగిలిస్తే వినియోగదారు దాని నంబర్, పోలీసు ఫిర్యాదు కాపీని పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తారు. ఈ సమాచారాన్ని టెలికాం కంపెనీలు పోలీసు శాఖతో సంప్రదింపులు జరపడం ద్వారా ధృవీకరిస్తారు. సమాచారం నిర్ధారించిన వెంటనే సిస్టమ్ ఆ మొబైల్‌ని అన్ని భారతీయ నెట్‌వర్క్‌ల నుండి బ్లాక్ చేస్తుంది. ఎవరైనా కొత్త సిమ్‌ను చొప్పించడం ద్వారా ఆ దొంగిలించిన మొబైల్‌ను ఉపయోగించడానికి ప్రయత్నిస్తే, పోలీసులు ఆ మొబైల్ స్థానాన్ని గుర్తించవచ్చు. అలాగే మొబైల్ దొరికినప్పుడు వినియోగదారు మళ్ళీ పోర్టల్‌కు వెళ్లి దాన్ని అన్‌బ్లాక్ చేయవచ్చు. ప్రభుత్వ నివేదిక ప్రకారం.. గత ఏడాది కాలంలో ఈ వ్యవస్థ సహాయంతో 1,812 మొబైల్ ఫోన్‌లను వాటి అసలు యజమానులకు తిరిగి ఇచ్చారు. జూన్ 2025లోనే 151 ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. దొంగతనాలను నివారించడంలో సంచార్ సతి పోర్టల్, వ్యవస్థ ఇప్పుడు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయని ఇది రుజువు చేస్తుంది.




## అమెజాన్ ప్రైమ్ డే సేల్..

**వీటిపై 70శాతం డిస్కౌంట్స్..**




అమెజాన్ ప్రైమ్ డే సేల్‌లో అతితక్కువ ధరకే ఎలక్ట్రానిక్ వస్తువులు లభిస్తున్నాయి. వివిధ రకాల ఫోన్లు, టీవీలు, ల్యాప్‌టాప్‌లపై భారీ డిస్కౌంట్స్ ఉన్నాయి. ఈ సేల్ ఈ నెల 14తో ఎండ్ కానుంది. ఇంకా ఒక్క రోజే ఉంది కాబట్టి మీకు కావాల్సిన దానికి తక్కువ ధరకే సొంతం చేసుకోండి.. జూలై 12న ప్రారంభమైన ఈ సేల్ సోమవారం వరకు జరగనుంది. ఈ సేల్‌లో స్మార్ట్‌ఫోన్‌లు, టీవీలు, ఏసీలు, ఫ్రిజ్‌లు, ల్యాప్‌టాప్‌లు సహా అనేక ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులపై భారీ డిస్కౌంట్స్ లభిస్తున్నాయి. అమెజాన్ ఈ సేల్‌లో అందుబాటులో ఉన్న ఆఫర్‌లను వెల్లడించింది. వన్ ప్లస్, సామ్‌సంగ్, ఐక్యూ, యాపిల్ వంటి బ్రాండ్‌ల నుండి ఫోన్‌లపై భారీ ఆఫర్స్ ప్రకటించింది. ఈ సేల్‌లో వన్ ప్లస్ 13, వన్ ప్లస్13, వన్ ప్లస్13 వన్ ప్లస్ నార్డ్ 5, వన్ ప్లస్ నార్డ్ 5, శామ్‌సంగ్ గెలాక్సీ36, శామ్‌సంగ్ గెలాక్సీ24, గెలాక్సీ 24 ప్లస్ , గెలాక్సీ24 అల్ట్రా, ఐక్యూ 13, ఐక్యూ 10, ఐక్యూ 10 లైట్, రెడ్‌మీ నోట్ 14, రెడ్‌మీ నోట్ 14 ప్రో వంటి ఫోన్లపై అమెజాన్ బిగ్ డిస్కౌంట్స్ అందిస్తుంది. వీటితో అనేక ఫోన్‌ల కొనుగోలుపై వేల రూపాయలు ఆదా చేసుకోవచ్చు. అమెజాన్ ప్రైమ్ డే సేల్‌లో స్మార్ట్‌ఫోన్‌లతో పాటు టాబ్లెట్‌లు, ల్యాప్‌టాప్ లను కూడా తక్కువ ధరకే సొంతం చేసుకోవచ్చు. లెనోవా, డెల్, హెచ్‌పీ, ఏసర్ వంటి బ్రాండ్‌ల నుండి ల్యాప్‌టాప్‌లపై మంచి డిస్కౌంట్లు లభిస్తాయి. అమెజాన్ ప్రైమ్ డే సేల్‌లో, శామ్‌సంగ్, ఎల్‌జీ, డైకిన్, వోల్టాస్, బ్లూస్టార్ వంటి బ్రాండ్‌ల నుండి విండో, స్ప్లిట్ ఏసీలపై మంచి ఆఫర్స్ అందుబాటులో ఉన్నాయి. ప్రతి బ్రాండ్ యొక్క 1 టన్ను, 1.5 టన్ను లేదా 2 టన్ను ఏసీలను తక్కువ ధరకే కొనుగోలు చేయవచ్చు. ఈ సేల్‌లో ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషీన్‌లు మొదలైన వాటిని గొప్ప డిస్కౌంట్‌లతో మీ సొంతం చేసుకోవచ్చు. ఇవి 70 నుండి 80 శాతం తగ్గింపుకు లభిస్తున్నాయి. ఒక్క విషయం గుర్తుంచుకోవాలి.. ఇది అమెజాన్ ప్రైమ్ వినియోగదారులకు మాత్రమే. అమెజాన్ ప్రైమ్ సభ్యత్వం గురించి మాట్లాడుకుంటే, దాని షాపింగ్ ఎడిషన్ ప్లాన్ రూ. 399 నుండి ప్రారంభమవుతుంది. ఈ రూ. 399 ప్లాన్‌లో, వినియోగదారులు 12 నెలల పాటు అంటే ఏడాది పాటు అమెజాన్ ప్రైమ్ సభ్యత్వాన్ని పొందుతారు. అదే సమయంలో అమెజాన్ ప్రైమ్ లైట్ ఏడాదికి రూ. 799 ఖర్చవుతుంది. స్టాండర్డ్ ప్రైమ్ సభ్యత్వం యొక్క వార్షిక ప్లాన్ రూ. 1,499గా ఉంది. నెలవారీ ప్లాన్ గురించి చెప్పాలంటే, స్టాండర్డ్ ప్లాన్ నెలకు రూ. 299 నుండి ప్రారంభమవుతుంది.

# మల్కాజిగిరి ముస్లిం బస్తీల్లో సమస్యలు

**పర్యటించిన మైనంపల్లి**



**మేడ్చల్ మల్కాజిగిరి, జులై13 (నినాదం):** మల్కాజిగిరి డివిజన్ ముస్లీమ్ బస్తీల్లో చాలా కాలంగా సమస్యలు పేరుక పోయాయని స్థానికులు డివిజన్ కాంగ్రెస్ నాయకుల దృష్టికి తెచ్చారు. ప్రధానంగా మంచి నీరు సరఫరా లోపాలు, బోర్లు పని చేయకపోవటం, బస్తీలో సిసి రోడ్లు లేవు, అస్త వస్తంగా పెరిగిన చెట్లు.. వంటి సమస్యలతో బస్తి వాసులు అవస్థలు పడుతున్నారని వివరించారు. ఆక్కడి సమస్యలను. డివిజన్ అధ్యక్ష్యుడు సంపత్ కుమార్ గౌడ్ మైనంపల్లి హనుమంత రావు దృష్టికి తీసుక పోగా వెంటనే ఆయన సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. ఈ సమస్యలు త్వరగా పరిష్కరించాలని కోరడంతో అధికారులు సానుకూలంగా స్పందించి పనులు చేపడతామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గౌసుదిన్ భాయ్, శ్రీకాంత్ ముదిరాజ్, మక్బూల్ భాయ్, ఇక్బాల్ భాయ్, చారి ఏగొండ, అసిమ్ పాల్గొనడం జరిగినది.

# డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి



**నాచారం, జులై 13 ( నినాదం) :** నాచారం డివిజన్ సాయి నగర్ కాలనీలో చాలా కాలంగా ఉన్న మురుగునీటి సమస్య వల్ల ప్రతిరోజు కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డికి నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ కి సమస్య పరిష్కారానికి డ్రైనేజీ లైన్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. సమస్య పరిష్కరించడానికి సుమారు అయిదున్నర లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించి డ్రైనేజీ పనులు ప్రారంభించడం జరిగింది. నాచారం ప్రధాన రహదారి పైనుండి చంద్ర గ్రాండ్ హెూటల్ పక్కనున్న చిన్న వీధిలో పెద్ద ఎత్తున వర్షపు నీరు కాలనీలోకి వచ్చి చేరుతుంది. ఈ సమస్య పరిష్కారానికి ఇదివరకే సుమారు నాలుగు లక్షల రూపాయల వ్యయంతో చంద్ర గ్రాండ్ హెూటల్ పక్కన ఉన్న చిన్న వీధిలో డ్రైనేజీ నిర్మాణం చేయించడం జరిగింది. కొద్ది భాగం ఓపెన్ నాలా పైన ఆర్ సి సి స్లాబ్ ఉండటం వల్ల స్లాబ్ కింద ఉన్న కచ్చా నాలా పూర్తిగా మురుగునీరు వర్షపు నీరు రోడ్డుపైకి వస్తున్నాయి. ఐదున్నర లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజీ పనులు ఆర్ సి సి స్లాబ్ ఉన్న ప్రాంతంలో చేయకుండా మిగతాది చేయడం జరిగింది. ఆర్సీసీ స్లాబ్ తొలగించి మిగిలిన కొంత ప్రాంతం కూడా భూగర్భ డ్రైనేజీ నిర్మించాలని జలమండలి డీజీఎం సతీష్ గారిని కార్పొరేటర్ కోరడంతో ఆర్ సి సి స్లాబ్ మేం కట్ చేయలేము మీరు చేయించండి మేము అందులో డ్రైనేజ్ లైన్ వేయిస్తామని హామీ ఇవ్వడంతో. కార్పొరేటర్ తమ స్వంత ఖర్చులతో సుమారు 20 మీటర్లు ఉన్న ఆర్సీసీ స్లాబ్ ను పూర్తిగా తొలగించడం జరిగింది. తొందర్లోనే పూర్తి డ్రైనేజీ నిర్మాణం చేపడతామని కార్పొరేటర్ కాలనీ వాసులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బారాస నాయకులు సాయిజెన్ శేఖర్, కట్ట బుచ్చన్న గౌడ్, చంద్రశేఖర్, స్వామి, రవూఫు తదితరులు పాల్గొన్నారు.

# బోనాల వేడుకల్లో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, జులై 13 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీలో శ్రీ దుర్గా దేవి బోనాల పండుగ వేడుకలలో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిధిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి హారతి సమర్పించారు. అనంతరం కండ్లకోయ సాయి గీత ఆశ్రమం పిఠాధిపతి శ్రీ సాయికుమార్ బాబా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ను శాలువాతో సత్కరించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ బోనాల పండుగ సందర్భంగా ఆదిశక్తి అమ్మవారు శ్రీ దుర్గమ్మ తల్లి ఆశీస్సులు దుండిగల్ ప్రజలపైన అలాగే రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో బోనాల పండుగకు చాలా ప్రత్యేకత ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సిహెచ్. వేంకటేశం,జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ కావలి గణేష్,లింగం గౌడ్,ఆకుల ప్రేమ్ కుమార్, ఉదయ్, విశ్వనాధ్ గౌడ్, జక్కుల మల్లేశ్,అమరం ముత్యం రెడ్డి ,కొత్తపేట శ్రీను,నవీన్, నర్సింగ రావు, బాల్ రెడ్డి, లక్ష్మణ్, సదానంద్, కోటేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**రేణుక ఎల్లమ్మ దేవాలయానికి వెండి శటగోపం బహుకరించిన**

# దుబ్బాక కాళిదాస్ గౌడ్ కనకలక్ష్మి దంపతులు



**కాప్రా జులై 13 ( నినాదం):** పోచమ్మ సహిత రేణుక ఎల్లమ్మ ఆలయానికి దుబ్బాక కాళిదాసు కనక లక్ష్మి దంపతులు ఆలయానికి వెండి శట గోపాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి మాట్లాడుతూ భక్తులకు ఆలయంలో అమ్మవారి దర్శన అనంతరం తీర్థప్రసాదాలతో పాటుగా తలపై శటగోపాన్ని పెట్టడం ద్వారా భక్తుడు తనలోని మూర?త్వం అహంకారం తొలిగిపోయి భగవంతుని కృపకు పాత్రుడవుతాడని అన్నారు. అమ్మవారి కరుణ కటాక్షాలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని తద్వారా ప్రజలందరికీ అమ్మవారి అనుగ్రహం పొందాలని సూచించారు. పోచమ్మ రేణుక ఎల్లమ్మ దేవత శక్తివంతమైన దేవతలని ఆ తల్లుల కరుణా కటాక్షాలు భక్తులందరిపై ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మండల రవీందర్ గౌడ్ ఉమామహేశ్వర్. కొప్పుల కుమార్. నాగరాజు. దేవాలయ పూజారి మోహన్ భక్తులు పాల్గొన్నారు

**ముదిరాజులకు సామాజిక రాజకీయ పరిష్కారం**

# కోసం ముఖ్యమంత్రికి వినతి పత్రం



**అల్వాల్, జులై 13( నినాదం) :** తెలంగాణ ముదిరాజు సామాజిక రాజకీయ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డికి, రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లకు తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చొప్పరి శంకర్ తన సంఘ సభ్యులతో కలిసి వినతి పత్రం అందజేశారు. బి సి ఏ సమానమైన ప్రత్యేక గ్రూపు ఏర్పాటు చేయాలి. ముదిరాజ్ కార్పొరేషన్ 1000 కోట్లు నిధులు కేటాయించారు. కోకాపేట్ లో 3 గురు పేరుతో ఏర్పాటు చేసుకున్న టెస్టు రద్దుచేసి 33 జిల్లాల ముదిరాజులు 100 మంది సభ్యులతో టస్టు ఏర్పాటు చేసి భవన నిర్మాణం కోసం నిధుల కేటాయించాలి. 18 సంవత్సరాలు నిండిన మత్స్యకార యువతి యువకులకు అందరికీ నీటి విస్తీర్ణంలో సంబంధం లేకుండా సభ్యత్వాలు కల్పించాలి. బిసి కమిషన్ సభ్యులుగా ముదిరాజులకు అవకాశం కల్పించాలి. ఆర్టిఐ కమిషన్ లో ముదిరాజులకు అవకాశం కల్పించాలి. రాష్ట్రస్థాయి నామినేటెడ్ చైర్మన్ ల తో పాటు రాష్ట్రస్థాయి డైరెక్టర్స్ పదవులలో అవకాశం కల్పించాలి. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్. ఉపాధ్యక్షులు. ప్రధాన కార్యదర్శులు అధికార ప్రతినిధి లుగా జిల్లా అధ్యక్షులుగా ముదిరాజులకు అవకాశం కల్పించాలి. తెలంగాణ ప్రాజెక్టులలో గత ప్రభుత్వం మల్టీ నేషనల్ కంపెనీలలో ఒప్పందం చేసుకొని కేజీ కల్చర్ సోలార్ ప్రాజెక్టులు పెట్టడం కోసం ఒప్పందం చేసుకోవడం జరిగింది ఇది వెంటనే రద్దు చేయాలని కోరారు.

# ఆషాడం అమ్మవార్లకు వైభవంగా బోనాలు

**రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఉత్సవ ఏర్పాట్లు**

**కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్**



**మేడ్చల్ మల్కాజిగిరి, జులై13,(నినాదం):** ఆషాఢ బోనాల సందర్భంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ నియోజకవర్గం మోండా డివిజన్ లోని డొక్కాలమ్మ తల్లి ,గాలి పోచమ్మ తల్లి,కుమ్మరి గూడ ముత్యాలమ్మ తల్లి,సెకండ్ బజార్ ముత్యాలమ్మ తల్లి, పీనుగుల మల్లన్న టెంపుల్, రెజిమెంటల్ బజార్ గండి మైసమ్మ, జోలేశ్వరి టెంపుల్,తుల్కంతమ్మ తల్లి,ఆలయాలలో అమ్మవార్లను దర్శించుకుని, వేద పండితుల ఆశీర్వచనం అందుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి బోనాలు ప్రతీక అని, మహిళలందరూ అమ్మవార్లకు అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పిస్తారని, భావితరాలు కూడా ఇదే సంస్కృతిని ముందుకు తీసుకువెళ్లాలని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బోనాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహిస్తుందని, దేవాలయాలకు ఆర్థిక సహాయం కూడా చేసి బోనాలను అత్యంత ఆనందమయంగా నిర్వహించుకునేందుకు సహకరిస్తుందని, దీనికి ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని, తెలంగాణ రాష్ట్రం లోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

## బోనాల పండుగకు గోపురం సిద్ధం



**అల్వాల్, జులై 13( నినాదం) :** తెలంగాణ సంస్కృతిక సాంప్రదాయాల కు ప్రతిబందించేది బోనాలు పండుగకు అల్వాల్ ఆలయాలు ముస్తాబు అవుతున్నాయి.మచ్చ బొల్లారం ఏడు గుళ్ళు దేవాలయం వద్ద నిర్మిస్తున్న గోపురం ప్రారంభం నకు ముస్తాబు అవుతుందని బోనాల పండుగ ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు ఆలయ నిర్వాహకులు శ్రావణ్ ముదిరాజ్ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆయన తెలియపరిచారు.

# ఇందిరమ్మ రాజ్యం అంటే పేదలకు ఇండ్లు

**మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్**

**బోడుప్పల్ కార్పోరేషన్లోని 24,25 డివిజన్‌లలో ఇందిరమ్మ ఇండ్లన పరిశీలన**



**మేడ్చల్ మల్కాజిగిరి,జులై13,(నినాదం):** సొంతిల్లు ఉండాలన్న ప్రతి పేదోడి కలను ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ తెలిపారు. ఆదివారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 24, 25 డివిజన్ లలో వజ్రేష్ యాదవ్ బోడుప్పల్ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ పోగుల నర్సింహ్మారెడ్డి, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ యాదవ్ కార్పొరేటర్లతో కలిసి పరిశీలించారు. త్వరగా ఇల్లు నిర్మిస్తే ప్రభుత్వం నుంచి చెక్కులను పంపిణీ చేయిస్తానని హామీ ఇచ్చారు. డివిజన్ లో నెలకొన్న సమస్యలను కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ చేయడం వల్ల ప్రతి పేదవాడికి కడుపు నిండా తిండి అందుతోందని తెలిపారు. వానాకాలం సీజన్లో పంట పెట్టుబడి కోసం రైతుల ఖాతాల్లో రైతు భరోసా జమ చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో ఇల్లు లేని వారు ఉండకూడదనే లక్ష్యంతో ప్రతిఒక్కరికీ ఇల్లు ఉండేలా ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే తమ ప్రభుత్వ అభివృద్ధి చేస్తున్నదని చెప్పారు. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని తెలిపారు. తమ ప్రభుత్వం మహిళలకు



ప్రాధాన్యం ఇచ్చి, వారిని కోటీశ్వరులుగా చేయాలని సంకల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,పార్టీ సీనియర్ నాయకులు రాపోలు రాములు, బోడుప్పల్ నగర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి విశ్వం గుప్తా, మాజీ కార్పొరేటర్లు,బొమ్మక్ కళ్యాణ్ కుమార్,జక్కుల పద్మా రాములు, గుర్రాల రామా వెంకటేష్ యాదవ్, రసాలు వెంకటేష్ యాదవ్, లింగపల్లి వెంకటేష్ గౌడ్, దానగళ్ళ యాదగిరి, తూర్పాటి యాదయ్య, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాంపల్లిలో మహంకాళి అమ్మవారి ఆలయంలో బోనాల సంబురాలు

**ముఖ్య అతిధిగా మేడ్చల్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్**



**కీసర, జులై 13, (నినాదం) :** గ్రామ దేవతల విశిష్టత, స్త్రీ శక్తికి ప్రతిరూపంగా నిలిచే బోనాల ద్వారా అమ్మవార్లను పూజించడం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిదర్శనమని, తెలంగాణ ఆషాడ బోనాల పండుగ సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని నాగారం మున్సిపాలిటీ రాంపల్లిలో మహంకాళి అమ్మవారి ఆలయంలో బోనాల పూజల్లో ముఖ్య అతిధిగా మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ప్రత్యేక పూజలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ బోనాల జాతరలో నాగారం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, రాంపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి

**డాక్టర్స్ మల్లారెడ్డి, కార్పొరేటర్ రావుల శేషగిరి**



**కుత్బుల్లాపూర్, జులై 13 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ కట్ట మైసమ్మ టెంపుల్ పరిధిలో ఆదివారం 128 చింతల్ డివిజన్ అధ్యక్షులు రాజేష్ చారి ఆధ్వర్యంలో నూతన కమిటీకి నియామక పత్రాలు అందజేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్స్ మల్లారెడ్డి కార్పొరేటర్ రావుల శేషగిరి లు ముఖ్య అతిథులుగా హాజరైనారు. చింతల్ డివిజన్ ప్రధాన కార్యదర్శిలుగా కప్పెరా శ్రీనివాస్ రెడ్డి, రాం సాయి



యాదవ్ లకు జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తనకు ఇచ్చిన బాధ్యతలను పార్టీ పెద్దలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని కాపాడుతానని, ఇచ్చిన బాధ్యతను క్రమశిక్షణతో నిర్వర్తిస్తానని పార్టీ బలోపేతానికి హితువదికంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చింతల్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ రాజా, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి భానుచందర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పత్తి సతీష్, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ మహిపాల్ రెడ్డి, నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ మెంబర్స్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగోత్ సహ దేవ్ నాయక్‌కు కన్నీటి వీడ్కోలు



**మహేశ్వరం, జులై 13 ( నినాదం) :** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం చారకొండ మండలం సారం బంద గ్రామపంచాయతీ దొంతల గుట్ట తండా కు చెందిన అంగోత్ సహ దేవ్ నాయక్ (72) అంత్యక్రియలు దొంతుల గుట్ట తండా ఆవరణలో నిర్వహించారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ను శనివారం మృతి చెందారు. ఈ క్రమంలో ఆయన బంధువులు స్నేహితులు కళాకారుల అశ్రునాయానాల మధ్య పార్థివ దేహాన్ని తండా ఆవరణ శ్మాశానవాటికకు తరలించారు. తన భౌతిక కాయాన్ని పెద్ద సంఖ్యలో వచ్చి ఆంగోత్ జుల్య, ఆంగోత్ పాండ్య నాయక్, లక్ష్మణ్ నాయక్, ఆంగోత్ జగన్ నాయక్, బంధువులు మిత్రులు కుటుంబ సభ్యులు భౌతిక కాయాన్ని దర్శించుకుని నివాళులర్పించారు. ఆయన కుమారులు ఆంగోత్ కవితా బిక్షపతి, ఆంగోత్ కళా శివ శంకర్ నాయక్, కూతుర్లు అల్లుళ్ళు బుజ్జి బాయి దశరథ్ నాయక్ , కౌసర్ రాజు నాయక్, కవిత బాలు నాయక్, సీనియర్ నాయకులు సహదేవ్ నాయక్ వినలేని సేవలు చిరస్మరణీయమని అనుబంధాన్ని గుర్తు గుర్తుచేసుకుంటూ కుటుంబ సభ్యులు బంధువులు మిత్రులు వచ్చి అంత్యక్రియల కొనసాగించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ రామావత్ జన్య నాయక్, రామావత్ థావుర్యా నాయక్, విజయ్ కుమార్, మూడవాత్ టీక్య నాయక్, రామా సాయి కుమార్, రూప్ సింగ్ నాయక్, చందూలాల్, పాండ్యానాయక్, సాయి మనోజ్, అభిమానులు తదితరులు ఉన్నారు

**కీసర అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో**

# 179వ జ్ఞానమాల కార్యక్రమం

**ముఖ్యఅతిథిగా కీసర ఇన్స్పెక్టర్ శ్రీనివాస్**

**కీసర, జులై 13, (నినాదం) :** మేడ్చల్ జిల్లా, కీసర అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో 179వ వారం జ్ఞానమాల కార్యక్రమాన్ని అధ్యక్షులు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కీసర సీఐ కస్పరాజ్ శ్రీనివాస్, ఎస్సై వెంకటేష్ లు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో కీసర మండల అన్ని పార్టీల నాయకులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



**శ్రీ చిత్తరమ్మ దేవిని దర్శించుకున్న**


# మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, జులై 13 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలో ప్రసిద్ధిగాం చిన శ్రీ చిత్తరమ్మ తల్లి దేవస్థానన్ని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ దర్శించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితుల ఆశీర్వచనల మధ్య అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ కు తెలంగాణ మేర కుల రాష్ట్ర సంక్షేమా సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. పలువురు బోనాల పండుగకు ముఖ్యతిధిగా హాజరువ్వాలని ఆహ్వానాలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సాను కూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో నేడు అంతరాయం

**బాలాజీ నగర్ విద్యుత్ ఏఈ సాంబశివరావు**



**జవహర్ నగర్ జులై 13 (నినాదం):** 11 కెవి శివాజీ నగర్ పీడర్లో చెట్ల కొమ్మలను కత్తిరించడం విద్యుత్ లైన్ల మెయింటెనెన్స్ పనుల కారణంగా కేసీఆర్ మార్కెట్, ప్రక్కన రోడ్డు సంతోష్ నగర్, సుక్కమ్మ కుంట, విగ్నేశ్వర కాలనీ, భద్రయ్య కుంట, సుభద్రమ కాలనీ, వీకే ఎంక్లేవ్, కళ్యాణ్ సులోచన, శ్రీ రామ్ నగర్, మార్వాడి లైన్ ,గవర్నమెంట్ హాస్పిటల్, ప్రాంతాల్లో సోమవారం ఉదయం 10 గంటల నుండి ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నా మని వినియోగదారులు సహకరించాలని బాలాజీ నగర్ విద్యుత్ ఏఈ సాంబశివరావు ఒక ప్రకటనలో తెలిపారు.

# రోడ్డు విస్తరణను తగ్గించండి




**అల్వాల్, జులై 13 (నినాదం) :** రాజీవ్ రహదారి విస్తరణ ను తగ్గించాలని బాధితులు ప్రభుత్వాన్ని కోరారు రాజీవ్ రహదారి సికింద్రాబాద్ ప్యారడైజ్ నుండి శామీర్పేట వరకు నిర్మించ తలపెట్టిన ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం కోసం రోడ్డుకు ఇరువైపులా స్థల సేకరణకు ప్రభుత్వం మిలిటరీ అధికారుల సమక్షంలో ఇటీవల ఒప్పందం కుదిరిందని బాధితులను కూడా దృష్టిలో పెట్టుకొని నష్ట పరిహారం విషయంలో గవర్నమెంట్ రేటుకు రెండింతలు నష్టపరిహారం చెల్లించాలని అల్వాల్ రైతు బజార్ రోడ్డుపైన ప్లే కార్డ్స్ ఉపయోగించి నిరసన వ్యక్తం చేశారు .ఉన్న స్థలం కానీ ఇండ్లు కానీ కోల్పోవడం వలన తమ భవిష్యత్తు పూర్తిగా అంధకారం అవుతుందని బాధితులు అన్నారు. 200 అడుగుల రోడ్డు విస్తరణ ను తగ్గించాలని లేదంటే నష్టపరిహారం రెండింతలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ రహదారి ప్రాపర్టీ ఓనర్స్ జేఏసీ చైర్మన్ సతీష్ గుప్తా , డాక్టర్ సుధాకర్, ప్రకాష్ రెడ్డి విద్యాసాగర్ ,కృష్ణ, కొండల్ రెడ్డి మల్లేష్ గౌడ్ , ఈశ్వర్ గౌడ్ సిపి సురానా మరియు పెద్ద ఎత్తున సీనియర్ సిటిజన్స్, లోతుకుంట సరస్వతి నగర్ , బొల్లారం వాసులు పాల్గొన్నారు.

# వరుణ దేవుడా కరుణించవయ్యా

**వర్షాలు కురవాలని శివాలయంలో ప్రత్యేక పూజలు**
**6 గంటల పాటు శ్రీ లలితా పారాయణం చేసిన మహిళా భక్తులు**



**జమ్మికుంట, జులై 13 (నినాదం) :** సకాలంలో వర్షాలు కురవాలని జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో ఆదివారం శ్రీ భవాని భజన మండలి ఆధ్వర్యంలో ఉదయం 8:30 నుండి మధ్యాహ్నం రెండు గంటల 30 నిమిషాల వరకు ఏకధాటిగా 6 గంటల పాటు శ్రీ లలితా పారాయణాన్ని ఆలపించిన మహిళా భక్తులు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మండలేముల వేణుగోపాల శర్మ మాట్లాడుతూ, వర్షాకాలం మొదలైనప్పటికీ అనుకున్న రీతిలో వర్షాలు పడకపోవడంతో శివాలయంలో శ్రీ భవాని భజన మండలి భక్తులు శ్రీ లలిత దేవి అమ్మవారి పారాయణాన్ని భక్తిశ్రద్ధలతో 15 పర్యాయాలు చదివి అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారని తెలిపారు. మహిళలు ఉదయం 8:30 నుండి మధ్యాహ్నం రెండున్నర గంటల వరకు శ్రీ లలితా పారాయణాన్ని భక్తిశ్రద్ధలతో ఆలపించి వర్షాలు సకాలంలో కురిసి రైతులకు కష్టాలు లేకుండా ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలని ఆ భగవంతుని ప్రార్థించిన పేర్కొన్నారు. భజన అనంతరం అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో వారికి భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. అన్నపూర్ణ సేవా సమితి సభ్యులతో పాటు భవాని భజన మండలి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రంజిత్‌కు ఘన సన్మానం

**గౌడ కులస్తుల సమస్యల పై నిరంతరం పోరాటం చేస్తా : రంజిత్ కుమార్ గౌడ్**



**జమ్మికుంట, జూలై 13 (నినాదం న్యూస్) :** సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్య క్షుడిగా గండి రంజిత్ కుమార్ గౌడ్ ఎంపిక కావడం పట్ల జమ్మికుంట పట్ట ణంలోని చాణిక్య, విస్ డమ్ కళాశాల యజమా న్యం శాల్వా పూలమాల తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల యజమాని దెబ్బట రవీందర్ మాట్లాడుతూ గీత కార్మికుల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందించడంలో పాటు గత 20 సంవత్సరాలుగా పాత్రికేయ వృత్తిలో రాణిస్తూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అధికారులు స్పందించి సత్వర చర్యలు అందించేలా కృషి చేస్తున్న గండి రంజిత్ కుమార్ గౌడ్ సేవలు అభినందనీయమని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో విస్డం కళాశాల ప్రిన్సిపల్ విజేందర్ రెడ్డి తో పాటు ప్రభాకర్ మల్లారెడ్డి రవీందర్ శ్రీనివాస్ సదానందం సంపత్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై దాడి హేయమైన చర్య

**నియోజకవర్గ మల్లన్న టీం వైస్ ఇన్‌చార్జ్ దాట్ల శ్రీనివాస్**




**జమ్మికుంట, జులై 13 (నినాదం) :** బీసీల సంక్షేమం కొరకు గలమెత్తిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై అతనికి సంబంధించిన మెడిపల్లిలోని క్యూ న్యూస్ ఛానల్ ఆఫీస్ పై జాగృతి కార్యకర్తలు నాయకులు చేసిన దాడి హేయమైన చర్య అని హుజురాబాద్ నియోజకవర్గం మల్లన్న టీం వైస్ ఇంచార్జ్ కొండపాక మున్నూరు కాపు సంఘం జనరల్ సెక్రటరీ దాట్ల శ్రీనివాస్ అన్నారు. బీసీ రిజర్వేషన్ల గురించి పోరాటం చేసింది బీసీలు అని ఎలాంటి సంబంధం లేని ఎమ్మెల్సీ కవిత బీసీ రిజర్వేషన్ సాధించడం మాతోనే సాధ్యమైందని ప్రకటించడం సరైన పద్ధతి కాదని దానిని ఖండించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై అతని ఛానల్ పై జాగృతి నాయకురాలు కల్వకుంట్ల కవిత వారి అనుచరుల మీద తక్షణమే పోలీస్ శాఖ వారు కేసు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పేర్కొన్నారు. దాడి చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చూశారు. న్యూస్ ఆఫీస్ పై జాగృతి గుండాలు దాడి చేసి ఆఫీసులోని ఫర్నిచర్ ధ్వంసం చేయడమే కాకుండా అక్కడ ఉన్నటువంటి సిబ్బందినీ భయభ్రాంతులకు గురిచేసి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బడుగుల గొంతుక వినిపించే న్యూస్ ఛానల్ పై దాడి చేయడం అంటే రెండు కోట్ల మంది బీసీల మీద దాడి చేయడమేనని అన్నారు. ఈ దుశ్చర్య మీద ప్రభుత్వం దృష్టి సారించి తక్షణమే దోషులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

### హుజురాబాద్ ఆల్ఫోర్స్‌లో విజయవంతమైన
## ఉచిత హెల్త్ చెకప్ క్యాంప్



**జమ్మికుంట, జులై 13 (నినాదం) :** హుజూరాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ పాఠశాలలో ఆదివారం విజేత చిల్డ్రన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత హెల్త్ చెకప్ కు విశేష స్పందన లభించినట్లు విజేత పిల్లల హాస్పిటల్, ఆదిత్య ఐ కేర్ యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపారు. విజేత పిల్లల హాస్పిటల్ ఆదిత్య ఐ కేర్ వారి సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆల్ ఫోర్స్ పాఠశాల విద్యార్థులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ నరేందర్ రెడ్డి ఆదిత్య విజేత హాస్పిటల్స్ యజమాన్యాన్ని అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాలకి పిల్లల వైద్య నిపుణుడైన గంధం రవివర్మ పిల్లలను పరీక్షించి, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సమస్యల ఆధారంగా పిల్లలకు ఉచిత మందులు అందించారు. అలాగే కంటి పరీక్షలు, రక్త నమూనాలు సేకరించి బ్లడ్ గ్రూప్ తెలియజేశారు. ఈ సందర్భంగా పిల్లల వైద్య నిపుణులు మాట్లాడుతూ విద్యార్థులు బలమైన ఆహారం తీసుకోవాలని, పిల్లలకు సెల్ ఫోన్ ని దూరంగా ఉంచాలని, అలాగే చిన్న సమస్యలకు సైతం సొంత వైద్యం చేయకుండా, డాక్టర్ గారిని, సంప్రదించాలని తెలియజేశారు. తదనంతరం ఆల్ఫోర్స్ విద్యాసంస్థల ఛైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు సరైన ఆహారం తీసుకుంటే ఎదుగుదల బాగుంటుంది అని, ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉండవని, అలాంటప్పుడే విద్యార్థుల హాజరు శాతం కూడా ఎక్కువ నమోదు అయ్యే అవకాశం ఉందని, అప్పుడే చక్కగా నేర్చుకుంటారని తెలియజేశారు. తదనంతరం ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన డాక్టర్ రవివర్మ, అలాగే హాస్పిటల్ యాజమాన్యాన్ని శాల్వాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విజేత హాస్పిటల్స్ నిర్వాహకుడు దేవేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, హాస్పిటల్ సిబ్బంది ఆదిత్య ఐ కేర్ సిబ్బంది అనిల్ కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు..

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**జమ్మికుంట, జూలై 13 (నినాదం) :** జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ 1997 – 98 గౌతమి హైస్కూల్లో2005–2006 పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు అపూర్వ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకొని విద్యార్థుల అనుభవాలను వెలిబుచ్చారు. గురువుల బోధన వల్ల సంస్కృతి సంప్రదాయాలు కాపాడుతూ స్థిరపడ్డామని తెలిపారు. అనంతరం విద్యా నేర్పన గురువులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఆవాల రాజా రెడ్డి , శీలం శ్రీనివాస్, ఆకుల రాజేందర్, గుడికందుల సుదర్శన్, బుర్ర శివయ్య, వీరప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి , యుగంధర్ రెడ్డి, రాజిరెడ్డి, వేణుమాధవ్, రమేష్ తో పాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కుమార్తెను అభినందించిన లయన్స క్లబ్ సభ్యులు



**కరీంనగర్, జులై 13(నినాదం) :** ప్రతిష్టాత్మక ఐఐటి ఖారగ్పుర్లో సీటు సాధించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కుమార్తెను అభినందించిన లయన్స క్లబ్ ఒలింపిక్ అసోసియేషన్ ప్రతినిధులుభారత దేశంలోని ప్రతిష్టాత్మక ఐఐటి పరీక్షలు అత్యుత్తమ మార్కులను సాధించి భారతదేశం లోని ప్రతిష్టాత్మక ఐఐటీలో ఒకటైన ఖారగ్పుర్ సీటు సాధించిన ఆల్ ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి కుమార్తెను అభినందించిన సందర్భంగా లయన్స్ క్లబ్ ఒలంపిక్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నరేందర్ రెడ్డి గారి యొక్క విజయ ప్రస్థానాన్ని వారి కూతురు సైతం కొనసాగించడం హర్షించదగ్గ విషయమని తండ్రికి తగ్గ కూతురు అన్నట్టు చిన్ననాటి నుండి చదువు పట్ల మక్కువ చూపెడుతూ, తరగతి గదిలో సైతం చురుకుగా వ్యవహరిస్తూ, వివిధ పరీక్షల్లో పై చేయి సాధించడం చాలా హర్షించదగ్ %ంఅఎస్త్ర% విషయమని తెలిపారు.ఇ%శ్రీ%టీవల కాలంలో నిర్వహింపబడినటువంటి ఐఐటి అడ్వాన్స్ పరీక్షలో అత్యుత్తమ మార్కులు సాధించి భారతదేశంలోని ప్రతిష్టాత్మక ఐఐటీల్లో ఒకటైన ఖారగ్పూర్ లో సీటు సాధించడం చాలా చారిత్రాత్మక విజయమని మరియు భవిష్యత్తులో ఇదే స్ఫూర్తితో మరిన్ని అత్యుత్తమ విజయాలతో కెరీర్ ను కొనసాగించి అనుకున్నటువంటి లక్ష్యాలను నెరవేర్చి కరీంనగర్ జిల్లా కీర్తి ప్రతిష్టలను రెట్టింపు చేయాలని వారు ఆకాంక్షించారకు మార్తె విజయానికి అన్నివేళలా సహకరించి విశ్వాసాన్ని పెంపొందించి అపూర్వ విజయం సాధింపచేసిన తల్లిదండ్రులైన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గారిని వారి సతీమణి డాక్టర్ వనజా రెడ్డి ని సత్కరించి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ తన కూతురు జాతీయ స్థాయి పరీక్షలో అపూర్వ సాధించడమే కాకుండా ప్రతిష్టాత్మక ఐఐటి ఖారగ్పూర్ లో సీటు సంపాదించడం కైవసం చేసుకోవడం చాలా గొప్ప విషయం అని తెలిపారు. లిప్రతి విద్యార్థి తల్లిదండ్రులను ఆశయాలకు అనుగుణంగా కృషిచేసి లక్ష్యాలను సాధించాలని తద్వారా తల్లిదండ్రులకు గొప్ప బహుమానంగా ఇచ్చిన వారవుతారని సూచించారు.ముఖ్యంగా అధ్యాపకులు బోధించిన విషయాలను ఎప్పటికప్పుడు సాధన చేసి విషయాలను పట్టు సాధించి ఘనవిజయం వైపు పయనించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు డాక్టర్ కెప్టెన్ లయన్ బి .మధుసూదన్ రెడ్డి , లయన్ జగదీశ్వర చారి , లయన్ రమేష్ , లయన్ రాజేందర్ రెడ్డి , లయన్ అరబింద్ బాబు , ఒలంపిక్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గసిరెడ్డి జనార్దన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి


**నిరుద్యోగులకు శుభవార్త చెప్పిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**జమ్మికుంంట, జూలై 13 (నినాదం) :** హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి నిరుద్యోగ యువతీ యువకులకు శుభవార్త తెలిపారు. ఈనెల 21 సోమవారం రోజున హుజురాబాద్ సిటీ సెంటర్ లో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు సాధించుకోవాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 21 ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సిటీ సెంట్రల్ హాల్లో జాబ్ మేళా నిర్వ హించబడుతుందని ఈ జాబ్ మేళాకు సుమారు 70 ప్రముఖ కంపెనీల ప్రతినిధులు హాజరుకానున్నారని ఆయన తెలిపారు. సుమారు 3000 మంది నిరుద్యోగుల కు ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయని అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ జాబ్ మేళాలో ఉద్యోగాలు లభిస్తాయని వారు సూచించారు. పదవ తరగతి నుండి మొదలుకొని ఇంటర్ డిగ్రీ బిటెక్ పీజీ చేసిన విద్యార్థిని విద్యార్థులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చునని వారు పేర్కొన్నారు. అనుభవం లేకుండా ఫ్రెషర్స్ కు అవకాశాలు ఉన్నాయని ఇది మీ కెరీర్‌కు అద్భుతమైన అవకాశమని దీనిని సద్వినియోగం చేసుకోవాలని హుజురాబాద్ యువత భవిష్యత్తు కోసం అవకాశం కల్పించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు.

### కరీంనగర్ మహిళా
## సీఐపై కేసు నమోదు

**గృహ హింస కేసులో యువకుడి ఆత్మహత్య**



**కరీంనగర్, జులై 13(నినాదం) :** గృహ హింస కేసును పర్యవేక్షిస్తున్న మహిళా సీఐకి ఊహించని షాక్ తగిలింది. భార్యాభర్తల మధ్య వచ్చిన గొడవలతో భార్య గృహ హింస కేసు పెట్టడంతో.. ఆ కేసును పర్యవేక్షిస్తున్న సీఐ. యువకుడి మృతికి కారణమైందనే ఆరోపణలతో ఆమెపై కేసు నమోదు కావడం సంచలనంగా మారింది. కరీంనగర్ మహిళా పోలీస్‌స్టేషన్ సీఐ శ్రీలతపై కేసు నమోదు కావడం పోలీసు వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళ్తే, కరీంనగర్ మహిళా పోలీస్ స్టేషన్ సీఐ శ్రీలతపై చొప్పదండి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదయ్యింది. తమ కొడుకు మృతికి కారణం సీఐ శ్రీలతతో పాటు అత్తింటి వారి వేధింపులే కారణమని మృతుడి తండ్రి కదారి లింగయ్య చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది. గృహ హింస కేసులో బయటకు రాకుండా చేస్తానని పలు మార్లు సీఐ శ్రీలత బెదిరించా రని.. భయంతో తనకొడుకు కదారి శ్రావణ్ కుమార్ చనిపోయాడని ఫిర్యాదు చేశాడు. దీంతో సీఐతో పాటు మృతుడి భార్య బంధువులపై చొప్పదండి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది.చొప్పదండికి చెందిన కదారి శ్రావణ్ కుమార్ 34 కు కరీంనగర్ కు చెందిన బత్తుల నీలిమతో 2021 లో వివాహం అయ్యింది. వీరికి నాలుగే ండ్ల పాప కూడా ఉంది. భార్యాభర్తల మధ్య గొడవ జరిగి 2024లో నీలిమ తన తల్లిగారి ఇంటికి వెళ్లి ఉంటోంది. కుటుంబ కలహాలు ముదిరి శ్రావణ్ పై నీలిమ కరీంనగర్ మహిళా పోలీస్ స్టేషన్ లో గృహహింస, వరకట్న వేధింపుల కేసు నమోదు చేసిందని మృతుడి తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నాడు.అయితే ఈ కేసులో మహిళా స్టేషన్ సీఐ శ్రీలత పలుమార్లు తన కొడుకును బెదిరించిందనీ ఈ కేసులో బెయిల్ కోసం రావాల్సిందిగా స్టేషన్ నుంచి ఫోన్ వచ్చినట్లు చెప్పాడు. స్టేషన్ కు వెళితే కొడతారనే భయం తో తన కుమారుడు పురుగుల మందు తాగి చనిపోయి నట్లు మృతుడి తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీంతో కరీంనగర్ మహిళా పోలీస్ స్టేషన్ సీఐ శ్రీలతపై చొప్పదండి స్టేషన్ లో కేసు నమోదైంది. ఈ కేసులో కోడలు నీలిమతో పాటు మరో ఐదుగురిపై కేసు నమోదైంది.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై దాడిని బీసీలపై జరిగిన దాడిగా ఖండిస్తున్నాం

**జక్కే వీరస్వామి గౌడ్ సర్వాయి పాపన్న రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు**



**జమ్మికుంట,జూలై 11 (నినాదం) :** ఎమ్మెల్సీ బీసీ ఉద్యమకారుడు తీన్మార్ మల్లన్న పై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రోత్బలముతో అగ్రకుల దురంకారంతో ఈ దాడిని ప్రోత్సహించడం జరిగిందని తీన్మార్ మల్లన్న పై కాదు ఇది బీసీసమాజం పైజరిగిన దాడి అని సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్ తీవ్రంగా మండి పడ్డారు.మంగళవారం జమ్మికుంట మండలం తనుగుల గ్రామంలో ప్రేస్ మిట్ లో మాట్లాడుతు బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 33 శాతం నుండి 22 శాతానికి తగ్గించిన ఘనత గత బీఆర్ఎస్ పార్టీదని బీసీల గురించి మాట్లాడే అర్హత కల్వకుంట్ల కుటుంబానికి లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు అనే పేరుతో కల్వకుంట్ల కవిత అగ్రకుల దురంకారంతో తెలంగాణలో ఈ బీసీ దుకాణం ప్రారంభమైందని కేసీఆర్ ఆడుతున్న నాటకంలో బీసీలను పావులుగా వాడుకుంటుంన్నారని నిజంగా బీసీల మీద ప్రేమ ఉంటే మీ తండ్రిగారు మీ పార్టీకి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను తీసేసి ఒక బీసీని వర్కింగ్ ప్రెసిడెంట్ గా ప్రకటించమని డిమాండ్ చేయాలని అదేవిధంగా దమ్ముంటే బిఆర్ఎస్ పార్టీకి ముఖ్యమంత్రి బీసీగా ప్రకటించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలుగా ఒక బీసీ మహిళను ప్రకటించి దమ్ముంటే అసెంబ్లీలో ఫ్లోర్ లీడర్ గా ఒక దళిత నాయకుని ప్రకటించాలని వీరస్వామిగౌడ్ డిమాండ్ చేశారు తెలంగాణ మొత్తం మీద కెసిఆర్ ఒక దుకాణం కేటీఆర్ ఒక దుకాణం హరీష్ రావు ఒక దుకాణం కల్వకుంట్ల కవిత ఒక దుకాణం మీ కుటుంబంలో మీరే నాలుగు దుకాణాలు ఓపెన్ చేసి మరోసారి బీసీలను మోసం చేయాలని చూస్తున్నారని ఈ కుట్రలు బీసీలు గమనించి తగిన గుణపాఠం చెప్పాలని తీన్మార్ మల్లన్న పై చేసిన దాడిని కవిత వెంటనే క్షమాపణ చెప్పాలని లేదంటే బీసీ సమాజం మీ వెంటాడుతుందని బీసీ కుల సంఘాలు ఏకమై మీకు బుద్ధి చెప్పేరోజు వస్తుందని తెలంగాణలో మీ దుకాణాలు త్వరలో మూతపడే విధంగా బీసీలు ఉద్యమిస్తారని మీ కుటుంబ సభ్యులు బీసీల గురించి ఎస్సీలు గురించి ఎస్టీల గురించి మాట్లాడే హక్కు లేదని వీరస్వామిగౌడ్ అన్నారు బీసీలు రాజకీయంగా చైతన్యం అవుతుంటే ఓర్వలేని తనంతో దాడులు చేయటం ఏంటని వీరస్వామిగౌడ్ మడ్డిపడ్డారు.ఈ కార్యక్రమంలో రాష్ట గౌరవ అధ్యక్షులు జోగు రవికుమార్ గౌడ్ రాష్ట ప్రధాన కార్యదర్శి సోమన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్బుల కృషి హర్షణీయం



**కౌమార యువతలో జీవన నైపుణ్యాల అభివృద్ధికి**
**ప్రథమ ఉప గవర్నర్ లయన్ మోర భద్రేశం**

**కరీంనగర్, జులై 13 (నినాదం) :** ఏఐ యుగపు డిజిటల్ కౌమార యువతలో జీవన నైపుణ్యాలు పెంపొందించడానికి కోట్ల రూపాయలు వెచ్చించి లయన్స్ అంతర్జాతీయ సంస్థ ఎనలేని అమూల్యమైన కృషి చేస్తున్నదని ప్రథమ జిల్లా ఉప గవర్నర్ మోరె భద్రేశం అన్నారు. కరీంనగర్‌కు చెందిన సిద్ధార్థ విద్యా సంస్థలో లయన్స్ క్లబ్ ఆఫ్ శాతవాహన ఏర్పాటు చేసిన రెండు రోజుల ఉపాధ్యాయ శిక్షణా కార్యశాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, నేటి పిల్లలు అవాంఛనీయ అలవాట్లకు బానిసలు అవుతున్నారని, వారిలో సకారాత్మక మార్పులను తేవడానికి అంతర్జాతీయ లయన్స్ సంస్థ పాఠశాల టీచర్లకు శిక్షణ ఇస్తూ, ఆ శిక్షణ పొందిన ఉపాధ్యాయులు తిరిగి తమ విద్యార్థులకు శిక్షణ ఇవ్వడానికి సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ కౌమార యువతలో నైపుణ్యాల బోధన తర్వాత ప్రతి విద్యార్థికి ధృవపత్రం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిద్ధార్థ పాఠశాలల అధిపతి దాసరి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ నేటి పాఠశాల యువతకు తగిన వ్యక్తిత్వ నిర్మాణానికి సంబంధించిన శిక్షణ తరగతులు అవసరమని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని తమ పాఠశాలలో అమలు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన లయన్ డి. తిరుపతి రెడ్డితో పాటు కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి, గాలిపల్లి వెంకట్, కె రాజెందర్ రెడ్డి, ఇనుగుర్తి రమేష్, వి జగదీశ్వరాచారి, మాస్టర్ ట్రేనర్ కె రేణుక, శశికాంత్ వర్మ, జి. చంద్రశేఖర్, పి సురెందర్, సిద్ధార్థ పాఠశాలలకు చెందిన 30 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలి

**పంచాయతీ కార్మికుల కనీస వేతనం**
**26 వేల రూపాయలు చెల్లించాలి**
**సీఐటీయూ జిల్లా సెక్రెటరీ**
**కొప్పుల శంకర్ డిమాండ్**



**జమ్మికుంట జులై 13 (నినాదం) :** గ్రామపంచాయతీ కార్మికుల హుజురాబాద్ మండల జనరల్ బాడీ సమావేశం స్థానిక సిఐటియు అమాలి కార్యాలయంలో శనిగరపు కొమురయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా కొప్పుల శంకర్ మాట్లాడుతూ, పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలని, ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని, పంచాయతీ కార్మికుల ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం 26,000 చెల్లించాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాల నుండి పోరాడుతున్న కార్మికులకు, ప్రభుత్వం గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు, కార్మికుల అకౌంట్లోకి నేరుగా చెల్లిస్తానని మాట ఇచ్చి, ఇప్పటికీ అమలు చేయడం లేదని, అలాగే పిఎఫ్ ,ఈఎస్ఐ ప్రమాద బీమా, సౌకర్యాలు కల్పించాలని, ఆన్లైన్లో పేర్లు నమోదు లేని కార్మికులకు సమాన వేతనం ఇవ్వాలని నమోదు చేయాలని, గతంలో కార్మికులకు ఇచ్చిన జీవోలను అమలు చేయాలని, అర్హులైన కార్మికులందరికీ స్పెషల్ స్టేటస్ హోదా కల్పించాలని, గత ప్రభుత్వం మాదిరిగానే కాలయాపన చేయకుండా కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చి వారి సమస్యలు పరిష్కరించాలని లేనట్లయితే పంచాయతీ కార్మికులను గ్రామస్థాయిలో ఐక్యం చేసి మరో సమ్మె పోరాటానికి సన్నద్ధం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి మహంకాళి కొమురయ్య, మండల్, నాయకులు, తునికి సుధాకర్, లింగయ్య, మొగిలి, ఉమ్మడి శ్రీకాంత్, రాజు, మనక్క, సంపత్, నరేష్ ,నితిన్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గీతా పారిశ్రామిక సంఘం అత్యవసర సమావేశం

**సర్వాయి పాపన్న గీతా పారిశ్రామిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరశురాం గౌడ్**



**కరీంనగర్, జులై 13 నినాదం) :** సర్వాయి పాపన్న గీతా పారిశ్రామిక సంఘం రాష్ట్ర శాఖ ఆదివారం రోజు కరీంనగర్ పట్టణంలో సంఘ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరశురాం గౌడ్ అధ్యక్షన అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న గీతా పారిశ్రామిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరశురాం గౌడ్ మాట్లాడుతూ,రాష్ట్రంలో దాదాపు రెండు లక్షల మంది గీతా కార్మికులం గీతావృత్తి పై ఆధార పడి జీవనం కొనసాగిస్తున్నమన్నారు. అట్టి కార్మికుల పొట్టగొడుతూ గీతావృత్తికి కళంకం ఏర్పడే విధంగా కొందరు దురాశ పరులు ప్రమాదకరమైన రసాయనాలతో కల్లు తయారు చేసి, అదే చెట్టుమీది కల్లుని అబద్దాలు చెప్పి కల్లుకున్న పేరును అమ్ముకొని సొమ్మజేసుకుంటున్నారని ఈ చర్యను సమావేశం తీవ్రంగా ఖండించిందని తెలిపారు. ఇందుకు బాధ్యులైన కల్తీకల్లు వ్యాపారులను కఠినంగా శిక్షించాలని ఈ సమావేశం తీర్మాణించిందని, చెట్టుమీది నుండి పడిపోయి అంగవైకల్యంగా చెందిన వారికి, చనిపోయిన వారికి చెల్లించవలసిన ఎక్స్ గ్రేషియాకు ప్రభుత్వం ప్రకటనలే తప్ప నిధులు విడుదల చేయడం లేదని, ఎన్నోమార్లు ప్రభుత్వనికి ఈ విషయంగా వినతి పత్రాలు ఇచ్చిన ప్రభుత్వం స్పందించడం లేదని, గీతా కార్మికులు ప్రమాదాల బారిన పడకుంగా ఇస్తామన్న కాటమయ రక్షణ కవచాలు ఇంకా చాలా మందికి ఇవ్వనే లేదన్నారు. ఊరూర గల్లీగల్లీక్ బెల్టు షాపులు పెట్టి చట్టవ్యతి రేకంగా ప్రభుత్వమే చీప్ లీక్కర్ను అమ్మడానికి మిక్కిలి నీతి బాహ్యమైన చర్య విచ్చల విడి మద్యం అమ్ముతున్న కారణంగా ఆడవారిపైన అత్యాచారాలు జరుగుతున్నాయని, యువకులు తాగాబోదులుగా మారుతున్నారని, ఆరోగ్యాలు కోల్పోయి ఆసుపత్రుల పాలైతున్నారని, పెదకుటుంబాలు ఆర్థిక సంక్షోభాలు, ఆరోగ్య సమస్యలు ఎదుర్కోంటున్నారన్నారు. కనుక ఈ మూడు సమస్యల పైన కరీంనగర్ జిల్లా కలెక్టర్ ముందు పెద్ద ఎత్తున ధర్నాచేయబోతున్నామని రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరశురాం గౌడ్ తెలిపారు. కల్తీకల్లును అరికట్టాలి, పర్యవేక్షణ చర్యలు పటిష్టంగా చేపట్టాలి, కల్తీకల్లు పేరుతో పల్లెల్లోని గీతా కార్మికులు వేధించవద్దని,చట్ట వ్యతిరేఖ బెల్టు షాపులు వెంటనే మూసి వేయాలని, పెండింగ్ ఎక్స్రేషియాకు వెంటనే సరిపోయినన్ని నిధులు విడుదల చేయాలని సర్వాయి పాపన్న గీతా పారిశ్రామిక రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరశురాం గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరగోని పెంట, సంధినూరి మల్లేశం గౌడ్, బిమ్మటి రాజమల్లు , బుర్ర పరాశురాం గౌడ్ , రాంశంకర్ గౌడ్, బుర్ర నర్సయ్య గౌడ్, పి.అంజనేయులు గౌడ్ ,బోడిగె పర్శారములు గౌడ్, అయిలయ్య గౌడ్, బి. రాజయ్య గౌడ్, దాసరిఐలన్న, బల్లాల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు

# ముగిసిన భాగవత సప్తాహం

**-ఆధ్యాత్మికతనే ఆలంబనగా అలరించిన ఆనందం**



**కమాన్ పూర్ (మంథని) జూలై 13 (నినాదం) :** మంథని పట్టణంలోని వీధిలో గల స్వర్గీయ శృహవాది సరోజినీ దేవి నరసయ్య స్వగృహంలో వారి కుమారులు మహావాది సుధీర్, సతీష్ కుమార్, విజయ్ కుమార్ లు వారి మాతృమూర్తి సంవత్సరీకమును పురస్కరించుకొని ఏర్పాటు చేసిన శ్రీ భాగవత సప్తహ జ్ఞాన యజ్ఞం ఆదివారం ఘనంగా ముగిసింది. పురాణ శిరోమణి బ్రహ్మశ్రీ మారుపాక సత్యనారాయణ ప్రవచనం భక్తులను మంత్రముగ్ధులను చేసింది. అలాగే బ్రహ్మశ్రీ కొల్లారపు వెంకటరాజం భాగవత పారాయణం చేశారు. 8 రోజులపాటు నిర్వహించిన ఈ దైవిక కార్యక్రమంలో పట్టణంలోని అన్ని వాడలకు చెందిన భక్తులు 8 రోజులపాటు హాజరు కావడం ఎంతో సంతోషంగా ఉందని మహావాది సుధీర్ తెలిపారు. 8 రోజులపాటు ఈ కార్యక్రమం సందర్భంగా వచ్చిన భక్తులకు మధ్యాహ్నం అల్పాహారం, సాయంత్రం భోజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అలాగే చివరి రోజు అయిన ఆదివారం రోజున మహా అన్నదాన కార్యక్రమం సహస్ర ప్రభోజనంలో పట్టణ ప్రజలందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రుక్మిణి శ్రీకృష్ణ కళ్యాణం వేడుకలు వేదమూర్తులైన రామడుగు శ్రీరాములు, దుద్దిళ్ళ మారుతి, అవధానుల కిషోర్, పెంజర్ల సురేష్, మారుపాక జెఫ్రీ, గొలువుల శాస్త్రోక్తంగా జరిపించారు. అనంతరం సాయంత్రం పట్టణ పురవీధుల గుండా భాగవతం గ్రంధమును నిర్వాహకులు తల మీద పెట్టుకొని ఊరేగించారు. మహిళా భక్తులు కోలాటం, భక్తి పాటలతో అలరించారు. శ్రీ దత్తాత్రేయ ఆలయం వరకు కొనసాగిన ఈ కార్యక్రమం అనంతరం స్వామివారిని ఘనంగా సత్కరించి సాగనంపారు.

# ఎవరితో పెట్టుకున్నా ఉపాధ్యాయులతో పెట్టుకోవద్దు

**-ఎంపీ ఈటల రాజేందర్**



కమలాపూర్ జులై 13 (నినాదం న్యూస్) ఎవరితో పెట్టుకున్నా ఉపాధ్యాయులతో పెట్టుకోవద్దు ఎందుకంటే ప్రజల ఆలోచనలపై ముద్ర వేయగల శక్తి ఉపాధ్యాయులకే ఉంటుందని బీజేపీ నాయకులు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఉపాధ్యాయ వృత్తి చేపట్టి ఆదివారం పదవి విరమణ పొందిన మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు అచ్చే మురళి పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్ మురళి ని శాలువతో సత్కరించారు. అనంతరం ఎంపీ ఈటల మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల గురించి ఈ మధ్య ఎక్కువ చర్చ జరుగుతోందని,ప్రయివేట్ కి పంపించిన తల్లిదండ్రులు అప్పులపాలై మళ్లీ ప్రభుత్వ పాఠశాలలవైపే చూస్తున్నారని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న వారు క్వాలిఫైడ్ టీచర్లు, కమిట్మెంట్ తో పనిచేస్తున్నారని,ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్య పెంచడానికి కృషి చేస్తున్నారని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లల్లో ఉండే సామాజిక స్పృహ, మానవ సంబంధాలు, ఏదన్నా చేయాలనే తపన కాన్వెంట్ స్కూల్స్ లో చదివే పిల్లలకు ఎక్కువ ఉండదని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు గొప్పవారు అయితే టీచర్లను జీవితకాలం గుర్తు పెట్టుకుంటారని అన్నారు. వారికి ప్రేమ పూర్వక సంబంధాలుంటాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పిల్లలు సరిగ్గా చదువుకోక పోతే సమ సమాజం సాధ్యం కాదు. పేదరికం పోదని,నిజమైన విద్య కావాల్సింది గ్రామీణ పిల్లలకే అని అన్నారు.ఎక్కువ స్థలం ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల ను సెమీ రెసిడెన్షియల్ పాఠశాలలు గా అప్ గ్రేడ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాని. ఇతర దేశాల్లో విద్య ఉచితంగా అందిస్తున్నారు. కానీ మన దగ్గర ఇవ్వలేకపోతున్నాం. ప్రభుత్వ పాఠశాలల వైపు తల్లిదండ్రులు చూస్తున్నారు. మీరు అందుకు అనుగుణంగా పని చేయాలని కోరుతున్నానని.పిల్లల సంఖ్యను పెంచడానికి ఇప్పటికే టీచర్లు ప్రయత్నం చేస్తున్నారు మీ అందరికీ అభినందనలు.మురళి రిటైర్మెంట్ అవుతున్నారు. ఆయన ఆరోగ్యంగా ఉండాలి. సామాజిక స్పృహ పెంచేలా పనిచేయాలి.ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడానికి నా వంతు కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్**



**మిర్యాలగూడ జులై 13 (నినాదం):** హైదరాబాదులో బీసీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై దాడి చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ బిసి ఎమ్మెల్సీ అయినటువంటి తీన్మార్ మల్లన్న పై బీ,ఆర్,ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత అనుచరులు %ు% న్యూస్ కార్యాలయంపై మరియు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై దాడి చేయడాని రాష్ట్ర బీసీ సమాజమంతా తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు అలాగే మల్లన్న గన్మెన్లపై విచక్షణ రహితంగా దాడి చేసిన తెలంగాణ జాగృతి గుండాలపై పోలీసు వారు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు బీసీ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై దాడి చేసిన వారిని తక్షణమే గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోకపోతే మాత్రం బీసీలు తిరగబడే అవకాశం కూడా ఉంటుంది తెలంగాణ రాష్ట్రంలో బీసీలు సహనం కోల్పోతే. కవిత బయట తిరిగే అవకాశం కూడా ఉండదని ఆయన హెచ్చరించారు కాబట్టి కార్యాలయంపై మరియు మల్లన్న వ్యక్తిగత సిబ్బంది పై దాడి చేసిన వారందరిపై కఠిన చర్యలు తీసుకోకపోతే మాత్రం బీసీ లందరూ పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో.. దాసరాజు జయరాజ్, యుద్ధం రాజు, నాయిని భాస్కర్, గంగాధర్, అంజి గౌడ్, ఉపేందర్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు

# రాజకీయాలకు అతీతంగా పని చేసే జర్నలిజానికి సంపూర్ణ మద్దతు

**నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**ఎమ్మెల్యేను కలిసిన టిడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీ**



**వరంగల్ జులై13 (నినాదం న్యూస్ ) :** రాజకీయాలకు అతీతంగా సమాజం కోసం పాటుపడే జర్నలిస్టులకు తన సహకారం ఎప్పుడూ ఉంటుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు జక్కుల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నర్సంపేట శాసనసభ్యుడు దొంతి మాధవరెడ్డిని ఆదివారం హనుమకొండ లోని తన నివాసంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన కార్యవర్గ కమిటి మర్యాదపూర్వకంగా కలసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజెఎఫ్ వరంగల్ జిల్లా కమిటీకి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ తన నియోజకవర్గంలో జర్నలిస్టులకు తాను చేయగలిగిన సహాయ సహకారం అందజేస్తానని ఎల్లవేళలా జర్నలిస్టులకు అండగా ఉంటానని తెలిపారు. జర్నలిస్టులు రాజకీయాలకతీతంగా ప్రజా సమస్యలను వెలికి తీసి పరిష్కారం చేయడంలో ప్రధాన భూమిక పోషించాలని సూచించారు. రాజకీయాలకు తావులేని సమాజ చైతన్యం కోసం జర్నలిజం ఉపయోగపడాలని దారి తప్పుతున్న వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు జర్నలిజం ఉపయోగపడాలని అటువంటి సమాజ హిత జర్నలిజానికి ప్రభుత్వాలు ,ప్రతిపక్షాలు ఎప్పుడు జవాబుదారీగా పని చేస్తాయని అన్నారు. తను చేయగలిగిన సహకారం జర్నలిస్టులకు తప్పనిసరిగా అందజేస్తామన్నారు. ఎమ్మెల్యే దొంతిని కలిసిన వారిలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు జక్కుల విజయ్ కుమార్ , టిడబ్ల్యూజేఎఫ్ ప్రధాన కార్యదర్శి బొట్లస్వామిదాస్, ఉపాధ్యక్షుడు వెల్ది రాజేందర్, సంయుక్త కార్యదర్శి ఉన్నారు.

# వ్యాసాల ప్రతుల పుస్తకం అందించిన నరసింహా స్వామి



**కమలాపూర్ జులై 13 (నినాదం న్యూస్):** హైదరాబాద్, నాంపల్లిలోని తెలంగాణ ఫోర్త్ క్లాస్ ఎంప్లాయూస్ భవన్ లో జరిగిన తెలంగాణ టీచర్స్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి హాజరైన తెలంగాణ విద్యాశాఖ కమీషన్ చైర్మన్ ఆకునూరు మురళికి తెలంగాణ పాఠశాల విద్యారంగంలోని సమస్యలు తీసుకోవలసిన చర్యలపై వివిధ దినపత్రికలలో తెలంగాణ టీచర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,ముఖ్య సలహాదారు డా ఏరుకొండ నరసింహస్వామి రాసిన వ్యాసాలలో ముఖ్యమైన వాటి ప్రతులను పుస్తక రూపంలో ఆయనకు అందించారు. ఈ పుస్తక రూపంలో తయారు చేసిన వ్యాసాలు తెలంగాణ విద్యా విధానంపై ఇది ఒక సమగ్ర రిపోర్ట్ తయారీకి ఉపయోగపడుతుందని భావిస్తున్నానన్నారు. ఈ రిపోర్ట్ అందించడానికి సహకరించిన తెలంగాణ టీచర్ యూనియన్ రాష్ట్ర శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మునగాల మణిపాల్ రెడ్డి, పోలంపల్లి ఆదర్శన్ రెడ్డి , రాష్ట్ర కార్యవర్గానికి నరసింహ స్వామి ధన్యవాదాలు తెలిపారు.

# ఆడక్వాషిని తొలగించి పదోన్నతులు కల్పించాలి

**బంజారా ఉద్యోగుల సంఘం**



**మిర్యాలగూడ జులై 13 ( నినాదం )** ఉపాధ్యాయ పదోన్నతుల్లో ఎస్సీ, ఎస్టీలకు అడ్డంకిగా మారిని అడక్వాషిని తొలగించి పదోన్నతులు కల్పించాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్,నాయకులు గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గోపి నాయక్,కొండ లింగయ్య,భాష్య లు కోరారు.ఆదివారం మిర్యాలగూడలో జరిగిన ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమావేశంలో మాట్లాడుతూ అడాక్వాషి అనేది పదోన్నతులు అడ్డుకోవడానికేనని చెప్పారు.ఖాళీగా ఏర్పడిన ప్రతి పోస్టులు జనరల్ కేటగిరీ కింద మారతాయని అటువంటి పోస్టులలో పదోన్నతులు ఇచ్చేటపుడు రోస్టర్ కమ్ మెరిట్ ప్రాతిపదికన పదోన్నతులు ఇవ్వాలని కోరారు.ఈమేరకు ఎస్సీ, ఎస్టీల ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు అందించినట్లు తెలిపారు.సోమవారం తుంగతుర్తి పర్యటనకు వస్తున్న సిఎం దృష్టికి ఎస్సీ, ఎస్టీ ఎంఎల్ఏ లు, ఎంఎల్సి లు తీసుకవెళ్ళని కోరారు.అవసరమైతే ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ, ఉపాధ్యాయులు సిఎంను కలిసి విన్నవిస్తామని చెప్పారు. సిఎం ప్రత్యేక దృష్టికి సారించి అడక్వాషిని తొలగించి పదోన్నతులు కల్పించేలా ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.సీఎంకు ఎస్సీ, ఎస్టీలపై ప్రత్యేక ప్రేమ వున్నదని అడక్వాషి ఉత్తర్వులు రద్దు చేస్తారనే నమ్మకం ఉందని చెప్పారు.ఎంఎల్ఏ లు వేముల వీరేశం,మందుల సామెలు, ఎంఎల్సిలు అద్దంకి దయాకర్,కేతావత్ శంకర్ నాయక్ లు అడాక్వాషి రద్దు విషయమై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారం చూపాలని కోరారుఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘాల నాయకులు మక్లా నాయక్, సైదులు, వడ్డే రాజు, సైదయ్య, జమ్లా నాయక్,బద్దు నాయక్, శంకర్ నాయక్,నెహ్రూ నాయక్, శ్రీను నాయక్ పాల్గొన్నారు.

# వర్షం కురవాలని చిన్నారులు కప్ప- కాముడి ఆట...

**-పురాతన సాంప్రదాయాలను ఆచరిస్తున్న చిన్నారులు**



**కోదాడ/మునగాల, (నినాదం):** మన దేశంలో ఎన్నో ఆచారాలు, మరెన్నో సాంప్రదాయాలు. కొన్ని మరుగున పడుతుంటే, మరికొన్ని ఇంకా ఆచరణలో ఉన్నాయి. ఆ కోవకు చెందినదే ఈకప్ప– కాముడి( కప్పతల్లి )ఆటలు. ఈ పండుగను సూర్యాపేట జిల్లా మునగాల మండలం ఈదుల తండా లో చిన్నారులు నిర్వహించారు.వానాకాలం మొదలైన వర్షాలు కురవకపోవడంతో చిన్నారు లు పురాతన సాంప్రదాయ పండుగను ఆదివారం జరుపుకున్నారు. వానలు కురవాలని కప్పతల్లి ఆటలు ఆడారు. వాటికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కప్పలను ఒక కాడికి కట్టి, వాటిని వీధుల్లో ఊరేగించారు.గ్రామంలోని ప్రతి ఇంటివారూ కప్పలకు నీళ్లు పోసి అభిషేకం చేశారు. వర్షాలు కురవాలని పంటలు పండాలని వారు కోరుకున్నారు. పాటలు పాడుతూ, భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ పూజలు పాతకాలం నుంచి సంప్రదాయంగా నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఇలా చేస్తే వర్షాలు కురుస్తాయని తమ నమ్మకమని గ్రామస్థులు తెలిపారు.

# ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం



**కమలాపూర్ జులై 13 (నినాదం న్యూస్) :** రాష్ట్ర ముఖ్యమంత్రి స్థానిక సంస్థలలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు కలిపించాలని తీసుకొన్న నిర్ణయానికి కృత్జ్ఞతగా ఆదివారం మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా,బీసి సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్, ఎమ్మెల్సీ బలమూర్ వెంకట్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలోమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య.నాయకులు గుండపు చరణ్ పటేల్, డైరెక్టర్ నారాయణ రెడ్డి,యువజన కాంగ్రెస్ నాయకులు దూడ శ్రీకాంత్, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు బొంకు కుమార్,పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు జిల్లాలో మంత్రి శ్రీధర్‌బాబు పర్యటన




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** మంథని నియోజకవర్గంలోని పలు మండలాల్లో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పర్యటించనున్నారు. జిల్లాలోని మహాదేవ్‌పూర్, మహాముత్తారం, కాటారం, మల్హర్ మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల కార్యక్రమాల్లో పాలొననున్నారు. మహాదేవపూర్ లోని జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో హైదరాబాద్ గివ్ ఎన్‌జీఓ ద్వారా 650 మంది విద్యార్థులకు మంత్రి చేతుల మీదుగా స్కూల్ షూస్, స్పోర్ట్స్ షూస్ అందజేయనున్నారు. బీఎల్ఎం గార్డెన్స్ కమ్యూనిటీ హాలులో కాటారం, మహాముత్తారం, మల్హర్ రావు, మహాదేవపూర్, పలిమెల మండలాల్లోని స్వయం సహాయక మహిళా గ్రూపులకు వడ్డీ లేని రుణాల కింద 70 లక్షలు, భీమ కింద 74 లక్షల చెక్కులను లబ్దిదారులకు అందజేయనున్నారు. అలాగే మహాముత్తారంలో కోటి 20 లక్షలతో నూతనంగా నిర్మించిన ఎంపీడీవో కార్యాలయం భవనం. నూతన పీఏసీఎస్ భవనాన్ని ప్రారంభోత్సవం చేసిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే వనమహోత్సవంలో పాలొని మొక్కలు నాటనున్నారు. అదేవిధంగా మండలంలోని బోర్ల గూడెం నూతన గ్రామపంచాయతీ భవనం, అంగన్వాడి నూతన భవనానికి శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి క్యాంపు కార్యాలయం ప్రకటన విడుదల చేసింది.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**సూర్యాపేట ప్రతినిధి జులై 13 (నినాదం న్యూస్)** 23 సంవత్సరాల క్రితం కలిసి చదువుకున్న బాల్య మిత్రులు ఎంతటి స్థాయిలో స్థిరపడిన చిన్ననాటి తీపి గుర్తులు మదిలో పదిలంగా మిగిలిపోయే ఉంటాయి. అలనాటి మధుర జ్ఞాపకాల దొంతరలో దోబూచులాడుతూనే ఉంటాయి. ఆ రోజులు తిరిగి వస్తే అవధులు లేని ఆనందం. అటువంటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సూర్యాపేట పట్టణం ప్రగతి విద్యా నిలయంలో 2001 బి2002 విద్యా సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ట్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా తమకు చిన్నతనంలో విద్యాబుద్ధులు నేర్పించిన పాఠశాల కరస్పాండెంట్ సుధాకర్ రెడ్డి , గూండా రమేష్ ,నాగయ్య లను ఘనంగా సన్మానించారు. అనంతరం కరస్పాండెంట్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ చిన్ననాటి మిత్రులు తమ స్నేహాన్ని గుర్తు చేసుకుంటూ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించడం సంతోషకరమని పేర్కొన్నారు. విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సెల్ఫీలు దిగి ఆనందంగా గడిపారు. విద్యార్థులు రాము, మల్లికార్జున్, సంతోష్, కమలాకర్, వెంకన్న, రామయ్య ,నాగేందర్ , సైదులు, శ్రీకాంత్ ,శ్రవణ్, ఉదయ్, శ్రీను, శ్రీనివాస్ రెడ్డి యాదగిరి, సందీప్, సైదులు, సురేష్, అనిత, ఉష, రాణి విజయ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ డాక్టర్స్ సెల్ చైర్మన్‌గా మూడ్ రాజీవ్




**నూతనకల్ జూలై 13 (నినాదం)** కాంగ్రెస్ అనుబంధ సంఘం డాక్టర్స్ సెల్ రాష్ట్ర చైర్మన్ గా బక్కహేమ్ల తండా గ్రామం మూడ్ తండ కు చెందిన డాక్టర్ రాజీవ్ నాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ ల సమక్షంలో రాజీవ్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాజీవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పెద్ద బాధ్యత అప్పగించిన పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. గ్రామ నాయకులు,తల్లిదండ్రులు హర్ష వ్యక్తం చేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభించిన చైర్మన్



**కమలాపూర్ జులై 13 (నినాదం న్యూస్) :** మండల కేంద్రంలో ఆదివారం ఇందిరమ్మ ఇండ్లు పొందిన పలువురు లబ్దిదారుల ఇండ్లకు ముగ్గులు పోసి పనులు ప్రారంభించిన కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రవిందర్.అనంతరం మండలంలోని ఉప్పల్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ ఆర్డినెన్స్ తీసుకువచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర రవాణా ,బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మౌటం రమేష్ ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెరమాండ్ల పరశురాములు గౌడ్, మార్కెట్ డైరెక్టర్ సముద్రాల కృష్ణ, విష్ణు దాసు వంశీధర్ రావు ,గూడెపు మొగిలయ్య, వైనాల సాంబయ్య,మస్న చంద్రశేఖర్ ,మారెపల్లి మహేష్ ,మొండెద్దుల నాగరాజు, గణేష్ సత్యపాల్ రాజేష్,పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మాజీ ఎంపీపీ మృతి



**నూతనకల్ జూలై 13(నినాదం):** తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గోరుగంటి వెంకటనర్సయ్య చిన్న కుమారుడు మండల మాజీ ఎంపీపీ లింగంపల్లి గ్రామం ఆదివారం గోరుగంటి మోహన్ రావు(65) సూర్యాపేట అతని నివాసంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మందుల సామేల్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు. బాధిత కుటుంబానికి పరామర్శించారు. ఉమ్మడి మండలంలో గోరుగంటి మోహన్ రావు పలు పదవీ బాధ్యతలు నిర్వర్తించారు. టీడీపీ మండల అధ్యక్షుడుగా, బిక్కుమళ్ల సింగిల్విండో డైరెక్టర్, పీఎస్సిఎస్ చైర్మన్ 1998లో పని చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు 2006లో లింగంపల్లి ఎంపీటీసీ స్థానానికి టిడీపీ నుంచి నూతనకల్ ఎంపీపీగా విజయం సాధించారు. బీఆర్ఎస్ నుంచి రైతు కోఆర్డినేటర్ కొనసాగారు. అతని మరణంతో గ్రామంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి.

# బారసాల వేడుకల్లో మంత్రి తుమ్మల


**దమ్మపేట, జూలై 13(నినాదం):** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అనుచరుడు ప్రముఖ జిల్లా నాయకులు మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరావు మనవడి బారసాల, నామకరణం వేడుకలను గంగారం వాసు గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని బాబుని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో ఉన్న పలువురు అధికార పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, జిల్లా నాయకులు, మండల నాయకులు, పైడి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మండల సమగ్ర అభివృద్ధే లక్ష్యం



**నూతనకల్ జూలై 13(నినాదం)**మండలం అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి చేయాలని మండల కేంద్రంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో సమస్యతో కూడిన ప్లేకార్డ్స్ ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, పెద్దిరెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. అనేక ఏండ్ల నుండి నూతనకల్ మండలం అభివృద్ధికి దూరమైందని జన్నారెడ్డి శ్యాంసుందర్ రెడ్డి భూములను గత 40 ఏండ్లు పైగా వందల ఎకరాలు కొనుగోలు చేసుకుని చిన్న,సన్న కారు రైతులు సేద్యం చేసుకున్న పాలకులు పట్టాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం ఇస్తున్నారని రైతుబంధు, రైతు బీమా, భూమి హక్కులను దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జూనియర్ కళాశాల, మోడల్,గురుకుల పాఠశాలలు లేకపోవడంతో ప్రవేట్ సమస్థల పై లక్షల్లో పైకం చెల్లించాల్సి వస్తుందని. పలు గ్రామాల్లో రోడ్ల మరమ్మతులు,సర్కారు 30 పడకల దావఖాన,మినీ మార్కెట్ యార్డ్,బస్సు షెల్టర్,తోపుడు బండ్ల స్థలం కేటాయించాలి. రేపు జరగబోయే తిరుమలగిరిలో సభలో సీఎం రేవంత్ రెడ్డి ఈ సమస్యను తక్షణమే స్పందించి పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్,పిడమర్తి భరత్, అశోక్, వీరమల్లు, శ్రీను, ప్రవీణ్, సతీష్, సుధాకర్,తోపుడుబండ్ల వ్యాపారులు వెంకటమ్మ, భద్రమ్మ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా సమితి సభ్యుడిగా మారగాని బాలకృష్ణ ఎన్నిక



**డోర్నకల్/మరిపెడ జులై 13(నినాదం న్యూస్):** మహబూబాబాద్ సిపిఐ జిల్లా 3 మహాసభలు ఈనెల 5 6 తేదీల్లో కురవి మండల కేంద్రంలో జరిగిన జిల్లా మహాసభలో మరిపెడ మండలం నీలికుర్తి గ్రామానికి చెందిన మారగాని బాలకృష్ణను జిల్లా సమితి సభ్యునిగా ఎన్నిక చేయడం జరిగింది. మరిపెడ మండల కార్యదర్శి కొనసాగుతున్న బాలకృష్ణను పార్టీ విస్తీర్ణ కోసం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న దానిని గుర్తించి జిల్లా సమితి సభ్యుడిగా ఎన్నిక చేయడం జరిగింది. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు,జిల్లా కార్యదర్శి విజయ సారథి,జిల్లా సహాయ కార్యదర్శి నల్ల సుధాకర్ రెడ్డి సిపిఐ జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.నాకు అప్పగించిన ఈ బాధ్యతని భవిష్యత్తులో పార్టీ విస్తీర్ణ కోసం పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం కోసం అందరిని కలుపుకొని ముందుకెళ్తానని పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు..

# తీన్మార్ మల్లన్న పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**-తీన్మార్ మల్లన్న టీం మండల అధ్యక్షుడు మేనం సంతోష్ పటేల్**



**మల్హర్ జూలై 13 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని ప్రధాన కూడలి హనుమాన్ సెంటర్ వద్ద ఆదివారం తీన్మార్ మల్లన్న టీం మండల అధ్యక్షుడు మేనం సంతోష్ ఆధ్వర్యంలో క్యూ న్యూస్ కార్యాలయం పై జరిగిన దాడిని నిరసిస్తూ ఎమ్మెల్సీ కవిత దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మేనం సంతోష్ మాట్లాడుతూ బీసీ వర్గాలు ఏకమవుతున్న సందర్భాన్ని చూసి ఓర్వలేక తీన్మార్ మల్లన్న పై మరియు క్యూ న్యూస్ కార్యాలయం పై దాడి చేయడం అప్రజాస్వామికమని, ఇలాంటి దాడులకు భయపడే ప్రసక్తే లేదని ఆయన అన్నారు. భవిష్యత్తులో బీసీ రాజ్యాధికారం సాధిస్తామని, ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే సహించేది లేదని సంతోష్ పటేల్ హెచ్చరించారు.

# అసత్య ఆరోపణలు మానుకోవాలి




**మంథని జూలై 13( నినాదం)** ఆర్థిక ఇబ్బందులతో తాము తమ భూములను అమ్ముకోవడం జరిగిందని దానిలోకి పోతారం గ్రామానికి చెందిన జాగిరి సదానందంను లాగి అతనిపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదని రైతులు ఆర్ల సదానందం, బడికల లింగయ్యలు పేర్కొన్నారు. ఆదివారం మంథని ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తాము గత 30 సంవత్సరాలుగా 147 సర్వేనెంబర్ లో గల మూడెకరాల భూమిని అనుభవిస్తూ వస్తున్నామని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలోని ధరణి వచ్చిన తర్వాత తమ భూముల సర్వేనెంబర్ ఎగిరిపోయి తమకు పట్టలేకుండా అయిందని వారు తెలిపారు. తమ భూములను పట్టా చెయ్యాలని అధికారుల చుట్టూ గత పది సంవత్సరాలుగా తిరుగుతున్న ఇప్పటివరకు దానిపై అధికారులు పట్టాలు కూడా ఇవ్వలేదన్నారు. మంథని ఎమ్మార్వో కు తాము మరోసారి దరఖాస్తు చేసుకున్నామని 147 సర్వే నెంబర్లు 19 ఎకరాల భూమి ఉందని ప్రస్తుతం ఆన్లైన్లో మాత్రం తొమ్మిది ఎకరాల భూమి మాత్రమే చూపిస్తుందని దీనిపై పూర్తి సర్వే చేసి తమకు పట్టాలు ఇవ్వాలని మేము కోరడం జరిగిందన్నారు దీనిపైన పరిశీలన చేయడానికి తాసిల్దార్ భూమి కాడికి రావడం జరిగిందని అందులో ఎలాంటి దురుద్దేశాలు గాని ఇంకెలాంటివి కానీ లేవన్నారు. జాగిరి సదానందం తమకు పట్ట చేసేందుకు సహాయ సహకారాలు అందిస్తానని అన్నాడే తప్ప ఆయనకు భూమితో ఎలాంటి సంబంధాలు లేవని వారు తెలిపారు. అసలు జాగిరి సదానముకు ఈ భూమికి ఏమీ సంబంధం లేదని అందులో ఆయనను కావాలనే భధనం చేస్తున్నారని వారు పేర్కొన్నారు. తమకు పట్టాలు రాకుండా అడ్డుకునే ప్రయత్నం చేసేందుకే కారంగుల సురేష్, బడికల సతీష్ లు ఇలాంటి రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని వారు విమర్శించారు. తమ భూమిని బడికిల లింగయ్యకు అమ్ముతున్నానని తాను సదానందముకు అమ్మడం లేదని ఆర్ల సదానందం తెలిపారు. దీనిపై లేనిపోని ఆరోపణలు చేసి జాగిరి సదానందము పై మంథని తాసిల్దార్ పై సత్య ఆరోపణలు చేస్తున్నారని వారు విమర్శించారు. మరోసారి ఇలాంటివి ఆరోపణలు చేయకూడదని వారికి హితవు పలికారు.

# సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

- గంజాయిపై ఉక్కుపాదం మోపుతాం
- మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు తప్పవు
- ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్



**జమ్మికుంట ,జూలై 13 (నినాదం)** సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహనతో ఉండాలని ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్ సూచించారు. ఆదివారం సాయంత్రం సిరిసేడు లో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై క్రాంతి కుమార్ మాట్లాడుతూ.. సైబర్ నేరాలు బాగా పెరిగాయని, ఆన్లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నట్లు తెలిపారు. వాట్సాప్ లో వచ్చే లింకులు ప్రెస్ చేయొద్దని దానితో బ్యాంకులో ఉన్న డబ్బులు కట్ అవుతుందని తెలిపారు. సైబర్ నేరగాళ్ల వలలో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమని పేర్కొన్నారు. మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, ఇతర ఆన్లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నట్లు తెలిపారు. ఏ పోలీసు అధికారి నేరుగా వాట్సాప్ వీడియోకాల్స్ చేయరని, డిజిటల్ అరెస్టులు అని చేసేకాల్స్ వస్తే సంబంధిత పోలీస్స్టేషన్లో వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్ల బలంగా మారిందన్నారు. మారుతున్న టెక్నాలజీ, అందుబాటులోకి వచ్చిన ఏఐ టెక్నాలజీతో మోసగాళ్లు చెలరేగిపోతున్నారని, అప్రమత్తంగా ఉంటేనే నష్టం జరగదన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే తక్షణం 1930లో ఫిర్యాదు చేయాలని సూచించారు.. యువత జలసాలకు అలవాటు పడి డ్రగ్స్, గంజాయి బారిన పడకుండా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా గంజాయి అమ్మకాలు చేస్తున్నట్లు గమనిస్తే తమకు సమాచారం అందించాలని కోరారు. ఒకసారి గంజాయి డ్రగ్స్ కి అలవాటు పడితే బంధుమిత్రుల ద్వారా అప్పులు చేస్తూ చివరికి లోన్ ఆప్స్ ద్వారా అప్పులు చేసి, బెట్టింగ్ యాప్స్ లో డబ్బులు పెట్టుబడి పెట్టి డబ్బులు రాక చివరికి చేసిన అప్పులు చెల్లింపు చేయలేక లోన్ అప్ నిర్వాహకులు పెట్టే టార్చర్ భరించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తమ పిల్లలు ఏం చేస్తున్నారో ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని సూచించారు. మైనర్లకి వాహనాలు నడపడానికి ఇవ్వొద్దని ఎవరైనా తల్లిదండ్రుల ఇస్తే వాహనాలు సీజ్ చేసి తల్లిదండ్రులపై చట్టరీత్యా కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అపూర్వ సమ్మేళనం.. వెల్లివిరిసిన ఆనందం



**మంచిర్యాల ప్రతినిధి, జూలై 13 (నినాదం ):** వారంతా ఒకే చోట చదువుకున్న మిత్రులు. పదో తరగతి పూర్తయ్యాక వివిధ కోర్సుల్లో చదివి ఉన్నత స్థానంలో ఎదిగారు. పాఠశాల జ్ఞాపకాలు ఎప్పటికీ మర్చిపోలేనివి. జీవితంలో చెరగని ముద్ర వేస్తాయి. ఆ మధురమైన క్షణాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని శ్రీరాంపూర్ కు చెందిన శారదా శిశు మందిర్ హైస్కూల్ 1996 -97 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగింది. ఎక్కడెక్కడో స్థిరపడిన వాళ్లంతా 28 ఏళ్ల తరువాత మళ్లీ కలుసుకున్నారు. ఆత్మీయ పలకరింపులు, నాటి చిలిపి అల్లరిచేష్టలు, మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. ఒకసారి పాత జ్ఞాపకాలు గుర్తు తెచ్చుకున్నారు. రోజంతా ఉల్లాసంగా గడిపారు. వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలతో సత్కరించి మెమెంటోలను అందించారు.

# ‘చలో హైదరాబాద్’ జయప్రదం చేయండి




**మంథని జూలై 13( నినాదం) :** మంథని మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో ఆదివారం మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యంరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు రావలసిన సబ్బులు నూనెలు చెప్పులు దుస్తులు కొన్ని సంవత్సరాలు పెండింగ్లో ఉన్నాయని అనేక సంవత్సరాలుగా ఎన్.ఎం.ఆర్ కార్మికులు చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారని వీరిని మున్సిపాలిటీ కాంటాక్ట్ కార్మికులతో సమానంగా కాంటాక్ట్ పద్ధతిలో విలీనం చేయాలన్నారు. ఇతర సమస్యలను పరిష్కరించాలని ఈనెల 19న మంథని మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించాలనారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మున్సిపల్ కార్మికుల వేతనాలను పెంచుతామని హామీ ఇవ్వడం జరిగిందని ఇచ్చిన హామీని అమలు చేసి మున్సిపల్ కార్మికుల కనీస వేతనం 26 వేల రూపాయలు పెంచాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని ఎనిమిది గంటల పని దినాలను 10 గంటల పని దినాలుగా మార్చిన జీవో నెంబర్ 252 ను ఉపసంహరించుకోవాలని తదితర డిమాండ్ల సాధన కోసం ఈనెల 23న హైదరాబాదులోని మున్సిపల్ సిఎండి కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సింగారపు గట్టయ్య చిప్పకుర్తి చందు ఎడ్లపల్లి రాజయ్య జంపయ్య సమ్మయ్య భాగ్య పోచమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు



**మంచిర్యాల ప్రతినిధి, జులై 13(నినాదం):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే దివాకర పేర్కొన్నారు. దండేపల్లి మండలం తాళ్లపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరడంతో వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దండేపల్లి మండలం తాళ్లపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు నజీర్ మరియు వారి మిత్రబృందం న్సూప్రాత్ ఖాన్, రాజలింగం, పోచయ్య, కరీంలు బిఆర్ఎస్ పార్టీ లో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానంపై అపోహలు వీడండి..!

- నేత్రదానంతో ఇద్దరు అంధులకు వెలుగులు
- సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు కే.ఎస్ వాసు, రామన్న
- నేత్రదాత కుటుంబానికి అభినందన పత్రం అందజేత



**మంథని, జూలై 13.** నేత్రదానంపై అపోహలు వీడి, ప్రతి ఒక్కరూ మరణానంతరం నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, ఫౌండేషన్ సలహాదారులు తాడబోయిన రాములు పిలుపునిచ్చారు. గోదావరిఖని కేసీఆర్ కాలనీకి చెందిన తాళ్ళపెల్లి హన్మంతు ఈ నెల 3న అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేసి ఇద్దరికీ చూపును ప్రసాదించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం వారి నివాసంలో నేత్రదాత సంస్మరణ సభను, సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి వాసు, సలహాదారులు తాడబోయిన రాములు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి మృతునికి నివాళులర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ... నేత్రదానం, అవయవ, దేహదానంపై అవగాహన కల్పించారు. కుటుంబ పెద్ద మరణించిన విషాదంలో కూడా నేత్రదానం చేసి అందరికి స్ఫూర్తిగా నిలిచారన్నారు. మృతుని భార్య రాజేంద్రమ్మ, కూతురు రాగిణి, అల్లుడు భాస్కర్ కు సదాశయ ఫౌండేషన్ అభినందన పత్రాన్ని అందజేసి అభినందించారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు



**మంథని టౌన్ జూలై 13 (నినాదం):** మంథని మున్సిపల్ పరిధిలోని బోయిన్ పేటలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి బోనాలను ఆదివారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా ముదిరాజ్ కులస్తులు పెద్దమ్మ తల్లికి డబ్బు చప్పుల్ల నడుమ మహిళలు ,యువకులు, పిల్లలు శివసత్తుల పూనకాల మధ్య భక్తిశ్రద్ధలతో బోనాలను తలపై పెట్టుకుని పురవీధుల గుండా అమ్మవారి ఆలయానికి చేరుకుని బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం కుల పెద్దలు ఆట్టం రాజు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు.ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా పడి ప్రజలందరూ పాడిపంటలతో సంతోషంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుంకరి జగదీష్ , పోతర వేని రాజు, మాజీ కౌన్సిలర్ కాయితి సమ్మయ్య, మాజీ ఎంపీటీసీ పోలు రజిత, గుండా రాజు, సబ్బని సమ్మయ్య, పోలు కనకరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ రక్తదాత శ్రీకాంత్ గౌడ్



**ధర్మారం జూలై 13 (నినాదం):** దొంగతుర్తి గ్రామానికి చెందిన బండి శ్రీకాంత్ గౌడ్ కు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపల్లి ఉత్తమ రక్తదాత అవార్డ్ రెడ్ క్రాస్ చైర్మన్ కవేటి రాజగోపాల్, సెకరెటరీ సాదరాల వెంకటేశ్వర్ల చేతులమీదుగా అందుకున్నాడు.వారు మాట్లాడుతూ బండి శ్రీకాంత్ ఇప్పటి వరకు 34 సార్లు రక్తదానం చేసి ఎంతో మందిని ఆపదలో ఆదుకొని నేటి యువత ఆదర్శంగా నిలిచాడని, రెడ్ క్రాస్ సొసైటీ వారు మరియు మండల ప్రజలు శ్రీకాంత్ గౌడ్ ను కొనియా డు తున్నారు.

## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం



**సుల్తానాబాద్, జూలై 13(నినాదం):** సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యం లో కలగుర విజయకుమార్ ఇటీవల మేనేజర్ నుండి అదిలాబాద్ జిల్లా డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంగా ఘనంగా సన్మానం చేశారు. అలాగే ఇటీవల జరిగిన స్టేట్ లెవెల్ అథ్లెటిక్స్ పోటీల్లో కరాటే మాస్టర్ జింగిరి సతీష్ కుమార్ కుమారుడు హర్షవర్ధన్ అథ్లెటిక్స్ లో స్టేట్ లెవెల్ కు ఎంపికైన సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శు లు ఐల రమేష్,మంద శ్రీనివాస్ గౌడ్, అమీరి శెట్టి రాజలింగం,సుంక వేణు చొప్పరి సుమన్, కామణి శ్రీకాంత్, ఎలగందుల మల్లేశం, కందుకూరి కుమా ర్, కొలిపాక రవీందర్, కొమురవెల్లి భాస్కర్, ఉల్లం గుల శ్రీనివాస్,సిరిపురం రమేష్, పల్ల సురేష్, రా జేంద్రప్రసాద్, ప్రభాకర్, వీరాచారి,ప్రశాంత్, రమణ, ప్రవీణ్ కసిం, షేక్, రాజు, కొమురయ్య, ప్రకాష్, సుధాకర్, బిక్షపతి, శ్రీనివాస్, లింగమూర్తి, రామ చంద్రం, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కుట్టు ఉపాధికి మెట్టు

- ఆర్థిక స్వావలంబన దిశగా మహిళలు
- కుట్టు మిషన్ శిక్షణతో ఉపాధి
- యూనీఫాంలు కుట్టే బాధ్యతల్లో నిమగ్నం
- కుటుంబాలకు ఆర్థికచేయూతనిస్తున్న మహిళామణులు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** *కుటుంబ బాధ్యతలతో వంటింటికే పరిమితమయ్యే మహిళలు ఇప్పుడిప్పుడే ఆర్థిక స్వావలంభన దిశగా అడుగులు వేస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన మహిళా సంఘాల ద్వారా పొదుపు చేసుకున్న సంఘ సభ్యులు వడ్డీ లేని రుణాలతో కొంత మేర ఆర్థిక బలోపేతం అయ్యారు. కానీ పూర్తిస్థాయిలో ఉపాధి మార్గాలు లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ ఊర టనిచ్చింది. మహిళా సంఘాల సభ్యులకు కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చారు. అయితే గత ఏడాది నుంచి మహిళా సంఘాల సభ్యులకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల యూనిఫాంలు కుట్టే బాధ్యతలు అప్పగించింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా నాలుగు మాసాలుగా మహిళా సంఘాల సభ్యులు విద్యార్థుల యూనిఫాంలు కుట్టే పనిలో నిమగ్నమయ్యారు. వాళ్ల గురించే ప్రత్యేక కథనం..*




**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో డీఆర్డీవో ద్వారా 11 మండలాలు, ఒక మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 29 మహిళా సంఘాలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల యూనిఫాంలు కుట్టే బాధ్యతలు అప్పగించారు. 29 మహిళా సంఘాల నుంచి 315మంది సభ్యులకు ఉపాధి అవకాశాలు లభించాయి. జిల్లాలో 420 ప్రభుత్వ పాఠశాలలతో పాటు కేజీబీజీవీలు, మోడల్ స్కూల్స్, ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ ఉండగా అందులో బాలబాలికలు మొత్తం 22 వేలకు పైగా ఉన్నారు. వీరికి ఏడాదికి రెండు జతల యూనీఫాం లను అందించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అయితే 29మహిళా సంఘాలకు చెందిన 315మంది సభ్యులు ఈ దుస్తులు కుట్టే పనిలో నిమగ్నమయ్యారు. ఈ ఏడాది స్కూల్స్ ప్రారంభంలో మొదటి విడతగా ఒక యూనిఫాం అందించగా రెండో దశ యూనిఫాం కుట్టే పనిలో మహిళలు నిమగ్నమయ్యారు. వీటిని ఆగస్టు 15 లోగా అందించనున్నారు.

**ఒక యూనిఫాంకు రూ.75 చెల్లింపు..**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థు లకు ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలతో పాటు స్కూల్ డ్రెస్సు సైతం అందిస్తోంది. గతంలో ఇతర సంస్థలకు యూనిఫాంలు కుట్టే బాధ్యతలు అప్పగించగా ఈసారి మహిళా సంఘాల సభ్యులకు ఆ బాధ్యతలు అప్పగించింది ప్రభుత్వం. ఈ క్రమంలో ఒక యూనిఫాం కుడితే ప్రభుత్వం రూ.75లు చెల్లిస్తుంది. ఒక సంఘ సభ్యురాలు రోజుకు కనీసం ఐదు నుంచి ఆరు యూనిఫాంను కుడుతున్నది. అయితే సభ్యులు ఒక టీంగా ఏర్పడి యూనిఫాంల టార్గెట్ పూర్తి చేస్తారు. దీంతో ఒక సభ్యురాలికి కూలీ గిట్టు బాటు అవుతుంది.

**మహిళా సంఘాలకు ఆర్థిక చేయూత..**

జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు ప్రభుత్వం ఆర్థిక చేయూతనందిస్తోంది. ఇప్పటికే వడ్డీ లేని రుణాలతో ఆర్థిక బలోపేతానికి సహకారం అందించగా తాజాగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువు కునే విద్యార్థులకు అందించే ఉచిత యూనిఫాంలు కుట్టే బాధ్యతలు అప్పగించడంతో మహిళా సంఘాల సభ్యులకు ఆర్థిక చేయూతనందించినట్లు అయింది. మహిళా సంఘాల్లోని సభ్యులు ఉపాధి మార్గాలులేక అత్యధికంగా కూలీ పనులకే వెళు ంటారు. కానీ యూనిఫాంలు కుట్టే బాధ్యత అప్పగించడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.





### కుట్టు మిషన్ పై శిక్షణ



మహిళా సంఘాల సభ్యుల్లో కుట్లు, అల్లికలపై ఆసక్తి ఉన్నవారికి కుట్టు మిషన్ పై డీఆర్డీవో ద్వారా శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. జిల్లాలోని ఆయా మండల కేంద్రాల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. మూడు. మాసాల పాటు వివిధ కుట్లుపై శిక్షణ ఇచ్చి వారికి ఉచితంగా కుట్టుమిషన్లు కూడా అందజేశారు. అయితే గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వావలంభన పొందుతున్నారు.

-కూర రమల, శ్రీ వెంకటేశ్వర సంఘం అధ్యక్షురాలు (మహాముత్తారం)


### రోజుకు రూ.350



డీఆర్డీవో ద్వారా కుట్టుపై శిక్షణ ఇచ్చిన అధికారులు ఇప్పుడు ఉపాధి మార్గం చూపారు. ప్రతి రోజు ఒక్కరు ఐదు నుంచి ఆరు యూనిఫాంలు కుడుతున్నారు. ఒక్కొక్కరికి రోజుకు రూ.350 వరకు గిట్టుబాటు అవుతున్నది. ఇతర కూలీ పనులకు వెళ్లకుండా అందరం కలిసి కుట్టుపని చేస్తున్నం. ఎండకు వెళ్ళకుండా ఉపాధి పనిదొరకడం సంతోషంగా ఉంది.

-ముక్కెర శంకరక్క మహిళా సంఘ సభ్యురాలు (మహాముత్తారం)


### ఆగస్టు 15 వరకు రెండో జత అందిస్తాం



డీఆర్డీఏ ద్వారా మహిళా సంఘాల ఆధ్వర్యంలో కుడుతున్న యూనిఫాంలు ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలోమహాముత్తారం మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులకు మొదటి విడత ఒక్కో జత అందించారు. ఆగస్టు 15 నాటికి మరో జత యూనిఫాంలు అందిస్తాం. కాజాలు, గుండీలు కుట్టే మిషన్లు లేక చేతితో కుట్టడం వల్ల ఆలస్యం అవుతోంది.

-కోట మాధవి ఐకేపీ ఏపీఎం (మహాముత్తారం)

## పెన్కాక్ సిలాట్ క్రీడతో ఉజ్వల భవిష్యత్తు



**నస్పూర్, జులై 13(నినాదం):** పెన్కాక్ సిలాట్ క్రీడతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలంగాణ రాష్ట్ర పెన్కాక్ సిలాట్ ప్రధాన కార్యదర్శి సతీష్ గౌడ్ పేర్కొన్నారు.ఆదివారం మంచిర్యాల జిల్లా నస్పూర్ మండలం లోని సాధన స్పోర్ట్స్, డిఫెన్స్ అకాడమిలో నిర్వహించిన పెన్కాక్ సిలాట్ శిక్షణ శిబిరం ముగిసింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మంచిర్యాల జిల్లా క్రీడాకారులకు ఈ క్రీడకు సంబంధించి మెలకువలు నేర్పించడం జరిగింది. ఈ యొక్క శిక్షణలో సుమారు 50 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడ కు సంబంధించి సర్టిఫికెట్స్ కేంద్ర ప్రభుత్వం విడుదల చేసేటువంటి ఉద్యోగాలలో రిజర్వేషన్లు ఉంటాయని వారు తెలపడం జరిగింది. అలాగే రానున్నటువంటి రోజులలో ఈ యొక్క క్రీడను రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపుకై కృషి చేస్తానని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా పెన్కాక్ సిలాట్ చైర్మన్ రంగ రమేష్. అధ్యక్షులు పోచంపల్లి వెంకటేష్. ప్రధాన కార్యదర్శి కొండబర్తి సందీప్. కోశాధికారిగా మెయిన్ ఖాన్ ఉపాధ్యక్షులు రంగు శ్రీనివాస్. జాయింట్ సెక్రెటరీ ఆకుతోట నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి మొక్కు తీర్చుకున్న ఎమ్మెల్సీ దండే విఠల్



**కాగజ్ నగర్ నినాదం :** కాగజ్ నగర్ సర్సిల్క్ కాలని లో ఆషాఢమాసం బోనాల ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు సర్సిల్క్ కాలని లో గల మహంకాళి ఆలయంలోఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ అమ్మవారిని మొక్కు చెల్లించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ,సుఖసంతోషాలతో,సుభిక్షంగా ఉండాలని మహంకాళి తల్లి ఆశీస్సులు అదరిపైన ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో తాజమాజీ ప్రజాప్రతిదులు తదితరులు పాల్గొన్నారు

# మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించండి

## సంకల్ప్ సే సిద్ధి కార్యక్రమంలో ఎంపీ ఈటల రాజేందర్





**కుత్బుల్లాపూర్, జూలై 13 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ జీడిమెట్ల గ్రామం లో గాంధీ విగ్రహం వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోది భారత ప్రధానిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా "సంకల్ప్ సే సిద్ధి కార్యక్రమం డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారాచంద్రారెడ్డి, మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి లు నిర్వహించారు. సంకల్ప్ సే సిద్ధి కార్యక్రమంలో భాగంగా ప్రకృతి ఎన్విరాన్మెంట్ సొసైటీ (మూగ జయశ్రీ సీఈవో ) సహకారంతో మొక్కల పంపిణీ, మొక్కలు నాటే కార్యక్రమానికి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటే కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ మొక్కలు నాటి వాటిని సంరక్షించండి పర్యావరణాన్ని పరిరక్షించండి అంటూ ప్రజలకు అవగాహన కల్పించారు. పర్యావరణం పచ్చగా ఉంటేనే అవసరమైన వర్షాలు కురుస్తాయని దాంతో సమస్త జీవరాశికి మానవాళికి కావలసిన పుష్కలమైన నీరు లభిస్తుందన్నారు. వృక్ష సంపద అధికంగా ఉంటే పర్యావరణం పరిరక్షించబడి మానవ మనుగడకు కావలసిన ప్రాణవాయువు లభిస్తుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కన్వీనర్ డా. ఎస్. మల్లారెడ్డి, గీతామూర్తి, విగ్నేష్, గిరివర్ధన్ రెడ్డి, శేఖర్ యాదవ్, ఎం. ఎస్. వాసు, శివాజీ, నటరాజ్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు, విజయాందర్, మణికంఠ, తిరుపతయ్య, శంకర్ నాయక్, సంజీవ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వీరారెడ్డి, నార్లకంటి ప్రతాప్, చక్రి, జాన్సీ, మహేష్, ప్రవీణ్ గౌడ్, బలరాం, నాగదీప్ గౌడ్, అరవింద్, సతీష్, గంగాధర్, ఎశ్వంత్, పాపయ్య, జానకిరామ్, ప్రసాద్ శర్మ, రమేష్, బాలరాజు, రాజు, నవీన్ రెడ్డి, అంజయ్య, వీరేశం, నాగమణి, పద్మారెడ్డి, కృష్ణవేణి, దీపిక, సోనీ, శ్రావణ్, రవీందర్, శ్రీనివాస్, శ్రీకాంత్, శ్రీను, శ్రవణ్, మూర్తి, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆషాడ బోనాల జాతర వేడుకలు

### బోనాల వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు





**కుత్బుల్లాపూర్, జులై 13 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ గ్రామంలో ఆషాడ బోనాల పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన జాతరలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్యఅతిథిగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, కొలుకుల జగన్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, భౌరంపేట్ పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు శాంభీపూర్ క్రిష్ణ, బుచ్చి రెడ్డి, మహేందర్ యాదవ్, 125 డివిజన్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ విజయ్ రామ్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ అర్కల జీతయ్య, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, గ్రామ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాట పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ఎస్పీ కిరణ్ ఖరే



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** అత్యాశ, అవగాహన లేకపోవడమే సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సైబర్ నేరాల నియంత్రణకు స్వీయ అప్రమత్తత, అవగాహన కలిగి ఉండటం అవసరమని ఆదివారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు డిజిటల్ అరెస్ట్ అనగానే భయపడవద్దని, నిర్భయంగా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే యువత బెట్టింగ్ యాప్ ల జోలికి వెళ్ళవద్దని హెచ్చరించారు. అంతేకాకుండా సోషల్ మీడియా ద్వారా వచ్చే లింకులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాటిని క్లిక్ చేసి మోసపోవద్దని, ఈ మధ్య కాలంలో కొంత మంది సైబర్ నేరగాళ్లు నకిలీ పీఎం కిసాన్, ఎస్‌బీఐ రివార్డ్ అనే ఆప్ ఫైల్స్ వాట్సప్, టెలీగ్రాం, సోషల్ మీడియా ద్వారా పంపిస్తున్నారని, పొరపాటున ఇలాంటి లింక్స్ క్లిక్ చేసి అప్లికేషన్ ఇన్‌స్టాల్ చేశారంటే మీ ఫోన్ హ్యాక్ అయి వినియోగదారుడి ఫోన్ లో గల ఓటీపీలు, బ్యాంక్ వివరాలు వ్యక్తిగత వివరాలు చోరికి గురై సైబర్ నేరగాళ్ల అధీనంలోకి వెళతాయని, ఆపై బాధితుడి వాట్సప్ ఖాతాను హైజాక్ చేసి, అదే నకిలీ లింక్ ను అతని ఫోన్ లో ఉన్న కాంటాక్ట్స్ లకు ఆటోమేటిక్ గా పంపిస్తుందనీ, ఈ మోసాల ద్వారా బాధితులు ఆర్థిక నష్టాలు, డేటా చోరికి గురవుతారని, ఇలాంటి నకిలీ ఆప్ ఫైల్స్ మోసాల బారిన పడకుండ ఉండాలంటే ప్రజలు అనుమానస్పద లింక్ లను క్లిక్ చేయరాదని అన్నారు. ప్రజలు తమ వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ వివరాలు ఓటిపిలు ఎవరితోనూ షేర్ చేయకుండా ఉండాలని తెలిపారు. ఇలాంటి సమాచారం ప్రభుత్వ సంస్థలు అడగవని, ఇలాంటి సంఘటనలు జరిగిన వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబరు కు కాల్ చేసి రిపోర్ట్ చేయాలని ఎస్పీ కిరణ్ ఖరే సూచించారు.

### సిరి పిల్లల ఆసుపత్రి ఆధ్వర్యంలో

## ఉచిత వైద్య శిబిరం



**మల్లాపూర్, జూలై 13 (నినాదం):** మల్లాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో ఆదివారం మెట్‌పల్లికి చెందిన సిరి పిల్లల హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పిల్లల ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ చిలుక చైతన్య 90 మంది పిల్లలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చిలుక చైతన్య మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణంలో వస్తున్న మార్పులు, ఇతర కాలుష్యాల వల్ల ప్రతి ఒక్కరూ అనారోగ్యం బారిన పడుతున్నారని, ఇలాంటి పరిస్థితిలో ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ ఎప్పటికప్పుడు పిల్లలకు వైద్య పరీక్షలు చేయించుకుని ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన డాక్టర్ చిలుక చైతన్యను వివిధ పార్టీల నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎల్లాల జలపతి రెడ్డి, మాజీ జడ్పీటీసీ సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, పద్మశాలి మండల అధ్యక్షుడు అయ్యోరి దశరథం, వీడీసీ చైర్మన్ గంగరాజం, నాయకులు పూంద్ర శ్రీనివాస్ రెడ్డి, ముద్దం శరత్, కోటగిరి ఆనంద్ గౌడ్, లవంగ శివ, సరికెళ్ల మహిపాల్, ముద్దం సత్యం, ఆర్ఎంపీలు నరేందర్, గంగరాజం, తదితరులు పాల్గొన్నారు.

## 2వ టౌన్ ఎస్సైగా ముజాహిద్



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 13 (నినాదం) :** నగరంలోని 2వ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్సైగా ముజాహిద్ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఇది వరకు పని చేసిన ఎస్సై ఇమ్రాన్ బదిలీపై వెళ్లడంతో ఎస్సైగా ముజాహిద్ కు పోస్టింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై ముజాహిద్ మాట్లాడుతూ నగరంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. నూతన ఎస్సైకి పోలీస్ స్టేషన్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

NINADAM CINEMA

## సమంతకు మరో ఆఫర్..

### ఇక థియేటర్లు దద్దరిల్లిపోవాల్సిందే!

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. దాదాపు 15 సంవత్సరాలుగా టాలీవుడ్ ఇండస్ట్రీని దున్నేస్తున్నారు హీరోయిన్ సమంత. అయితే ఈ మధ్యకాలంలో.. సినిమాలు పెద్దగా చేయని హీరోయిన్ సమంతకు ఓ బంపర్ ఆఫర్ వచ్చినట్లు చెబుతున్నారు. హీరోయిన్ సమంతకు లేడీ ఓరియంటెడ్ ఆఫర్ వచ్చిందట. టాలీవుడ్ ఇండస్ట్రీలోని ఓ ప్రముఖ దర్శకుడు... హీరోయిన్ సమంతతో ఈ లేడి ఓరియంటెడ్ సినిమా చేయాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. దాదాపు 100 కోట్లతో.. ఈ సినిమా చేసేందుకు ప్లాన్ చేస్తున్నారట. ఈ సినిమా మొత్తం క్రైమ్ ఓరియంటెడ్ అని సమాచారం అందుతుంది. యశోద సినిమా తరహాలోనే ఈ సినిమా ఉంటుందని చెబుతున్నారు. దీంతో వెంటనే సమంత కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని అంటున్నారు. ఇది ఇలా ఉండగా.. నాగచైతన్య కి విడాకులు ఇచ్చిన తర్వాత కూడా... హీరోయిన్ సమంత క్రేజ్ ఎక్కడ తగ్గలేదు. సమంతకు మరింత ఫ్యాన్స్ పెరిగిపోయారు తప్ప తగ్గలేదు. అక్కినేని ఫ్యామిలీ విషయంలో.. హీరోయిన్ సమంతనే నలిగిపోయిందని.. ఫ్యాన్స్ అంటున్నారు. ఇక ఇటీవల హీరోయిన్ సమంత శుభం సినిమాతో నిర్మాతగా మారిన సంగతి తెలిసిందే. ఈ సినిమాలో ఓ ప్రత్యేక పాత్రలో సమంత కూడా కనిపించారు.





### కండోమ్ యాడ్‌లో

## యంగ్ బ్యూటీ

మ్యాన్‌ఫోర్స్ వ్యవస్థాపకుడు డాక్టర్ కె.ఎస్. రెడ్డి.. తన కండోమ్ బ్రాండ్ అంబాసిడర్‌గా యంగ్ బ్యూటీ జాన్వీ కపూర్‌ను నియమించుకోవాలని ఆశిస్తున్నట్లు తెలిపాడు. దీంతో ఈ న్యూస్ కాస్త వైరల్ అయిపోయింది. బాలీవుడ్ స్టార్‌ను కండోమ్ బ్రాండ్‌కు ఎంచుకోవడం సాహసోపేతమైన చర్య లేక మార్కెటింగ్ మాస్టర్ స్ట్రోక్ అవుతుందా అనే చర్చ జరుగుతోంది. ఎందుకంటే కండోమ్ యాడ్ నార్మల్ ఎండార్స్‌మెంట్‌ల నుంచి డిఫరెంట్‌గా ఉంటుంది. కాస్మెటిక్స్, ఫ్యాషన్ ప్రొడక్ట్స్ ఎంచుకుంటారు కానీ కండోమ్ ఎంచుకునేందుకు భయపడుతారు నటీనటులు. భారతదేశం వంటి సంప్రదాయవాద మార్కెట్‌లో ఓ స్టిగ్మా ఉంది కాబట్టి వెనుకాడుతారు. అయితే మ్యాన్‌ఫోర్స్ ఇప్పటికే భారతదేశంలో ప్రముఖ కండోమ్ బ్రాండ్. జాన్వీ కపూర్ వంటి స్టార్‌తో జతకట్టడం ద్వారా బ్రాండ్ రీచ్ మరింత పెంచవచ్చు. ఆమె గ్లామరస్ ఇమేజ్ బ్రాండ్‌ను మరింత ఆకర్షణీయంగా మార్చవచ్చు. ముఖ్యంగా యువతను లక్ష్యంగా చేసుకుని ప్రచారం చేస్తే సూపర్ సక్సెస్ కావొచ్చు. ఇక ఈ చర్య సాహసోపేతమే. కానీ జాన్వీ వంటి గ్లామరస్ స్టార్ కండోమ్‌ల స్టిగ్మాను తగ్గించి.. ఆధునిక, సామాన్యమైన వైబ్‌ను తీసుకురావచ్చు. కాగా దీనిపై స్పందిస్తున్న నెటిజన్లు.. ఆమెకు ఎక్స్‌పీరియన్స్ కూడా బాగానే ఉండొచ్చని అంటున్నారు. బాయ్ ఫ్రెండ్ శిఖర్‌తోపాటు యాడ్ చేయమని సూచిస్తున్నారు.

### 65 ఏళ్ళ తెలుగు హీరోతో..

## కత్రినా కైఫ్ రొమాన్స్ ?



టాలీవుడ్ ఇండస్ట్రీలో సీనియర్ హీరోగా నాగార్జున కొనసాగుతున్న సంగతి తెలిసిందే. 65 సంవత్సరాలు దాటినప్పటికీ యంగ్ హీరోలకు పోటీగా నాగార్జున సినిమాలు తీస్తున్నారు. ఇటీవల.. కుబేర సినిమాలో గెస్ట్ పాత్ర చేసి తెలుగు ప్రేక్షకులను అలరించారు అక్కినేని నాగార్జున. అయితే అలాంటి అక్కినేని నాగార్జున త్వరలోనే తమిళ దర్శకుడు కార్తీక్ తో సినిమా చేయబోతున్నారు. ఈ సినిమా నాగార్జున కెరియర్ లో 100వది కానుంది. ఈ సినిమా ఎలాగైనా హిట్ కొట్టాలని... ఆచితూచి కార్తీక్ కు చాన్స్ ఇచ్చారు అక్కినేని నాగార్జున. అయితే ఈ సినిమా స్టోరీ ఏంటి..? ఏ బ్యాక్ డ్రాప్ లో వస్తుంది అనేది ఇంకా క్లారిటీ రాలేదు. ఇలాంటి నేపథ్యంలో ఈ సినిమాలో నాగార్జునకు జోడిగా బాలీవుడ్ హీరోయిన్ కత్రినా కైఫ్ పేరు తెరపైకి వచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ మేరకు చిత్ర బృందం కత్రినా కైఫ్ ను కలిసినట్లు కూడా చెబుతున్నారు. నాగార్జున రేంజ్ కు బాలీవుడ్ హీరోయిన్ అయితేనే సెట్ అవుతుందని... కత్రినా కైఫ్ ను ప్లాన్ చేస్తున్నారట. ఇప్పటికే విక్టరీ వెంకటేష్ అలాగే కత్రినా కైఫ్ కాంబినేషన్ లో మల్లీశ్వరి సినిమా వచ్చిన సంగతి తెలిసిందే. ఈ సినిమా బంపర్ హిట్ అయింది. అందుకే కత్రినా కైఫ్ ను... అక్కినేని నాగార్జున సినిమాలో తీసుకునేందుకు ప్లాన్ చేస్తున్నారట. దీనికి కత్రినా కైఫ్ కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు చెబుతున్నారు.

## తెలుగు సినీ పరిశ్రమలో తీవ్ర విషాదం..

### కోట శ్రీనివాసరావు కన్నుమూత



తెలుగు సినీ పరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. గత నాలుగు దశాబ్దాలుగా కొన్ని వందల సినిమాల్లో నటించి మెప్పించిన సీనియర్ నటుడు కోట శ్రీనివాసరావు (83) ఆదివారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోన్న కోట.. సినిమాలు పూర్తిగా మానేసి ఇంటికే పరిమితమైన సంగతి తెలిసిందే. విలన్, క్యారెక్టర్ ఆర్టిస్ట్, హాస్య నటుడిగా తెలుగు ప్రేక్షకుల మనసుల్లో తనకంటూ ప్రత్యేక స్థానం ఏర్పరుచుకున్న ఆయన సుమారు 750కి పైగా చిత్రాల్లో నటించారు. కోట శ్రీనివాసరావు మరణం పట్ల సినీ ప్రముఖులు, రాజకీయనాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. కృష్ణా జిల్లా నూజివీడు సమీపంలోని కంకిపాడు గ్రామంలో 1942, జులై 10న జన్మించిన కోట శ్రీనివాసరావుకి చిన్నప్పటి నుంచి నాటకాలంటే పిచ్చి. కొన్ని వందల నాటకాల్లో నటించిన ఆయన 1978లో వచ్చిన చిరంజీవి తొలి చిత్రం 'ప్రాణం ఖరీదు'తోనే సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S.)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741